

పూలు, పండ్లకు శ్రావణం ఎఫెక్ట్

భక్తులతో కిటకిటలాడుతున్న మార్కెట్లు

పండ్లు, పూల విక్రయాల్లో శ్రావణమాసం ఎఫెక్ట్ కనిపిస్తోంది. నిన్నటిదాకా ఒక మోస్తరుగా ఉన్న పూలు, పండ్ల ధరలు గురువారం ఒక్కసారిగా పెరిగిపోయాయి. శ్రావణ శుక్రవారం నాడే జిల్లావ్యాప్తంగా భక్తులు వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తుండంతో ఒక్కసారిగా మార్కెట్‌లో పూలు, అరటి పిలకలు, అరటి పండ్లకు గిరాకీ పెరిగింది. గతంలో పది రూపాయలకు పూలు ఇచ్చే పరిస్థితి ఉన్నా.. ఇప్పుడు కనీసం 20 రూపాయలు పెట్టనిదే పూలు దొరకడం లేదు. అలాగే చిన్నసైజ్ అరటిపండ్లు కూడా డజన్ రూ. 50 దాకా పలుకుతున్నాయి. - వివరాలు మధ్యపేజీలలో




ఆంధ్రజ్యోతి 16 కడప

శుక్రవారం 4 ఆగస్టు 2017

అన్నదాత దిగాలు

వరుస కరువులతో రైతాంగం పునారిల్లుతోంది. పిలువని పేరంటంగా ఏటా కరువు కడప గడప తడుతోంది. మూడేళ్లుగా రైతులు కరువు కాటుకు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ ఏడూ ఇదే జరుగుతోంది. ఖరీఫ్ సీజన్ ను వర్షాభావం కాటేసింది. కేవలం 5 మండలాల్లో సాధారణ వర్షపాతం కంటే కాసింత ఎక్కువగా వర్షపాతం నమోదైనా 27 మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. సగటు వర్షపాతం కంటే తక్కువ ఈ మండలాల్లో నమోదవగా మరో 17 మండలాల్లో మాత్రమే సాధారణ వర్షపాతం నమోదైంది. రెండు మండలాల్లో తీవ్ర లోటు ఏర్పడింది. జిల్లావ్యాప్తంగా కేవలం 30 శాతం పంటలు మాత్రమే సాగు కాగా ఈ పంటలు చేతికి రావడం ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే మొలక దశలోనే పైర్లు ఎండుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయమే శరణ్యమనుకున్నా అన్ని మండలాల్లో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసే అవకాశం కానీ అందుకు ప్రభుత్వం సహకరించే అవకాశం కూడా లేకుండా పోయింది. దీంతో అన్నదాత దిగాలు చెందుతున్నాడు. మరో 15 రోజుల్లో వర్షాలు వస్తాయన్న అభిప్రాయం అధికార యంత్రాంగంలో వున్నా ఈలోపే వేసిన పంట ఎండిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

- వరుస కరువులు
- ఈ ఏడూ ఖరీఫ్‌ను కాటేసిన వరుణుడు
- 27 మండలాల్లో తీవ్ర వర్షాభావం
- 30 శాతమే సాగు
- అదీ చేతికందడం ప్రశ్నార్థకమే



జిల్లాలో 2014-15 సంవత్సరంలో 22 మండలాల్లో కరువు ఏర్పడింది. 2015-16లో 27 మండలాల్లో ఇదే పరిస్థితి రైతుకు తప్పలేదు. 2016-17లో కూడా 27 మండలాల్లో కరువు దాపురించింది.

ఆంధ్రజ్యోతి, కడప ప్రతినిధి

కథనం 6లో

ఫాతిమా విద్యార్థులు నష్టపోకుండా చూడండి

7 లో

- సీఎంను కోరిన వాసు
- నడ్డాతో మాట్లాడిన సీఎం

ఫాతిమా వైద్యకళాశాల యాజమాన్యం చేసిన తప్పిదానికి విద్యార్థులు నష్టపోవడం తల్లిదండ్రులకు ఆందోళన కలిగిస్తోంది. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, జిల్లా ఇన్ చార్జి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి గురువారం తీసుకెళ్లారు. దీనిపై ముఖ్యమంత్రి కలుగజేసుకుంటూ వారికి చేతనైన మేరకు న్యాయం చేద్దామని పేర్కొన్నట్లు సమాచారం. ఫోన్ ద్వారా కేంద్ర వైద్య శాఖ మంత్రి నడ్డాతో కూడా ఆయన మాట్లాడి ఫాతిమా విద్యార్థులు నష్టపోకుండా చూడాలని కోరారు.

బయోమె'ట్రిక్కు'

2 లో



జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు నమోదు సమయపాలన ఖచ్చితంగా పాటించి పాఠశాలల పనితీరులో జవాబుదారీతనం వుండాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం బయోమెట్రిక్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది. అయితే క్షేత్రస్థాయిలో ఈ విధానం అమలు చేయాలంటే వివిధ సమస్యలు ఎదురవుతున్నాయి. యంత్రాలు సరిగా పనిచేయడం లేదని ఆరోపణలు ఉన్నాయి.

- అడుగడుగునా సాంకేతిక ఇబ్బందులే
- మొరాయిస్తున్న యంత్రాలు
- చాలాచోట్ల మాన్యువల్ హాజరే ఆధారం

16 లో



ముంపువాసులకు న్యాయం చేస్తాం

సోమశిల ప్రాజెక్టు వెనుకజలాలు ముంపునకు గురవుతున్న అట్లూరు మండల పరిధిలోని మల్లినేనిపట్నం, చింతువాండ్లపల్లె, వరికుంట్ల గ్రామాలలో గురువారం కలెక్టర్ బాబూరావునాయుడు పర్యటించారు.

బయోమె'ట్రిక్కు'



- అడుగడుగునా సాంకేతిక ఇబ్బందులే
- మొరాయిస్తున్న యంత్రాలు
- పలు పాఠశాలల్లో మాన్యువల్ హాజరే ఆధారం

కడప, ఎర్రముక్కపల్లె : విధి నిర్వహణలో పారదర్శకతకు పెద్దపీట వేసేందుకు ప్రభుత్వం చేపట్టిన బయోమెట్రిక్ హాజరు విధానం ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తలనొప్పులు తెచ్చే విధంగా తయారైంది. పాఠశాలలకు పంపించిన బయోమెట్రిక్ యంత్రాలు పనిచేయక హాజరు నమోదు కాకపోవడంతో వారంతా అసహనానికి గురవుతున్నారు. సమస్య పరిష్కరించాలని కోరుతూ ఉన్నతాధికారులను సంప్రదించినా ఫలితం లేకపోవడంతో మాన్యువల్ విధానాన్నే కొనసాగిస్తున్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు నమోదు సమయపాలన ఖచ్చితంగా పాటించి పాఠశాలల పనితీరులో జవాబుదారీతనం వుండాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం బయోమెట్రిక్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది. అయితే క్షేత్రస్థాయిలో ఈ విధానం అమలు చేయాలంటే వివిధ సమస్యలు ఎదురవుతున్నాయి. యంత్రాలు సరిగా పనిచేయడం లేదని ఆరోపణలు ఉన్నాయి. బ్యాటరీ ఛార్జింగ్ ఒక గంట కన్నా ఎక్కువ నిలబడడం లేదు. దీంతో పాటు సాంకేతిక సమస్యలు వెంటాడుతున్నాయి. దీని ఫలితంగా ప్రభుత్వ పాఠశాలలో బయోమెట్రిక్ విధానం పడకేసింది. మాన్యువల్ పద్ధతిలోనే ఉపాధ్యాయులు, విద్యార్థుల నమోదు తీసుకుంటున్నారు. జిల్లాలో ప్రభుత్వ యాజమాన్యం పరిధిలో ప్రాథమిక పాఠశాలలు 2590, ప్రాథమికోన్నత 295, ఉన్నత పాఠశాలలు 400 వరకు ఉన్నాయి. వీటి పరిధిలో 2.50 లక్షల మంది విద్యార్థులున్నారు. అన్ని పాఠశాలల్లో 6 వేలకు పైగా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వీరందరినీ ఈ హాజరు పరిధిలోకి తీసుకురావాలని పాఠశాల విద్యాశాఖ దశలవారీగా బయోమెట్రిక్ విధానం అమలు ప్రారంభించింది. తొలి దశలలో 620 పాఠశాలలను ఎంపిక చేసి బయోమెట్రిక్ యంత్రాలను సరఫరా చేసింది. ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు ప్రాధాన్యం ఇచ్చారు. వంద మంది విద్యార్థుల వరకు హాజరు నమోదుకు ఒక బయోమెట్రిక్ యంత్రం, ఒక ఐరిష్ ట్యాబ్‌ను పాఠశాలకు ఇచ్చారు. బయోమెట్రిక్ యంత్రం మొరాయించిన సందర్భాల్లో ట్యాబ్ ద్వారా ఐరిష్‌ను నమోదు చేయాలి. ఈ పరికరాలు చాలాచోట్ల పనిచేయడం లేదు. బయోమెట్రిక్ విధానంలో ముద్ర వేసినా పడడం లేదు. ఈ యంత్రాలన్నీ బ్యాటరీ ఆధారంగానే పనిచేస్తాయి. ఛార్జింగ్ పెట్టినా బ్యాటరీలు రీఛార్జింగ్ కాక యంత్రాలు పనిచేయకుండా ఉన్నాయి. పోనీ ట్యాబ్‌తో ఐరిష్ తీయాలన్నా అవి కూడా పనిచేయని పరిస్థితి నెలకొందని ఉపాధ్యాయులు వాపోతున్నారు.



సమస్యలు ఇలా

- బయోమెట్రిక్ యంత్రాలు బ్యాటరీ ఆధారంగా పనిచేస్తాయి. ఈ బ్యాటరీలు ఛార్జింగ్ నిలువకు పరికరాలు చేయడం లేదు.
- మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల్లో సిగ్నళ్లు సరిగా అందక సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయి.
- కొన్ని చోట్ల యంత్రాలు సరిగా పనిచేస్తున్నా ఈ హాజరు నమోదుకు ఆసక్తి చూపని ఉపాధ్యాయులు యంత్రాలు పనిచేయడం లేదన్న సాకులు చూపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.
- వందమంది విద్యార్థులకు ఒక బయోమెట్రిక్ యంత్రం కేటాయించడంతో వారందరూ బయోమెట్రిక్ ముద్ర వేయించడానికి సమయం పడుతుండడంతో దీని ద్వారా ఒక పీరియడ్ నష్టపోవాల్సి వస్తుందని అలాగే ఈ లోపల సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నట్లు చెబుతున్నారు.

ఉపయోగం

బయోమెట్రిక్ విధానం పూర్తిస్థాయిలో అమలైతే విద్యాశాఖలో మంచి ఫలితాలు ఉంటాయి. ప్రభుత్వం ప్రతి ఏడాది కోట్లు వెచ్చించి విద్యార్థులకు యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు మధ్యాహ్న భోజనాలు ఉచితంగా సమకూరుస్తుంది. ఇవన్నీ పక్కదారి పట్టకుండా బయోమెట్రిక్ విధానం ద్వారా నియంత్రించవచ్చు. పాఠశాలల పనివేళలు, ఉపాధ్యాయుల సమయపాలన ఖచ్చితంగా ఉంటుంది. ప్రాథమిక పాఠశాలలు ఉదయం 9 నుంచి సాయంత్రం 3.45 గంటల వరకు, యూపీ స్కూల్స్ ఉదయం 9 నుంచి సాయంత్రం 4.10 గంటల వరకు, ఉన్నత పాఠశాలలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.45 వరకు పనిచేయాల్సి ఉంది. ఏజెన్సీ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాల్లో పాఠశాలలు ఖచ్చితంగా అమలు కాని సందర్భాలు ఉన్నాయి. బయోమెట్రిక్ విధానంలో ఉపాధ్యాయులు ఉదయం పాఠశాలలకు వచ్చినప్పుడు తిరిగి పాఠశాల ముగిసినప్పుడు రెండుసార్లు బయోమెట్రిక్‌లో నమోదు చేసుకోవాలి. ఈ విధానం ఖచ్చితంగా ఉపాధ్యాయులు సమయపాలన పాటించాల్సి ఉంటుంది. విద్యార్థుల హాజరు శాతం ఖచ్చితంగా నమోదవుతుంది. అయితే ఈ బయోమెట్రిక్ పరికరాలు అమలు కాక ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతుందని చెప్పవచ్చు.

అంగన్వాడీలపై గురుతర బాధ్యత



మాట్లాడుతున్న మహిళా కమిషన్ రాష్ట్ర సభ్యురాలు పర్వీన్‌బాను

ప్రొద్దుటూరు టౌన్: తల్లి తర్వాత తల్లి అంతటివారు అంగన్వాడీ వర్కర్లు అని వారిపై గురుతర బాధ్యత ఉందని రాష్ట్ర మహిళా కమిషనర్ సభ్యురాలు పర్వీన్‌బాను అన్నారు. ఐసీడీఎస్ రూరల్ ప్రాజెక్టు కార్యాలయంలో అర్బన్, రూరల్ అంగన్వాడీ వర్కర్లతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులు ఎక్కువ సమయం అంగన్వాడీ సెంటర్లలోనే గడుపుతారని, అందువల్ల అంగన్వాడీ వర్కర్లను తల్లితో సమానంగా భావిస్తారన్నారు. పేద కుటుంబ పిల్లలకు ఇంగ్లీషు మీడియం బోధించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రీస్కూల్స్‌ను ఏర్పాటు చేశారని, చిన్నారులకు ఇంగ్లీషు నేర్పించాలన్నారు. అంగన్వాడీ వర్కర్ పౌష్టికాహారం అందించి తల్లీ, పిల్లల మరణాలను తగ్గిస్తున్నారని పిల్లలకు విద్యాబుద్దులు నేర్పుతున్నారని, వారి సేవలను గుర్తించే ముఖ్యమంత్రి వర్కర్లకు రూ.7వేలు, ఆయాలకు రూ.4,500 వేతనాలను పెంచారని తెలిపారు. అన్న అమృతహస్తం అమలుకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తెస్తామన్నారు. తల్లీబిడ్డల సంక్షేమం కోసం తల్లీ బిడ్డ ఎక్స్‌ప్రెస్‌ను ప్రవేశపెట్టారని, మగపిల్లలతో సమానంగా ఆడపిల్లలను ఆదరించాలని ఉన్నత చదువులు చెప్పించాలని సూచించారు. అనంతరం అంగన్వాడీలు తమ కు 16 నెలలుగా బాడుగలు చెల్లించడం లేదని, సెంటర్లు విలీనం అయ్యాక బాడుగ ఇళ్లకు రూ.10 వేలు అడ్వాన్సులు అడుగుతున్నారని, వంట పాత్రలు గ్యాస్ లేదని, ఏఎన్ఎంలు సెంటర్లకు రావడం లేదని, బియ్యం నాసిరకంగా ఉన్నాయని తెలిపారు. టీడీపీ నాయకురాలు ఎం.లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ అంగన్వాడీలకు గౌరవ వేతనాలకు బదులు కనీస వేతనాలు చెల్లించాలని, వేతనాలు పెంచితే ఉద్యోగ భద్రత ఉంటుందన్నారు.

రూ.42.48 కోట్లతో 144 అదనపు

తరగతి గదుల నిర్మాణం

నాగమునిరెడ్డి, ఆర్‌ఎంఎస్‌ఏ ఉపవిద్యాధికారి





కడప, ఎర్రముక్కపల్లె

రాష్ట్రీయ మాధ్యమిక శిక్ష అభియాన్ ద్వారా జిల్లా 144 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఫేజ్-4 కింద రూ.42.48 కోట్ల వ్యయంతో 144 అదనపు తరగతి గదుల నిర్మాణం చేస్తున్నట్లు ఆర్‌ఎంఎస్‌ఏ ఉపవిద్యాధికారి వి.నాగమునిరెడ్డి అన్నారు. ఆర్‌ఎంఎస్‌ఏ నిధుల వినియోగంపై ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు.

ప్రశ్న: ఉన్నత పాఠశాలల్లో మైనర్ రిపేరు కోసం ఎంత నిధులు వినియోగిస్తున్నారు ?

జవాబు : ప్రతి పాఠశాలకు మౌలిక వసతుల కల్పనకు, పాఠశాల నిర్వహణకు 2017-18 ఆర్థిక సంవత్సరంలో రూ.174.77లక్షలు మంజూరు చేయడం జరిగింది.

ప్రశ్న: దివ్యాంగుల విద్యార్థులకు ఏమేమి వసతులు కల్పిస్తున్నారు ?

జవాబు : ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న దివ్యాంగ పిల్లలకు సంవత్సరానికి ఎస్కార్ట్ అలవెన్స్ రూ.3 వేలు, ట్రాన్స్‌పోర్టు అలవెన్స్ రూ.3 వేలు, విద్యార్థినులకు ప్రత్యేక స్టయిఫండ్ రూ.2500 ఆర్‌ఎంఎస్‌ఏ మంజూరు చేస్తుంది.

ప్రశ్న: 9వ తరగతి బాలికలకు జిల్లా వ్యాప్తంగా ఎన్ని సైకిళ్లు మంజూరు చేశారు ?

జవాబు : 2016-17 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న 9052 మంది బాలికలకు సైకిళ్లు పంపిణీ చేయడం జరిగింది.

ప్రశ్న: గుణాత్మక విద్య అందించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

జవాబు : 9, 10 తరగతులు బోధిస్తున్న ఉపాధ్యాయులందరికీ వేసవి సెలవుల్లో వృత్తాంతర శిక్షణ తరగతులు నిర్వహించి వారిలో నూతనోత్సాహాన్ని నింపి బోధన నైపుణ్యాలను పెంపొందించడం, తద్వారా విద్యార్థులకు గుణాత్మకమైన నైతిక విలువలతో కూడిన బోధన అందేటట్లు చర్యలు తీసుకుంటున్నాం.

ప్రశ్న: జిల్లాలో ఎన్ని ఆదర్శ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో ఆర్‌ఎంఎస్‌ఏ పాత్ర ఏంటి ?

జవాబు : జిల్లాలో ఆర్‌ఎంఎస్‌ఏ ఆధ్వర్యంలో పది ఆదర్శ పాఠశాలలు ఉన్నాయి. వీటికి అనుబంధంగా బాలికల వసతి గృహాలు నిర్మించారు. త్వరలో వాటిని ప్రారంభిస్తాము.

ప్రశ్న: ఆదర్శ పాఠశాలలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు తేడా ఏమిటి ?

జవాబు : ఆదర్శ పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్య అందుబాటులో ఉంటుంది. వీటిలో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు 2017-18 నుంచి వృత్తి విద్యా కోర్సులను ప్రారంభిస్తున్నాము.

సంఘాల వార్షిక నివేదికను సమర్పించాలి

కడప, ఐటీఐ సర్కిల్ : ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయక సహకార సంఘాల చట్టం 1995 కింద నమోదు చేసుకున్న జిల్లాలోని అన్ని (ఎంఏఎల్ఎస్) సంఘాలు (మెప్మా, డీఆర్‌డీఏ, వెలుగు ఆధ్వర్యంలో) ప్రత్యేకంగా నమోదు చేసుకున్న అన్ని ఎంఏఎల్ఎస్ సంఘాల 2016-17వ సంవత్సరంలో తమ సంఘాల లావాదేవీలను ఆడిట్ సర్వసభ్య సమావేశంలో ఆమోదం పొందిన నెల లోపు సంఘాల వార్షిక నివేదికను జిల్లా సహకారశాఖ కార్యాలయానికి పంపాలని జిల్లా రిజిస్ట్రార్ పోమేనాయక్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

శేషాచలం అడవుల్లో తమిళ కూలీలు

నిఘా ఉన్నా తగ్గని కూలీల దూకుడు ● స్మగ్లర్ల పనే అంటున్న నిఘా వర్గాలు

రైల్వేకోడూరు: శేషాచలం అడవుల్లోకి తమిళకూలీలు చొరబడుతున్నారు. నిఘాలున్నా కూలీలు దూకుడుగా వ్యవహరిస్తున్నారు. అరెస్టుకాని స్మగ్లర్లపనే అంటూ నిఘావర్గాలు వివరిస్తున్నాయి. నియోజకవర్గంలోని బాలుపల్లెరేంజి, రైల్వేకోడూరు రేంజిల్లో ఎక్కువగా బాలుపల్లెరేంజి విస్తీర్ణం ఉంది. అయితే కూలీలు ఎక్కువగా బాలుపల్లెరేంజిలోనే మకాంవేసి ఎర్రచందనం చెట్లను నరికేసేవారు. ప్రభుత్వం నిఘాపెంచడంతో అక్రమంగా ఎర్రచందనం దుంగలు చోరికాకుండా ఉండేందుకు పోలీసులు, టాస్క్‌ఫోర్సు, అటవీఅధికారులు అప్రమత్తం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందులో భాగంగా రైల్వేకోడూరు టాస్క్‌ఫోర్సు కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక పోలీసులు, టాస్క్‌ఫోర్సు, అటవీ అధికారులు, సిబ్బంది కూంబింగ్ చేసేందుకు బేస్‌క్యాంపులు ఏర్పాటు చేశారు. టాస్క్‌ఫోర్సు అధికారులు ఎర్రచందనం దుంగల దొంగలను పట్టుకునేందుకు జాగీలాలతో బస్టాండులు, మార్కెట్‌యార్డులు, ఆటోలు, జీపులు, రైళ్లు, శివారుగ్రామాల్లో ముమ్మర తనిఖీలు చేశారు. దీంతో తమిళకూలీలు రూటుమార్చి అడవిలోకి చొరబడుతున్నారు. అరెస్టుకాని స్మగ్లర్లు కూలీలచేత చెట్లునరికివేయించి డంప్‌చేశారని తెలిసింది. అయితే ఇప్పటికే వివిధ రకాల అధికారుల అదుపులో 39 మంది కూలీలు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం వివరాల్లోకి వెళితే.....



కూంబింగ్ నిర్వహణపై తనిఖీ చేస్తున్న టాస్క్‌ఫోర్సు ఐజీ కాంతారావు (దాచిన చిత్రం)



ఇటీవల పట్టుకున్న ఎర్రదుంగలు

నియోజకవర్గంలోని పుల్లంపేట మండలంలోని అడవుల్లో తమిళకూలీలు అధికసంఖ్యలో ఉన్నారన్న సమాచారం తెలియడంతో పోలీసులు, అటవీశాఖ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. సుమారు వంద మందిపైగా తమిళ కూలీలు అడవిలో ఉన్నట్లు గుర్తించారు. గాలిలోకి కాల్పులు చేయడంతో ఎర్రకూలీలు పరారీ అయ్యారు. కూలీలు డంప్‌చేసిన దుంగలను అటవీశాఖాధికారులు స్వాధీనం చేసుకున్నారని తెలిసింది. జిల్లా వ్యాప్తంగా తమిళ కూలీల కోసం అటవీశాఖ, స్థానిక పోలీసులు, టాస్క్‌ఫోర్సు అధికారులు, సిబ్బంది గాలింపు చర్యలు వేగవంతం చేశారు. రాజంపేట, రైల్వేకోడూరు, పుల్లంపేట, చిట్వేలి, ఓబులవారిపల్లె, పెనగలూరు, కడప, బద్వేలు, రాయచోటి, సుండుపల్లె, తిరుపతి, రేణిగుంట తదితర ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు చేశారు. బాలుపల్లె చెక్‌పోస్టు వద్ద పరారీలో ఉన్న 31మంది తమిళ ఎర్ర కూలీలను బుధవారం పట్టుకున్నారు. అంతేకాకుండా అటవీశాఖా అధికారులు నలుగురు, టాస్క్‌ఫోర్స్ అధికారుల వద్ద ఇద్దరు తమిళ కూలీలు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. వీరంతా వేలూరు వాసులుగా గుర్తించారు. పట్టుబడిన ఎర్రకూలీలను ఎవరు పంపారు, ఎక్కడినుంచి వచ్చారు, మేస్త్రీలు ఎవరు అనే కోణంలో విచారిస్తున్నారు. దీనిని రహస్యంగా ఉంచినట్లు తెలుస్తోంది. టాస్క్‌ఫోర్సు ఐజీ మాగంటి కాంతారావు, జిల్లా ఎస్పీ బాబూజీ పట్టుబడిన కూలీల విషయమై ఆరాతీసినట్లు తెలిసింది. ఎర్రచందనందుంగల అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రభుత్వం ఎర్ర కూలీలతో పోరాడాల్సి వస్తోం ది. తమిళకూలీలను ఎదుర్కొవాలంటే తగిన ఆయుధాలు కావాలని అధికారులు ప్రభుత్వానికి విన్నవించారు. అయినా ఇంతవరకు ఆయుధాలు రాలేదని సిబ్బంది అంటున్నారు. ఇలా చేస్తే ఎన్నటికి తమిళ కూలీలకు అరికట్టగలరో వేచిచూడాలి మరి.

ఆర్థిక పరిపుష్టికి 'చెత్త నుంచి సంపద'

సింహాద్రిపురం: ఆరి పరిపుష్టి చేసేందుకు చెత్త నుంచి సంపద ఉపయోగపడుతుందని స్వచ్ఛభారతX రాష్ట్ర అవార్డు గ్రహీత సూర్యచంద్ర పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా బూరుగుపూడి పంచాయితీ రాష్ట్రంలోనే ఉత్తమ పంచాయతీగా ఎంపికైంది. దీంతో అప్పట్లో సూర్యచంద్ర రాష్ట్ర అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన సింహాద్రిపురం చెత్త నుంచి సంపద కేంద్రాన్ని సందర్శించి మాట్లాడుతూ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంతో పంచాయితీలు పరిశుభ్రతగా ఉంటాయన్నారు. అంతేకాకుండా ఆర్థిక వనరులు కూడా పుష్కలంగా ఉంటాయన్నారు. పనికిరాని వస్తువుగా పడేసే ప్రతి వస్తువు నుంచి డబ్బు సంపాదించవచ్చన్నారు. ఉదాహరణకు 15కిలోల చెత్తను తీసుకెళ్లమంటే ఎవరూ తీసుకెళ్లరు. ఆ చెత్తనే సేంద్రీయ ఎరువుగా (వానపాములు) తయారు చేస్తే రైతులు ఆసక్తిగా సేంద్రీయ ఎరువును తీసుకెళ్తారన్నారు. చివరకు పనికిరాని అట్టముక్కలు, గాజుపెంకుల నుంచి కూడా సంపదను తీయవచ్చన్నారు. ఈ కేంద్రం చాలా బాగుందన్నారు. ఇక్కడి సర్పంచు ఆసక్తితో ఈ తయారీ కేంద్రాన్ని చక్కగా నిర్వర్తిస్తున్నట్లు ఇక్కడి వాతావరణం కనిపిస్తోందన్నారు. ఉపసర్పంచు రామ్మోహX రెడ్డి మాట్లాడుతూ 2015లో సింహాద్రిపురం స్వచ్ఛభారతX కు ఎంపికైందన్నారు. అప్పటి నుంచి సింహాద్రిపురాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్వచ్ఛభారతX కు ఎంపికైన వెంటనే సింహాద్రిపురంలో ఆరుబయట మలవిసర్జన లేకుండా చేయాలని, ప్రతి వార్డులోనూ సర్వే నిర్వహించామన్నారు. అప్పటి సర్వేలో 460 ఇళ్లకు వ్యక్తిగత మరుగుదొడ్లు లేనట్లు తేలిందన్నారు. వెంటనే వారికి వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయించామన్నారు. ఇందులో 260 మంది నిర్మించుకున్నారు, మిగిలిన వారికి బిల్లులు కాలేదని అసంపూర్తిగా నిలిచిపోయాయన్నారు. ప్రస్తుతం వాటికి కూడా బిల్లులు రావడం తో వందశాతం వ్యక్తిగత మరుగుదొడ్లు పూర్తికానున్నాయన్నారు. దీంతో సింహాద్రిపురం వందశాతం పరిశుభ్రతకు చోటుచేసుకున్నట్లే. అందరి సహకారంతో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషిచేస్తానని ఉపసర్పంచు హామీ ఇచ్చారు. ఎంపీడీఓ సోమశేఖర్‌రెడ్డి, ఈఓఆర్డీ వెంకటరాముడు, ఏపీఓ విజయభాస్కర్, ఏపీఎం వెంకటరామిరెడ్డి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం సమావేశంలో మాట్లాడుతున్న సూర్యచంద్ర

చింతలమడుగుపల్లె సొసైటీ అక్రమాలపై

అధికారులపై క్రిమినల్ చర్యలు

ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్: చింతల మడుగు పల్లె ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జరిగిన అవినీతి అక్రమాల్లో సంబంధాలున్న అధికారులపై క్రిమినల్ చర్యలకు రంగం సిద్ధమైంది. చింతలమడుగుపల్లె సొసైటీలో నకిలీ పాస్‌పుస్తకాలతో, బోగస్ రుణాలతో నిధుల స్వాహాపై గత ఏడాదిలో 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన వార్తలతో అప్పట్లో ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ప్రొద్దుటూరు డివిజనల్ కోఆపరేటివ్ అధికారిని విచారణకు ఆదేశించింది. అవినీతి, అక్రమాలకు పాల్పడినవారిపై సివిల్, క్రిమినల్ చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు మొదట అధికారులను, రైతులను ప్రొద్దుటూరు సహకార శాఖ డివిజనల్ కార్యాలయంలో విచారణ జరిపారు. సివిల్ చర్యపై విచారణ కోసం డీసీసీబీ అధికారులు కోర్టు నుంచి స్టే తెచ్చుకోవడంతో రైతుల నుంచి విచారణ మాత్రమే పూర్తయింది. వారి నుంచి రికవరీకి ఆదేశించారు. ఇప్పుడు రెండో విడత క్రిమినల్ విచారణకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. కడప డీసీసీబీ జీఎం, ఏజీఎం, లీగల్ ఆఫీసర్ చింతలమడుగు పల్లె సొసైటీ మాజీ సీఈఓ, ఆయన భార్య సహా మరో ఏడుగురు రైతులపై క్రిమినల్ చర్యలను చేపడుతున్నారు. వీరిపై సెక్షన్ 403, 405, 408, 415, 463, 464, 472 సహకార చట్టం 79ల కింద చర్యలకు ఉపక్రమించారు. ఈ మేరకు వీరిపై సంబంధిత పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నారు. కేసు నమోదు చేసి విచారణ జరుపనున్నారు. ఇందుకు అనుమతులు కోరుతూ ప్రొద్దుటూరు డివిజన్ సహకార శాఖ కార్యాలయం నుంచి జిల్లా సహకార శాఖ అధికారి జిల్లా కలెక్టర్లకు పంపారు. వారి నుంచి అనుమతులు రాగానే చింతలమడుగుపల్లె అక్రమాల అధికారులపై క్రిమినల్ చర్యలు చేపట్టనున్నట్లు స్థానిక అధికారులు తెలిపారు.

కలకడ వద్ద గుర్తుతెలియని వ్యక్తి శవం

పోరుమామిళ్ల: చిత్తూరు జిల్లా హంద్రీనీవా కెనాల్ పోతువారిపల్లె సమీపంలో 43ఏళ్ల గుర్తుతెలియని వ్యక్తి 1వ తేదీన హత్యకు గురయ్యాడని పోరుమామిళ్ల సీఐ పద్మనాభనX తెలిపారు. గురువారం రాత్రి ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ 1వ తేదీ గుర్తుతెలియని వ్యక్తి పోరుమామిళ్ల నుంచి ఆర్టీసీబస్సులో తిరుపతికి టికెట్ తీసుకున్నాడు. ఆ వ్యక్తి కలకడ పోలీస్‌స్టేషనX పరిధిలోని హంద్రీనీవా కాల్వ పోతువారిపల్లె సమీపంలో హత్యకు గురయ్యాడని తెలిపారు. ఈ మేర కు కలకడ పోలీస్‌స్టేషనX లో కేసు నమోదైందని సీఐ తెలిపారు. హత్యకు గురైన వ్యక్తిని గుర్తుపడితే కలకడ సీఐ 9440796714కు ఫోనX చేయాలన్నారు.



హత్యకు గురైన గుర్తుతెలియని వ్యక్తి

వైవీయూ భూములను పర్యవేక్షించండి

విద్యార్థి సంఘాల భారీ ఆందోళన, బైఠాయింపు

వారంలోగా సరిహద్దులను గుర్తిస్తాం : తహసీల్దారు

కడప, వైవీయూ: యోగివేమన విశ్వవిద్యాలయం పరిధిలోని భూములను కొందరు వ్యక్తులు కబ్జాకు పాల్పడుతున్నారని యూనివర్సిటీ భూములను పరిరక్షించాలని కోరుతూ వైవీయూ ప్రధాన గేటు దగ్గర విద్యార్థులు, విద్యార్థి సంఘాలు భారీ ఎత్తున గురువారం ఆందోళన చేపట్టారు. విద్యార్థులు యూనివర్సిటీ ప్రధాన గేటు సహా మరి కొన్ని గేట్లకు కంప వేసి లోనికి ఎవరినీ వెళ్ళకుం డా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆర్‌ఎస్ఎఫ్, ఆర్‌వీఎస్, ఎస్ఎఫ్ఐ, వైఎస్ఆర్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నేతలు నాగార్జున, క్రిష్ణ, నాయక్, శ్రీను సంయుక్తంగా మాట్లాడు తూ వారం రోజులగా వైవీయూ భూములు కబ్జాకు గురవుతుంటే అధికారులు పట్టించుకోవడం లేదని తాజాగా వైవీయూలోని తూర్పు వైపున ఉన్న కొత్త ఆర్చ్ భవనం చుట్టూ కొందరు గుర్తు తెలియని వ్యక్తులు జేసీబీతో భూమిని చదును చేస్తున్నారని ఆరోపించారు. యూనివర్సిటీ భూములపై కొంద రు కన్ను వేశారని విద్యార్థులు ఆందోళన చేశారు. తహసీల్దారు, ఆర్డీఓ, కలెక్టర్‌కు వర్సి టీ అధికారులు లేఖలు రాసినా పట్టించుకోవడం లేదన్నారు. రెవెన్యూ అధికారులు, యూనివర్సిటీ భూముల సరిహద్దులు గుర్తించాలని డిమాండ్ చేశారు. వైవీయూ అధికారులు వెంటనే ప్రహరీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆందోళనకు కడప ఆర్డీఓ చిన్నరాముడు, పెండ్లిమర్రి తహసీల్దారు ఆంజనేయులు, సిబ్బంది, వర్సిటీ అధికారులు చేరుకుని విద్యార్థులకు భూములను పరిరక్షిస్తామని హామీఇచ్చారు.



ఆర్డీఓతో మాట్లాడుతున్న ఆందోళన కారులు

వారంలోగా సరిహద్దులను గుర్తిస్తాం

తహసీల్దారు ఆంజనేయులు

వారంలోగా వైవీయూ భూములను, సరిహద్దులను గుర్తించి వర్సిటీ అధికారులకు అప్పగిస్తామని పెండ్లిమర్రి తహసీల్దారు ఆంజనేయులు తెలిపారు. భూముల సర్వే నెంబర్లను గుర్తించామని త్వరలోనే అధికారులకు స్వాధీనం చేస్తామన్నారు. గురువారం సాయంత్రం తహసీల్దారు కడప ఆర్డీఓ చిన్నరాముడుతో సమావేశమై వైవీయూ భూముల వివరాలు, కబ్జాలపై చర్చలు జరిపినట్లు విశ్వనీయ సమాచారం. ఆర్ఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ నాగార్జున, ఆర్‌వీఎస్ విద్యార్థి సి.క్రిష్ణ, ఎస్ఎఫ్ఐ నాయకుడు నాయుడు, భరతX , వైఎస్ఆర్ఎస్ఎఫ్ శ్రీను, హరినాయుడు పాల్గొన్నారు.

10న రుణాల కోసం ఇంటర్వ్యూలు

రాజంపేట టౌన్ : రాజంపేట పురపాలక సంఘంకు సంబందించి 2017-18సంవత్సరానికి గానూఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కాపు కార్పొరేషన్ కు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఈ నెల 10న మున్సిపల్ కార్యా లయంలో ఉదయం 9.30గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు కమిషనర్ రమణారెడ్డి తెలిపారు. స్ర్కీనింగ్ కమిటీ సభ్యులు, బ్యాంకు మేనేజర్లు ఇంటర్వ్యూ చేస్తారన్నారు. లబ్ధిదారులు ఆన్ లైన్ దరఖాస్తు ఫారం, కులధృవీకరణపత్రం, ఆదాయ ధృవీకరణపత్రం, రేషన్ కార్డు, ఆధార్‌కార్డు వెంట తెచ్చుకోవాలన్నారు.

కోరిన కోర్కెలు తీర్చే తల్లి

ఆకేపాటి శ్రీ మహాలక్ష్మి

- నేడు అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవం
- శ్రీ మహాలక్ష్మి శ్రీనివాస కల్యాణోత్సవం



కొలువు దీరి ఉన్న శ్రీ మహాలక్ష్మి దేవి



ఆకేపాడులో కొలువైన శ్రీ మహాలక్ష్మి ఆలయం

రాజంపేట : రాజంపేట మండలం ఆకేపాడు గ్రామంలో ఆలయ నిర్మాణకర్తలు మండలాధ్యక్షుడు ఆకేపాటి రంగారెడ్డి, వైసీపీ నేత ఆకేపాటి శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో వరలక్ష్మీ వ్రతం సందర్భంగా శుక్రవారం బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా ఆకేపాడులో కొలువైన శ్రీ మహాలక్ష్మీ అమ్మవారిని కొలుస్తుంటారు. చుట్టుపక్కల గ్రామస్తులు ప్రతి నిత్యం ఈ ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. రాజంపేట, నందలూరు, సుండుపల్లె చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మహాలక్ష్మీ అమ్మవారి ఆలయంలో ఏడాదికి ఒక్కరోజున ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆలయ నిర్మాణకర్తలు ఆకేపాటి రంగారెడ్డి, ఆకేపాటి శ్రీనివాసులరెడ్డి(మురళీ) సోదరుల ఆధ్వర్యంలో ఆకేపాటి గ్రామభక్తులు ప్రత్యేక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం 10 గం టలకు సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలు మంత్రపుష్ప తీర్థప్రసాద గోష్టి నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12గంటల నుంచి అన్నప్రసాదం, రాత్రి 7గంటలకు రెండవ సారి అన్నప్రసాదాన్ని నిర్వహిస్తున్నారు. సాయంత్రం 5గంటలకు శ్రీ మహాలక్ష్మీ శ్రీనివాస కల్యాణాన్ని ఎంతో ఘనంగా నిర్వహించనున్నారు. వేదమార్గ ప్రతిష్టాపకులచే ప్రకృతి వైపరీత్యాలు తొలగిపోయి ప్రజలెల్లరూ సుఖసంతోషాలతో శాంతిసౌభాగ్యాలతో వర్ధిల్లాలన్న సంకల్పంతో మహాలక్ష్మీ అమ్మవారి లక్ష కుంకుమార్చన, శ్రీ వరలక్ష్మీ వ్రత పూజను సామూహికంగా నిర్వహించను న్నారు.

రాజంపేట ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్నాం

మున్సిపల్ కమిషనర్ ఎన్ వీరమణారెడ్డి



రాజంపేట టౌన్ : రాజంపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ పట్టణాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నామని రాజంపేట మున్సిపల్ కమిషనర్ ఎన్ వీ రమణా రెడ్డి తెలిపారు. గురువారం ఆయన ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో మాట్లాడారు.

Interview ఇంటర్వ్యూ

ప్రశ్న : దోమల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

జవాబు : వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యాధుల నివారణకు ప్రతి రోజూ వార్డుల వారీగా రోజూ ఫాగింగ్, స్ప్రేయింగ్ చేస్తూ దోమల ఉత్పత్తి లేకుండా చేస్తున్నాం.

ప్రశ్న : పందుల నుంచి సోకే వ్యాధుల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

జవాబు : పందులను పట్టణానికి 5కిలోమీటర్ల దూరంలో పెంచుకోవాలని పెంపక దారులకు నోటీసులు ఇచ్చాం. పందుల నుంచి వ్యాధులు సోకకుండా చర్యలు తీసుకుంటున్నాం. పందుల పెంపకదారులకు సదుపాయాలు కల్పించాలని కోరగా.. దానిని కూడా పై అధికారులకు తెలుపుతాం..

ప్రశ్న : ఇంటి కోసం దరఖాస్తు చేసుకొని మంజూరైన వారు ఎంత కట్టాలి.?

జవాబు : ఇంటి స్థలం కోసం ఆన్ లైన్ దరఖాస్తు పెట్టుకొని మంజూరైన వారు కంతులవారీగా 15వ తేదీలోపల అంగీకార పత్రంలో తెలిపిన విధంగా లబ్ధిదారుల వాటాను కమిషనర్ పేరుతో డీడీ కడితే వారికి స్థలంతో కూడిన ఇళ్ళు ఇవ్వడం జరుగుతుంది.

ప్రశ్న : బిల్డింగ్ పర్మిషన్ లో రాజంపేట మున్సిపాలిటీ ఎన్నో స్థానంలో ఉంది.?

జవాబు : రాష్ట్రంలో బిల్డింగ్ పర్మిషన్ లో రాజంపేట మున్సిపాలిటీ మొదటి స్థానంలో ఉంది. అయితే పర్ఫామెన్స్‌లో రాష్ట్రంలో 6వ స్థానంలో ఉంది.

ప్రశ్న : ఆన్ లైన్ ద్వారా బిల్లులు తీసుకుంటున్నారా.?

జవాబు : ఆన్ లైన్ ద్వారా బిల్లులు తీసుకుంటున్నాం. ప్రతి ఒక్కటీ ఆన్ లైన్ ద్వారా చేస్తే ఎలాంటి సమస్య రాదు. సకాలంలో బిల్లులు చెల్లించాలి. పురసేవను ప్రజలు వినియోగించుకోవాలి.

తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం



తల్లిపాల వారోత్సవాలపై ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

సుండుపల్లె: తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హైమావతి, తులసమ్మ, నాగరాణి, వనజలు తెలిపారు. గురువారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సుండుపల్లె మెయిన్ అంగన్వాడీ సెంటర్ నుంచి ప్రధాన వీధుల్లో ప్లకార్డులతో అంగన్వాడీ కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాల గురించి గర్భవతులకు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రసవించిన గంటలోపు తల్లిపాలు బిడ్డకు ఇవ్వాలని, దీని ద్వారా వ్యాధినిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందన్నారు. అలాగే తల్లిపాలు బిడ్డకు పట్టించడం వల్ల శిశుమరణాలు తగ్గించవచ్చన్నారు.

ఆకుకూరలు, పౌష్టికాహారాన్ని తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

15లోగా గృహం కోసం కంతు కట్టాలి

రాజంపేట : రాజంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఇంటి స్థలం, గృహానికి దరఖాస్తు చేసుకొని అర్హులైన వారు కేటగిరి-2, కేటగిరి-3 కింద అంగీకారపత్రంలో తెలిపిన విధంగా ఈ నెల 15వ తేదీలోపల బెనిఫిషనరీ కంట్రిబ్యూషన్ మొదటి కంతు చెల్లించాలని కమిషనర్ రమణారెడ్డి గురువారం తెలిపారు. అలాగే కేటగిరి-1 ఎంచుకున్న వారు కూడా డబ్బులను రాజంపేట మున్సిపల్ కమిషనర్ పేరుతో డీడీ రూపంలో చెల్లించాలన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ తో చిన్నారులు సురక్షితం



టీకా వేసిన విద్యార్థులతో డాక్టర్ సానె శేఖర్, ఎంఈవో చంగల్‌రెడ్డి

రాజంపేట : ఎంఆర్ వ్యాక్సిన్ తో చిన్న పిల్లలు సురక్షితంగా ఉంటా రని రాజంపేట మెడికల్ అధికారి డాక్టర్ సానెశేఖర్ అన్నారు. గురువారం రాజంపేట ప్రభుత్వ పాఠశాల లోని విద్యార్థులకు, యూనిటెడ్ పబ్లిక్ స్కూల్, శ్రీచైతన్య, భాష్యం, శ్రీ చక్ర యూపీ స్కూల్‌లోని విద్యా ర్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ ను వేశారు. ఈ కార్యక్రమానికి ఎంఈవో చంగల్ రెడ్డి, డాక్టర్ సానె శేఖర్, శివకుమార్ లు హాజరైన స్వయంగా విద్యార్థులకు టీకా ను వేశారు. ఈ సందర్భంగా వారు 9నెలల నుంచి 15సంవత్సరాల వయసు కలిగిన చిన్నారులకు టీకా వేయాలన్నారు. ఒకే టీకాతో రెండు వ్యాధులను నివారించవచ్చన్నారు. 13టీములతో 52మంది సిబ్బందిచే 2098మందికి ఈ టీకాను వేశామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు, ఏఎన్ ఎంలు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు సీఎం సహాయనిధి వరం



సీఎం సహాయనిధిని బాధితులకు అందజేస్తున్న దృశ్యం

సుండుపల్లె: నిరుపేదలకు సీఎం సహాయనిధి ఓ వరమని మండల టీడీపీ అధ్యక్షుడు శివారెడ్డి, నాయకుడు తుమ్మల వెంకట్రమణలు తెలిపారు. గురువారం మంజూరైన సీఎం సహాయనిధిని వారు బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్. వెంకట్రమణకు రూ.23,030, నిర్మలకు రూ.20,616, పి. వెంకట్రామిరెడికి రూ.32,497 చొప్పున బాధితులకు మంజూరైన చెక్కులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శివరాంనాయుడు, ప్రసాద్‌రాజు, ఖాన్ పాల్గొన్నారు.

వైద్యుడు రాక.. రోగుల పాట్లు

ఒంటిమిట్ట : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుడు అందుబాటులో లేక రోగులు ఇక్కట్లు పడుతున్నారు. పల్లెల నుంచి వచ్చిన రోగులు అందుబాటులో వైద్యుడులేక అవస్థలు పడ్డారు. ప్రస్తుతం పల్లెల్లో అతిసార, జ్వరాలు, కామెర్లు వంటి వ్యాధులు ప్రబలుతుండడంతో పీహెచ్‌సీ నిత్యం రోగులతో కిటకిటలాడుతోంది. గురువారం సుమారు వంద మందికి పైగా రోగులు వైద్యం కోసం పీహెచ్‌సీకి వచ్చి ఉదయం 9నుంచి 11గంటల వరకు వైద్యుడు కోసం పడిగాపులు కాసి చివరకు వైద్యుడు రాడని తెలిసి వెనుదిరిగి వెళ్ళి ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించారు. మరికొందరు రోగులకు ఆసుపత్రిలోని నర్సులే వైద్యం చేసి పంపించి వేశారు. ప్రస్తుతం అంటువ్యాధులు ప్రబలుతున్న తరుణంలో వైద్యుడు రాకపోవడంఏమిటని పలువురు ప్రశ్నించారు. వైద్యుడి రాక విషయమై ఆసుపత్రి వర్గాలను విచారించగా సరియైన సమాధానం రాలేదు. కాగా పీహెచ్‌సీలో పనిచేస్తున్న వైద్యుడు రాజశేఖర్ విధులకు సక్రమంగారావడం లేదనే ఆరోపణలున్నాయి. ప్రతి రోజూ ఉదయం 9 నుంచిసాయంత్రం 4గంటల వరకు పీహెచ్‌సీలోనే వైద్యుడు ఉండాల్సి ఉండగా మధ్యాహ్నం 12గంటలకే వెళ్ళిపోతున్నాడని రోగులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులు స్పందించి వైద్యుడు సాయంత్రం వరకు పీహెచ్‌సీ లో అందు బాటులో ఉండేలా చూడాలని కోరుతున్నారు.


ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుడు లేక బోసిపోయిన కుర్చీ

గంగపేరూరులో కొనసాగుతున్న వైద్యసేవలు

ఒంటిమిట్ట : మండలంలోని గంగపేరూరులో అతిసార బాధితులకు గురువారం కూడా వైద్యసేవలు అందాయి. కలుషిత ప్రసాదం కారణంగా అతిసార ప్రబలడంతో వైద్య ఆరోగ్య శాఖాధికారులు రెండు రోజు లుగా గ్రామంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పా టు చేసి బాధితులకు వైద్యసేవలు అందిస్తు న్నారు. గురువారం శిబిరంలో 14మంది అతిసార బాధితులకు వైద్యపరీక్షలు చేయ గా అందులో 7మందికి సెలైన్‌ బాటిళ్ళు ఎక్కించి వైద్యం అందించారు.


ఉచిత వైద్యశిబిరంలో అతిసార బాధితురాలికి వైద్యపరీక్షలు చేస్తున్న నాగరాజు

వైద్యశిబిరాన్ని పరిశీలించిన డిప్యూటీ డీఎంహెచ్‌వో

మండలంలోని గంగపేరూరులో కొనసాగుతున్న ఉచిత వైద్యశిబిరాన్ని గురువారం డిప్యూటీ డీఎంహెచ్‌వో నాగరాజు పరిశీలించారు. వైద్య సిబ్బందితో కలిసి అతిసార బాధితుల ఇళ్లకు వెళ్ళి వ్యాధి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అతిసార తగ్గుముఖంపట్టిందని ప్రజలు ఆందోళన చెందవద్దని ఆయన అన్నారు. వేడి ఆహారంతో పాటు కాచిచల్లార్చిన నీటినే తాగాలని జిల్లా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్‌టెక్నీషియన్‌ రమణ, సూపర్‌వైజర్ మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇళ్ళ స్థలాలివ్వాలి

ఒంటిమిట్ట : అర్హులైన పేదలందరికీ ఇళ్ళ స్థలాలు మంజూరు చేసి పక్కా గృహాలను ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు దాసరి వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆయన గురువారం సీపీఎం మండలకార్యదర్శి కోనేటినరసయ్యతో కలిసి మండలంలోని నందనగర్, సీతాపురం, విద్యానగర్, పెన్నానగర్ గ్రామాల్లో పర్యటించి పేదల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ పేదలకు ఇంటిస్థలాలు, పక్కా గృహాలు మంజూరు చేయాలని, అనేక దఫాలుగా తహశీల్దార్ కార్యాలయం వద్ద పోరాటాలు చేసినా పట్టించుకోలేదని విమర్శించారు. కనీసం అర్హులైన పేదలను కూడా అధికారులు గుర్తించలేదన్నారు. నిజమైన పేదలకు ఇళ్ళస్థలాలు, పక్కాగృహాలు మంజూరు చేయకపోతే తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్మిక సంఘంనాయకులు శివ, రాజు, అంజి, రామయ్య, పెంచలమ్మ, పోలమ్మ తదితరులు ఉన్నారు.

విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలి


మాట్లాడుతున్న ఎంఈవో చంగల్‌రెడ్డి

రాజంపేట టౌన్ : విద్యార్థులకు బోధనతో పాటు నైతిక, మానవత విలువలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని రాజంపేట ఎంఈవో చంగల్‌రెడ్డి అన్నారు. గురువారం సరస్వతిపురంలోని ఆదర్శప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రశ్నలు వేసి జవాబులు రాబట్టారు. విద్యార్థులకు, వ్యాస, గేయ, కథ, రచనల్లో పోటీలు పెట్టే మేధోసంపత్తిని పెంపొందించాలని కోరారు. విద్యార్థులకు వారానికి మూడు రోజులపాటు గుడ్లు పెట్టాలని, వాటిని ప్రభుత్వమే పాఠశాలకు సరఫరా చేస్తుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం అబ్బిగారి రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు ఎం.రామలక్షుమ్మ, సుబ్రమణ్యంరెడ్డి, సుగుణమ్మ, రామ్మోహన్‌ , సీఆర్‌పి మురళీ, విశ్రాంత ఉపాధ్యాయులు సుబ్బరామరాజు, తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రైతు సేవ

సుండుపల్లె: భూ సమస్యలు పరిష్కారం కోసమే రైతు సేవ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించిందని డిప్యూటీ తహసీల్దార్ పరమేశ్వరరావు తెలిపారు. ముడుంపాడులో రైతు సేవలో రెవెన్యూశాఖ గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల భూములకు సంబంధించి రికార్డులను ఏ తప్పులు లేకుండా పక్కాగా నమోదు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ ప్రశాంతి, వీఆర్‌వో బాబు, పెంచలయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అలరించిన భక్తరామదాసుహరికథ

ఒంటిమిట్ట : శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో గురువారం రాత్రి తిరుమల తిరుపతి దేవస్థానం అన్నమాచార్యప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన భక్తరామదాసు హరికథ భక్తులను అలరించింది. ఈ ఘట్టాన్ని భాగవతార్ టి.సురేష్ హరికథ గానం ద్వారా చక్కగా వివరించారు. అలాగే గాయకుడు జయచిన్నయ్య అన్నమాచార్య శ్రీరాము ని కీర్తనలను ఆలపించారు. ఆలయ పర్యవేక్షకుడు లక్ష్మీనాగరాజు, అర్చకులు పవన్‌ కుమార్, మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

సినిమాగైడ్

రాజంపేట

సమద్ :నిన్నుకోరి
సుదర్శన్ :నాకు నేనే తోపు తురుము
పీవై : ఫిదా
బీఎస్: డిజె
(దువ్వాడ జగన్నాథమ్)
ఎన్ఎస్ఆర్:గౌతమ్‌నంద

తక్షణం ఎస్సీ వర్గీకరణ చేయండి

రాజంపేట టౌన్ : ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం నాన్చుడు ధోరణిని విడనాడాలని ఎంఆర్‌పీఎస్ నాయకుడు వెలగచెర్ల శివయ్య మాదిగ అన్నారు. గురువారం పట్టణంలో ఎంఆర్‌పీఎస్ నాయకులతో కలిసి చేస్తున్న దీక్ష 15వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌ మోహన్‌ రెడ్డి మాదిగల పట్ల వర్గీకరణ విషయంపై మౌనం వీడి మాట్లాడాలని కోరారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశంలో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని,రేపు 5వ తేదీన మహాజన సోషలిస్ట్ పార్టీ తరపున నరసింహులు వేసేనామినేషన్‌ కు అందరూ తరలిరావాలని కోరారు. నాయకులు వెంకటేష్‌మాదిగ, తిరుపాలు, పెంచలయ్యమాదిగ, సుబ్బరాయుడు, బొజ్జరాజ, శివ, రామ్, నాగేంద్ర పాల్గొన్నారు.



వరుస కరువులు

అన్నదాత దిగాలు

15 ఏళ్ల నాటి కరువు

జిల్లాలో ఇంతటి కరువు ఇటీవల కాలంలో ఎప్పుడు కనిపించలేదు. రెండు, మూడు రోజుల క్రితం శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులతో అనంతపురంలో జరిగిన సమీక్షలో కూడా కడప కరువుపై వారు ఆందోళన చెందినట్లు సమాచారం. గత కొన్నేళ్లుగా కరువు పరిస్థితులను పరిశీలిస్తే 15 ఏళ్ల క్రితం ఇలాంటి కరువు వచ్చినట్లు చెబుతున్నారు. రెండు, మూడు రోజులుగా జిల్లా వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్‌తో పాటు కొందరు శాస్త్రవేత్తలు జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులపై పర్యటిస్తున్నారు. ఒక్కో మండలంలో ఒక్కో రకమైన వాతావరణం వుండడం, సాగు పరిస్థితులు కూడా ఇలాగే వుండడంతో ఆయా మండలాలను ప్రత్యేకంగా పరిశీలించి అక్కడ ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అయితే ఈ పంటలు కూడా కొన్ని పరిస్థితుల కారణంగా కేవలం 10, 12 మండలాలకు మాత్రమే పరిమితమయ్యేలా కనిపిస్తుండడంతో ప్రత్యామ్నాయం కూడా అందరికీ ప్రయోజనం చేకూర్చేలా కనిపించడం లేదు.

27 మండలాల్లో తక్కువ వర్షపాతం



జిల్లాలో 51 మండలాలు వుంటే 27 మండలాల్లో వర్షపాతం తక్కువగా నమోదైంది. మరో రెండు మండలాల్లో అతి తక్కువ వర్షపాతం నమోదైంది. జూన్, జులై నెలలో సాధారణ వర్షపాతం 165.9 మిమీ నమోదు కావాల్సి వుండగా సగటున 128.9 మిమీ వర్షపాతం మాత్రమే నమోదైంది. గతేడాది అయితే 165.9 మిమీ సాధారణ వర్షపాతానికి మించి 247.8 మిమీ వర్షపాతం నమోదైంది. దీంతో గతేడాది జూన్, జులై నెలల్లో సాగు వేగవంతంగా సాగింది. ఈ పాటికే లక్ష ఎకరాలకు పైగా సాగు చేశారు. ఈసారి సాధారణ వర్షపాతం కంటే తక్కువ నమోదు కావడంతో ఇప్పటి వరకు 30 శాతం మాత్రమే పంటలు సాగయ్యాయి. ఇక ఖరీఫ్ సాగు జరుగుతుందన్న పరిస్థితులు ఏమాత్రం కనిపించడం లేదు.

వరుస కరువులు

జిల్లాలో వరుస కరువులు పిలువకుండానే వచ్చి వెళుతున్నాయి. కడపపై కరాళనృత్యం చేస్తున్న కరువు ధాటికి 2014-15 సంవత్సరంలో 22 మండలాల్లో కరువు ఏర్పడింది. 2015-16లో 27 మండలాల్లో ఇదే పరిస్థితి రైతుకు తప్పలేదు. 2016-17లో కూడా 27 మండలాల్లో కరువు దాపురించింది. వరుసగా జిల్లాలో కరువును ఎదుర్కొంటున్న రైతుకు ఈ ఏడాది ఇదే దుస్థితి ఎదురుకావడంతో అన్నదాత అయోమయంలో పడ్డాడు.

కడప, ఆంధ్రజ్యోతి

వరుస కరువులతో రైతాంగం పునారిల్లుతోంది. పిలువని పేరంటంగా ఏటా కరువు కడప గడప తడుతోంది. మూడేళ్లుగా రైతులు కరువు కాటుకు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ ఏడూ ఇదే జరుగుతోంది. ఖరీఫ్ సీజన్ పై వర్షాభావం కాటేసింది. కేవలం 5 మండలాల్లో సాధారణ వర్షపాతం కంటే కాసింత ఎక్కువగా వర్షపాతం నమోదైనా 27 మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. సగటు వర్షపాతం కంటే తక్కువ ఈ మండలాల్లో నమోదవగా మరో 17 మండలాల్లో మాత్రమే సాధారణ వర్షపాతం నమోదైంది. రెండు మండలాల్లో తీవ్ర లోటు ఏర్పడింది. జిల్లావ్యాప్తంగా కేవలం 30 శాతం పంటలు మాత్రమే సాగు కాగా ఈ పంటలు చేతికి రావడం ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే మొలక దశలోనే పైర్లు ఎండు తున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయమే శరణ్యమనుకున్నా అన్ని మండలాల్లో ప్రత్యా మ్నాయ పంటలు సాగు చేసే అవకాశం కానీ అందుకు ప్రభుత్వం సహకరించే అవకాశం కూడా లేకుండా పోయింది. దీంతో అన్నదాత దిగాలు చెందుతున్నాడు. మరో 15 రోజుల్లో వర్షాలు వస్తాయన్న అభిప్రాయం అధికార యంత్రాంగంలో వున్నా ఈలోపే వేసిన పంట ఎండిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

తక్కువ వర్షపాతం మండలాలు

జిల్లాలో నమోదైన వర్షపాతం వివరాలను పరిశీలిస్తే జూన్, జులై నెలల్లో సాధారణ వర్షపాతం కంటే అట్లూరు, బద్వేల్, బి కోడూరు, బిమఠం, చక్రాయపేట, చిన్నమండెం, గాలివీడు, గోపవరం, ఖాజీపేట, కోడూరు, కొండాపురం, లక్కిరెడ్డిపల్లె, మైలవరం, ఓబులవారిపల్లె, పెద్దముడియం, పెనగలూరు, పోరుమామిళ్ల, ప్రొద్దుటూరు మండలాల్లో తక్కువ వర్షపాతం నమోదైంది. వీటితో పాటు పులివెందుల, రాజంపేట, రాజుపాలెం, రామాపురం, సంబేపల్లె, రాయచోటి, కాశినాయన, సింహాద్రిపురం, తొండూరు మండలాల్లో కూడా తక్కువ వర్షపాతం నమోదైంది. దువ్వూరు, కలసపాడు మండలాల్లో వర్షపాతం తీవ్ర లోటు ఏర్పడింది. చాపాడు, చెన్నూరు, చిట్వేలి, కడప, జమ్మలమడుగు, కమలాపురం, లింగాల, ముద్దనూరు, నందలూరు, పుల్లంపేట, వల్లూరు, వీరబల్లి, వీఎన్ పల్లె, వేముల, ఎర్రగుంట్ల, వేంపల్లి, టి.సుండుపల్లె మండలాల్లో సాధారణ వర్షపాతం మాత్రమే నమోదైంది. కేవలం 5 మండలాల్లో మాత్రం సాధారణం కంటే కొద్దిపాటి ఎక్కువ వర్షపాతం నమోదైంది. వీటిలో సీకేదిన్నె, మైదుకూరు, సిదవటం, ఒంటిమిట్ట, పెండ్లిమర్రి మండలాలు వున్నాయి.

30 శాతమే సాగు

జిల్లాలో 30 శాతం మాత్రమే పంటలు సాగయ్యాయి. 1,36,673 హెక్టార్ల సాధారణ విస్తీర్ణం కాగా ఇప్పటి వరకు కేవలం 34,359 ఎకరాలలో మాత్రమే పంటలు సాగయ్యాయి.

ప్రధాన పంటల సాగు వివరాలను పరిశీలిస్తే వరి 36,207 హెక్టార్లలో సాగు కావాల్సి వుండగా 17082హెక్టార్లలో మాత్రమే సాగైంది. వేరుశనగ 36575 హెక్టార్లలో సాగు కావాల్సి వుండగా కేవలం 9703 హెక్టార్లలో మాత్రమే సాగైంది. జొన్న 4639 హెక్టార్లలో సాగు కావాల్సి వుండగా కేవలం 46 హెక్టార్లలో మాత్రమే సాగైంది. ప్రొద్దుతిరుగుడు 10వేల హెక్టార్లలో సాగు కావాల్సివుండగా కేవలం 58 హెక్టార్లలో సాగైంది. పత్తి 29770 హెక్టార్లలో సాగు కావాల్సి వుండగా 8400 హెక్టార్లలో సాగైంది. కంది 9286 హెక్టార్లలో సాగు కావాల్సి వుండగా కేవలం 538 హెక్టార్లలో సాగైంది. మిగిలిన పంటలు కూడా ఇలాగే తక్కువగా సాగయ్యాయి.

ప్రత్యామ్నాయము భారమే

జిల్లాలో ప్రత్యామ్నాయ పంటలకు ప్రణాళిక రూపొందిస్తున్నప్పటికీ అన్ని మండలాల్లో ఈ పంటలు సాగయ్యే అవకాశం కనిపించడం లేదు. 5 మండలాల్లో వర్షపాతం సాధారణం కంటే ఎక్కువగా వుండడంతో ఆ మండలాల్లో ప్రత్యామ్నాయ ప్రణాళిక అమలు కాదు. కేసీకెనాల్ కింద 12 మండలాలు వుండడంతో ఆ మండలాల్లో కూడా ప్రత్యామ్నాయ ప్రణాళిక వర్తించేట్లు లేదు. వీటితో పాటు సాధారణ వర్షపాతం నమోదైన 17 మండలాల్లో కూడా ప్రత్యామ్నాయ పంటలు వర్తిస్తాయన్న నమ్మకం కనిపించడం లేదు. ఇదిలా వుంటే బద్వేల్ ప్రాంతంలోని అట్లూరు, బద్వేల్, బిమఠం, గోపవరం, బికోడూరు మండలాల్లో నైరుతిరుతు పవనాల తరుణం లో పంటలు సాగుచేసే సాంప్రదాయం వుంది కాబట్టి అక్కడకూడా ఇప్పుడే ప్రత్యామ్నాయ పంటలు సాగుకు అవకాశం కనిపించడం లేదు. రాయచోటి ప్రాంతం లోని 8 మండలాలు, పులివెందుల మం డలంలోని రెండు, మూడు మండలాలు మాత్రమే ప్రత్యామ్నాయ ప్రణాళిక అమల య్యేట్లు కనిపిస్తున్నాయి. ప్రత్యామ్నాయ పంటల కోసం అధికారులు కూడా కేవలం 24వేలహెక్టార్లు మాత్రమే ప్రణాళికలు చూపిస్తున్నట్లు సమాచారం. ఈ పరిస్థితు ల్లో అటు ఖరీఫ్, ఇటు ప్రత్యామ్నాయ పంటల్లో కూడా రైతు కష్టనష్టాలను ఎదుర్కోనున్నారు. మరో 15 రోజుల్లోనైనా వర్షాలు కురిస్తే ఆలస్యం గానైనా ఖరీఫ్ పంటలు సాగు చేసుకునేందుకు వేసిన పంటలు చేతికొచ్చేందుకు అవకాశం వుంటుంది. లేదంటే జిల్లాలో అన్నదాన పరిస్థితి అగమ్యగోచరమే.

గింజలు భూమిలో పోసి ఆకాశం వైపు చూస్తున్నాం

- చంద్రమౌళి, దిన్నెపల్లె రైతు, గురిగింజకుంట, సంబేపల్లె.



ఆయన పేరు చంద్రమౌళి. ఊరు గురిగింజకుంట గ్రామం దిన్నెపల్లె, 20 సేర్లు ఇంట్లో వేరుశగన గింజలు భూమిలో పోశారు. మొలకెత్తి భూమిపైకి వచ్చాయి. చుక్క చినుకు పడలేదు. నాలుగు ఎకరాల వేరుశనగ సాగు చేశారు. 120 సేర్లు వేరుశనగ పప్పు వేశారు. 6 బస్తాలు కాయలు తెచ్చినట్లు తెలిపారు. ఒక్కొక్క బస్తా రూ.2,200తో కొనుగోలు చేశారు. నాలుగు ఎకరాల పొలం దుక్కికి ట్రాక్టర్‌కు గంటకు రూ.550 రెండుసార్లు దుక్కికి రూ.2 వేలు ఖర్చు పెట్టారు. ఎంతో ఆశగా పంట సాగుచేశారు. తీరా వర్షం పడలేదు. పంట ఎండుముఖం పడుతోంది. దిక్కుతోచక దిక్కులు చూస్తున్నట్లు రైతు తెలిపారు.

విద్యుత్తు పంపిణీలో విప్లవాత్మకమైన మార్పులు

● ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ హెచ్‌వై దొర



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న హెచ్‌వై దొర

తిరుపతి(పద్మావతినగర్)

ఏపీఎస్పీడీసీఎల్‌లో వినియోగదారుల కోసం విప్లవాత్మకమైన మార్పులు ప్రవేశ పెట్టామని ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ హెచ్‌వై దొర పేర్కొన్నారు. విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్)కు సంబంధించి తిరుపతి ఏపీఎస్పీడీసీఎల్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన కోర్టు హాలును గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోని కృష్ణ, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల్లోని విద్యుత్తు వినియోగదారులకు విద్యుత్తు పంపిణీ వ్యవస్థలో ఎదురయ్యే సేవాలోపాలను సత్వరం పరిష్కరించేందుకు సీజీఆర్ఎఫ్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. చిత్తూరు జిల్లాలోని రెస్కో కుప్పం కూడా ఈ ఫోరం పరిధిలోకి చేర్చామన్నారు. వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు సీజీఆర్ఎఫ్‌లో అనుభవజ్ఞులైన నలుగురు అధికారులను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జిల్లా విశ్రాంత న్యాయమూర్తి జగదీష్ చంద్రరావు సీజీఆర్ఎఫ్ ఛైర్‌పర్సన్‌గా నియమితులయ్యారని, శ్రీనివాసులురెడ్డి ఫైనాన్స్ మెంబర్‌గా, డి.సుబ్బారావు టెక్నికల్ మెంబర్‌గా, కన్స్యూమర్ అఫైర్స్ మెంబర్‌గా డాక్టర్ ఆర్.సురేంద్రకుమార్ ఉన్నారన్నారు.

● నిర్ణీత వ్యవధిలో పరిష్కరించాలి

విద్యుత్తు సంస్థ వినియోగదారులకు అందించాల్సిన సేవలపై ప్రతి సేవకు నిర్ణీత కాలపరిమితి ఉందన్నారు. విద్యుత్తు నియంత్రణ మండలి నియమావళి ప్రకారం సకాలంలో వినియోగదారులకు న్యాయం చేయాల్సి ఉందన్నారు. సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వినియోగదారులు తమ సమస్యలను ఫోరం దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాజపత్రం ఏపీఈఆర్‌సీని అనుసరించి నిర్ధిష్ట సేవలైన 11 సేవలను సీజీఆర్ఎఫ్ ద్వారా పరిష్కరించుకోవచ్చని సూచించారు.

● 81 శాతం వినియోగదారులకే అనుకూలం

సీజీఆర్ఎఫ్ ద్వారా ఇప్పటివరకు పరిష్కరించిన కేసుల్లో 81 శాతం వినియోగదారులకే అనుకూలంగా తీర్పు వచ్చిందని చెప్పారు. కేవలం 19 శాతం మాత్రమే ఎస్పీడీసీఎల్‌కు అనుకూలంగా తీర్పులున్నాయని చెప్పారు.

● డిజిటల్ పే

డిజిటల్ విధానంలో రుసుములు చెల్లించే విధానాన్ని వినియోగదారులు అందిపుచ్చుకోవాలని కోరారు. ఏపీఎస్పీడీసీఎల్ రూ.1.10 కోట్లు చెల్లింపులు అందుకుంటోందని, అయితే వీటిలో కేవలం 15 శాతం మాత్రమే డిజిటల్ పే ద్వారా వస్తున్నాయని చెప్పారు. క్యూలలో నిలబడి సమయాన్ని వృధా చేసుకోకుండా ఆన్‌లైన్ పేమెంట్, ఎస్పీడీసీఎల్, బీమ్, ఐబీపీఎస్ ఆప్‌లను కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని వివరించారు. ఇండస్ట్రియల్ కనెక్షన్లను ఇచ్చే విధానాన్ని సులభతరం చేశామని, కేవలం ఆధార్, యాజమాన్య హక్కుల సంబంధించిన పత్రాలను అందచేస్తే చాలని వెల్లడించారు.

● విద్యుత్తు ప్రమాదాలకు నష్టపరిహారం

విద్యుదుత్పాదన, పంపిణీ, విద్యుత్తు వాడకంలో నిర్వహణస్థాయి లోపం వల్ల విద్యుత్తు ప్రమాదానికి గురయ్యే మనుషులకు, జంతువులకు, ఆస్తికి ఇచ్చే పరిహారాన్ని పెంపొందించామని చెప్పారు. మనిషి ప్రాణనష్టానికి, పూర్తి అంగవైకల్యానికి రూ.5 లక్షలు, శాశ్వత, పాక్షిక అంగవైకల్యానికి రూ.లక్ష నుంచి రూ.5 లక్షలు, తీవ్రమైన గాయానికి రూ.లక్ష, సాధారణ గాయానికి గరిష్ఠంగా రూ.25 వేలు ఇవ్వనున్నట్లు చెప్పారు. జంతువు ప్రాణనష్టం జరిగితే గరిష్ఠంగా రూ.లక్ష వరకు నష్టపరిహారం చెల్లిస్తామని, ఇందుకోసం సీఎండీని సంప్రదించాలని సూచించారు.



ఫాతిమా విద్యార్థుల భవితవ్యం ప్రశ్నార్థకం!

● చేతులెత్తేసిన రాష్ట్ర ప్రభుత్వం ● ఆందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు

కడప, వినాయకనగర్ : కడప నగరంలోని ఫాతిమా వైద్య కళాశాల అంటేనే శంకర్‌దాదా ఎంబీబీఎస్ సినిమా గుర్తుకు వస్తుంది. ఎందుకంటే కళాశాలలో ఎలాంటి మౌలిక సదుపాయాలు, ఫ్యాకల్టీ లేకుండానే వైద్య కళాశాల నడుస్తోంది. దీనికి తోడు కళాశాల యాజమాన్యం మోసం చేయడంతో 2015-16 విద్యాసంవత్సరంలో అడ్మిషన్లు పొందిన విద్యార్థుల భవిష్యతX నేడు ప్రశ్నార్థకంగా మారింది. 2015-16 విద్యాసంవత్సరానికి మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కళాశాలను సందర్శించి సరైన మౌలిక సదుపాయాలు లేవంటూ ఆ ఏడాది అడ్మిషన్లు చేసుకునేందుకు అనుమతి నిరాకరించింది. అయితే యాజమాన్యం తమకు వంద మంది విద్యార్థులకు అడ్మిషన్లు చేసుకునేందుకు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనుమతి ఇచ్చిందని విద్యార్థుల తల్లిదండ్రులకు అబద్ధం చెప్పి ఒక్కొక్కరి నుంచి రూ.30 లక్షల నుంచి 80 లక్షల వరకు వసూలు చేసి మొదటి సంవత్సరం అడ్మిషన్లు చేసుకుంది. విద్యా సంవత్సరం ముగిసి పరీక్షలు రాసే సమయంలో విజయవాడలోని వైద్య యూనివర్శిటీ విద్యార్థులకు పరీక్షలు రాసేందుకు



అనుమతి ఇవ్వలేదు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. లక్షలాది రూపాయలు చెల్లించి కూడా తమ పిల్లలకు ఎందుకు పరీక్షలు రాయడం లేదని ఆరా తీయగా యాజమాన్యం మోసం బయటపడింది. అప్పటి నుంచి వంద మంది విద్యార్థులు పోరాటాలు చేస్తూనే వస్తున్నారు. అయినా న్యాయం జరగలేదు. ఇటీవల విద్యార్థుల తల్లిదండ్రులు విజయవాడలో వైద్య యూనివర్శిటీ వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలిసి తమ సమస్యలను ఏకరువు పెట్టగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అయితే వైద్య విద్యకు సంబంధించి అన్ని పథకాలు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చేతిలో ఉండడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, వైద్యఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాసరావులు కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి నడ్డా, ఎంసీఐ అధికారులతో సంప్రదించి విద్యార్థులకు న్యాయం చేయమని కోరినప్పటికీ వారు కూడా సహాయం చేయలేకపోయారు. దీంతో ఫాతిమా కళాశాల సమస్యను పరిష్కరించలేమంటూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం చేతులెత్తేసింది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఫాతిమా కళాశాలకు చెందిన వందమంది విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రయత్నించిన సీఎం చంద్రబాబు, మంత్రి కామినేని శ్రీనివాసరావుకు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్పష్టంగా తాము ఎలాంటి సహాయం చేయలేమని తేల్చడంతో రాష్ట్ర ప్రభుత్వం చేతులు ఎత్తేయాల్సి వచ్చింది. 2015-16 విద్యా సంవత్సరం అడ్మిషన్లు పొందిన యువ డాక్టర్ల కల కలగానే మిగిలిపోయింది. కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలను కళాశాలలో చేర్పించే సమయంలో ఆ కళాశాలకు అనుమతి వుందా ? ఎంసీఐ అనుమతి లభించిందా ? ఇటువంటి విషయాలు బాగా తెలుసుకొని పిల్లలను చేర్పించాల్సి వుంది. తల్లిదండ్రులు గుడ్డిగా నమ్మి లక్షలు వెచ్చించి తమ పిల్లల భవిష్యతX నాశనం చేసిన తల్లిదండ్రులుగా చివరకు మిగిలారు. కాబట్టి తల్లిదండ్రులు ఎప్పుడు కూడా పిల్లలను వివిధ కళాశాలల్లో చేర్పించేటప్పుడు ఆ కళాశాల చరిత్ర తెలుసుకొని చేర్పించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

విద్యార్థులు నష్టపోకుండా చూడండి

● సీఎంను కోరిన వాసు ● నడ్డాతో మాట్లాడిన సీఎం

కడప, ఆంధ్రజ్యోతి : ఫాతిమా విద్యార్థులు నష్టపోకుండా చూడాలని, యాజమాన్యం చేసిన తప్పిదానికి విద్యార్థులు నష్టపోవడం తల్లిదండ్రులకు ఆందోళన కలిగిస్తోంది. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లారు. శ్రీనివాసరెడ్డితో పాటు జిల్లా ఇనXచార్జి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహనX రెడ్డి కూడా ముఖ్యమంత్రితో ఈ అంశాన్ని చర్చించారు. దీంతో ముఖ్యమంత్రి కలుగజేసుకుంటూ వారికి చేతనైన మేరకు న్యాయం చేద్దామని పేర్కొన్నట్లు సమాచారం. ఎన్టీఆర్ వైద్య యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్‌ను, వైద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలతో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించినట్లు తెలిసింది. అంతేకాదు ఫోనX ద్వారా కేంద్ర వైద్య శాఖ మంత్రి నడ్డాతో కూడా ముఖ్యమంత్రి మాట్లాడి ఫాతిమా విద్యార్థులు నష్టపోకుండా చూడాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున వారికి అవసరమైన సహకారం అందిస్తామని, మీరు కూడా వీరికి న్యాయం జరిగేందుకు చూడాలని కోరినట్లు సమాచారం. క్యాబినెట్‌లో ఈ అంశాన్ని చర్చించేందుకు అవకాశం రాలేదు. దీంతో ఓ సమావేశం ఏర్పాటు చేయమని కోరినట్లు తెలిసింది.

ఆర్టీసీ వర్క్‌షాపులో ఎనX ఎంయూ ఖాళీ

17 మంది ఎన్ఎంయూ నాయకులు ఎంప్లాయీస్ యూనియన్‌లో చేరిక

కడప, మారుతీనగర్ : ఏపీఎస్ఆర్టీసీ కడప జోనల్ వర్క్షాపులో విధులు నిర్వహించే నేషనల్ మజ్దూర్ యూనియనX కు చెందిన 17 మంది కార్మికులు గురువారం వర్క్షాపు రీజనల్ కార్యదర్శి డి.సాదక్‌అలీ, రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, రీజనల్ కార్యదర్శి ఎస్.అంకిరెడ్డి ఆధ్వర్యంలో వివిధ విభాగాలలో పనిచేసే కార్మికులు ఎంప్లాయీస్ యూనియన్‌లో చేరారు. గత కొన్ని సంవత్సరాలుగా నేషనల్ మజ్దూర్ యూనియనX లో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ ఆ నాయకత్వం పట్ల విసిగివేసారి ఈయూ ప్రధాన కార్యదర్శి పద్మాకర్ నాయకత్వం పట్ల విశ్వాసంతో చేరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్టీసీ ఈయూ డిప్యూటీ జనరల్ సెక్రటరీ నరసయ్య, జోనల్ ప్రెసిడెంట్ కె.కె.కుమార్ మాట్లాడారు. వర్క్షాపులో కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించడంలో ఎనX ఎంయూ నాయకులు విఫలం చెందారన్నారు. పైపెచ్చు వర్క్షాపులో స్థానిక మేనేజ్‌మెంట్ తొత్తులుగా వ్యవహరిస్తూ కార్మికులపై లేనిపోని అబద్దాలు చెబుతూ పబ్బం గడుపుకోవడం విచారకరమన్నారు. దీంతో ఎనX ఎంయూకు చెందిన ఎస్.అంకిరెడ్డి, కెపీవీఎస్ రెడ్డి, వివి.సుబ్బారెడ్డి, కె.జయసింహరాజు (కె.జె.ఎస్.రాజు), కె.రవిక్రిష్ణ, ఎహెచX ఏ.ఖానX , ఎం.నాగరాజు, ఎఎస్ఎస్ కుమార్, ఎనX ఎం చంద్ర, ఎస్ఎండీ యూసుఫ్, బి.శ్రీనివాసులుశెట్టి, జెసీకె స్వామి, ఎంపీ రెడ్డి, ఎం.విజయ్‌కుమార్, ఎస్ఎస్ జయాకర్, వి.యల్లాస్వామి తదితరులు ఈయూలో చేరారు. కార్యక్రమంలో వర్క్షాపు స్టోర్స్ విభాగం ఈయూ నాయకులు ఎంపీరెడ్డి, టీఆర్ఎస్ కార్యదర్శి పుల్లయ్యతో పాటు వర్క్షాపు కార్యదర్శి నారాయణ, స్టోర్స్ కార్యదర్శి పుల్లన్న పాల్గొన్నారు. వీరి చేరికతో వర్క్షాపులో ఎనX ఎంయూ కార్మికులు నలుగురు మినహా మిగతా కార్మికులంతా ఈయూ గూటికి చేరారు. అనంతరం వారు సంఘీభావం తెలిపారు.



ఎంప్లాయీస్ యూనియన్‌లో చేరిన ఎన్ఎంయూ నాయకులు

కడప డిపోలో ఈయు హంగామా

కార్మిక పరిషతX యూనియనX నుంచి వైఎం కుమార్, రాము, పీసీ శేఖర్, భాస్కర్ (శ్రామిక్)లు గురువారం ఈయూ కడప డిపో కార్యదర్శి ఏఆర్ మూర్తి ఆధ్వర్యంలో ఈయూ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో డిపో వద్ద ఈయూ నాయకులు, బాణాసంచా పేల్చి హంగామా చేశారు. కార్యక్రమంలో ఈయూ నాయకులు, కె.కె.కుమార్, వర్క్షాపు రీజనల్ కార్యదర్శి సాదక్‌వల్లితో పాటు పలువురు పాల్గొన్నారు.

పిట్ట కొంచెం.. గూడు ఘనం...



గువ్వ పిట్ట.. గువ్వ పిట్ట..
గూటిలోని బుల్లి పిట్ట...



ఈత చెట్టు ఈనిందా.. అన్నట్టు చెట్టు నిండా పిచ్చుక గూళ్లు



వావ్.. బ్యూటిఫుల్.. రంగు రంగుల పిచ్చుకలు.. మానవునికి పిచ్చుక పర్యావరణ మిత్రుడని చెప్పవచ్చు. పిచ్చుక రూపం చూస్తే గుప్పెడంత.. ఆలోచనేమో గంపెడంత.. ఎక్కడి నుంచో పుల్లాపరక ఏరుకు వచ్చి తమ గూళ్లను ఎలా నిర్మించుకుంటాయో చూడండి. లోపల గుడ్లకు, పిల్లలకు ఎండా వానల నుంచి రక్షణగా, గాలి వెలుతురు ప్రసరించే విధంగా గుండ్రంగా వాకిలి .. అబ్బురమనిపించే ఈ పిచ్చుక గూళ్లు ఎవరైనా రెప్పవాల్చకుండా చూడాల్సిందే.. సెల్‌ఫోన్ల రాకతో పిచ్చుకల కిచకిచ రావాలు తగ్గాయని చెప్పవచ్చు. అంతరించి పోతున్నాయనడంతో సందేహం లేదు. కడప శివారు ప్రాంతంలోని మాచనూరు పెన్నాతీరంలో కనువిందు చేసిన రంగు రంగుల పిచ్చుకలు, అవి నిర్మించుకున్న గూళ్లు కెమెరాలో బంధించి మీ ముందు ఉంచుతున్నాం.

ఫొటోలు: మౌలాన, ఆంధ్రజ్యోతి, కడప







అలికిడి.. వినికిడికి పిచ్చుకల విన్యాసం.. పర్యావరణ ప్రేమికులకు ఆహ్లాదం

ఖరీఫ్ కథ కంచికి..



గోపవరంలో వాడుదశకు చేరుకున్న పత్తిపంట

కరుణించని వరుణుడు.. ఆవిరైపోతున్న ఆరుతడి పంటలు

బద్వేలు

వ్యవసాయ జూదంలో రైతుకు నిత్యం ఆటుపోట్లు ఎదురవుతున్నాయి. ఆరుగాలం కష్టించే అన్నదాతలకు కన్నీరే మిగులుతున్నాయి. వర్షాభావంతో బావులు, నీటికుంటలు ఎండిపోతున్నాయి. భూగర్భజలాలపై ఆధారపడి పంటలు సాగుచేసిన రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ఖరీఫ్ సీజన్ లో వర్షాలు ముఖం చాటేయడంతో చెరువులు, కుంటల్లో నీరులేక వెలవెలబోతున్నాయి. బోరుబావుల్లో నీరు ఎండిపోయి పైరు ఎండుదశకు చేరుకుంటున్నాయి. ఫలితంగా రైతులు అప్పులఊబిలోకి కూరుకుపోతున్నారు. బద్వేలు నియోజకవర్గంలో అదును దాటిపోయినా వరుణుడు కరుణించకపోవడంతో వేలాది ఎకరాల్లో సాగులో ఉన్న సజ్జపైరు, పత్తి, వరిపైరులు ఎండిపోతున్నాయి. దీంతో అన్నదాతల్లో ఆందోళన మొదలైంది. దాదాపు ఖరీఫ్‌కథ కంచికి చేరడంతో రైతులు సాగుచేసిన పంట తమకళ్లముందే ఎండిపోతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గత మూడేళ్లుగా తీవ్రవర్షాభావ పరిస్థితులతో కరువు ఈ ప్రాంత రైతులను వెంటాడుతుంది. ఖరీఫ్ ఆరంభం దశలో వర్షాలు కురవడంతో రైతులు ఆనందపడ్డారు. శాస్త్రజ్ఞులు కూడా ఈసారి వర్షాలు కురుస్తాయని ప్రకటనలు ఇవ్వడంతో రైతులు గంపెడు ఆశలు పెట్టుకున్నారు. అప్పో, సప్పోచేసి పంటలు సాగు చేశారు. అయితే వరుణుడు ముఖం చాటేయడంతో సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయి. భూగర్భజలాలు అడుగంటిపోవడంతో విద్యుత్తు మోటార్లు కూడా నీరు అందడం లేదు. దీంతో అన్నదాతలు వర్షం కోసం ఆశగా ఆకాశంవైపు ఎదురు చూస్తున్నారు. రబీలో తీవ్రస్థాయిలో నష్టపోయిన రైతులు, ఖరీఫ్‌లోనైనా గట్టెక్కుదామనుకుంటే ఖరీఫ్‌కూడా రైతులకు నష్టాలను తెచ్చిపెట్టింది. చెరువుల్లో, కుంటల్లో, బావుల్లో చుక్కనీరులేక వెలవెలబోతున్నాయి.



మార్కాపురంలో వాడుదశకు చేరుకున్న సజ్జపంట



అమ్మ పూజకు సామగ్రి తీసుకెళుతున్న మోడ్రన్ మహాలక్ష్ములు





పట్టు చీరలు, పసుపుపారాణి పదనిసలు ఒకవైపు... యువతుల లంగా ఓణీల అందాలు మరోవైపు.. పసుపు రాసిన గుమ్మాలకు అటూ ఇటూ ఊగుతున్న మామిడి తోరణాలు ముత్తయిదువులను ఆహ్వానిస్తుంటాయి. మహాలక్ష్మిని స్వాగతించే ముంగిట ముత్యాల ముగ్గులు.. అగరొత్తుల సువాసలు.. లయబద్ధంగా మహిళల గాజుల సవ్వడి.. ఇస్తినమ్మ వాయనం.. పుచ్చుకుంటినమ్మ వాయనం అంటూ ముత్తయిదువుల హడావిడితో దాదాపు ప్రతి గృహం శ్రావణ శుక్రవార శుభవేళ ఆధ్యాత్మిక సందడే సందడి.

చంద్ర కళాధరి, శ్రీహరి హృదయరాణి
జాబిల్లినే జడబిల్లగా చేసుకుని
నక్షత్రాలను కురులలో విరులుగా మార్చుకుని
సూర్యబింబిన్నే నుదట సింధూరంలా దిద్దుకుని
కటిక చీకటిని కంటికి కాటుకగా పెట్టుకుని
వచ్చెను సిరులతల్లి..
భక్తులకు పచ్చని బతుకులు
ప్రసాదించగా
ఇవ్వండి హారతులు..
కోరండి వరాలు...
వేడండి శరణు ..

సిరులతల్లి.. వరాల కల్పవల్లీ...

కడప, మారుతీనగర్

నేడు శ్రావణ శుక్రవారం.. వరలక్ష్మీ వ్రతం



ఇస్తినమ్మ వాయనం.. పుచ్చుకుంటి వాయనం అంటూ..

మహిళలకు ప్రీతికరం శ్రావణమాసం. నోములు, పూజలతో మహిళలు తీరిక లేకుండా మంగళకరంగా ఉంటారు. కొత్తగా వివాహం అయిన యువతులు శ్రావణమాస మంగళ వారాల్లో మంగళగౌరీ వ్రతం చేసుకుంటే.. వరలక్ష్మీ వ్రతం శ్రావణ పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం జరుపుకుంటారు. శ్రావణమాసం వచ్చిందంటే చాలు పట్టు చీరలు రెపరెపలు, గాజులు గలగలలు, వాయనాలు, కాళ్ళనిండా పసుపు రాసుకుని ముఖాన బొట్టుపెట్టుకుని ఇస్తినమ్మ వాయనం- పుచ్చుకోవమ్మ గౌరీదేవి అంటూ సంతోషకరంగా చేసే వ్రతమే వరలక్ష్మీ వ్రతం. దక్షిణాదిన వరలక్ష్మీ వ్రతాన్ని ఒక్కొక్కరు ఒక్కో విధంగా జరుపుకోవడం ఆనవాయితీ. శుక్రవారం శుభదినాన వేకువ జామునే ఇంటిని శుభ్రం చేసుకుని గుమ్మాలకు పచ్చని తోరణాలుకట్టి వర లక్ష్మీ వ్రతానికి ఉపక్రమిస్తారు. వ్రతం చేసే ప్రదేశంలో నేలపై పిండితో పద్మాన్ని వేసి కలశానికి పసుపు, కుంకుమ గంధం పూసి కుంకుమ బొట్టుపెట్టి తదుపరి కలశాన్ని నీటితో నింపి అందులో మామిడి ఆకులు, అక్షితలు వేసి పైన కొబ్బరి కాయ ఉంచి పద్మంలో కొత్త రవిక దుస్తులను పరచి అందు లో బియ్యం పోసి ఆపై కలశాన్ని ఉంచుతారు. మరికొంత మంది కొబ్బరికాయకు పసుపురాసి వరలక్ష్మీదేవి ప్రతిమను తయారుచేస్తారు. కొందరు కొబ్బరి కాయకు పిండి లేదా బంగారపు అమ్మవారి ముఖాన్ని అమర్చి పూజ చేస్తారు. పూజా విధానంలో తొలుత వినాయకుడి పూజచేసి అనంతరం వరలక్ష్మీ దేవిని పూజించి తొమ్మిదిరకాల పిండి వంటలతో మహా నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పిస్తారు. అనంతరం ముత్తయిదువులకు తాంబూలాలు సమర్పించి దీవెనలను అందుకుంటారు. వ్రత కథను చెప్పుకుని అక్షితలు వేసుకుని తమకు అష్టఐశ్వర్యాలను కలగాలని మహాలక్ష్మీ తల్లిని వేడుకుంటారు.



పూల ధరలు భగభగ

వరలక్ష్మీ వ్రతం ఎఫెక్ట్

ఆంధ్రజ్యోతి, కడప సిటీ

శ్రావణమాసం. అందులో వరలక్ష్మీవ్రతం. ఇంకేముంది ఒక్కసారిగా పూలధరలు భగభగమండుతున్నాయి. కిలోపై పదో, పదిహేనో పెరగలేదు. ఏకంగా రూ.వందకు పైగానే పెరిగింది. దీంతో వరలక్ష్మీవ్రతం భక్తిశ్రద్ధలతో చేసుకుందామనుకున్న మహిళలకు పూలధరలు భారంగా మారాయి. శుక్రవారం మహిళలు పవిత్రంగా భావించే వరలక్ష్మీ వ్రతం. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. ముఖ్యంగా పూలు, పండ్ల ధరలు ఇటీవల కాలంలో ఎన్నడూ లేనివిధంగా పెరిగిపోయాయి. గురువారం నగరంలో పూల అంగళ్ల వద్ద మహిళలు పెద్దసంఖ్యలో కొనుగోలు చేస్తూ కనిపించారు. మూడు రోజుల క్రితం మల్లెపూలు కిలో రూ.120లు వుండగా గురువారం నాటికి రూ.300లు, జాజిపూలు రూ.140 నుంచి 350, బంతిపూలు రూ.60 నుంచి 100, రోజాపూలు రూ.70 నుంచి 240లు, కనకాంబరాలు రూ.300 నుంచి 700లు, తామరపువ్వు ఒక్కోపువ్వు రూ.5ల నుంచి రూ.40కి చేరుకుంది. వరలక్ష్మీవ్రతంలో మొగలిపువ్వు, తామరపువ్వుతో పూజలు చేస్తే మంచిదని మహిళల నమ్మకం. రూ.20ల మొగలిపువ్వు రూ.150లకు చేరుకుంది. రోజాపూలు కర్నాటకలోని చిక్‌బళ్లాపూర్ నుంచి వచ్చేవి. అయితే వరలక్ష్మీవ్రతాన్ని పసిగట్టిన వ్యాపారులు మూడు రోజుల నుంచి ధరలను పెంచేశారు. దీంతో భక్తులకు పూలు కొనాలంటే చుక్కలు కనిపిస్తాయి. ఆపిల్ పండ్లు కిలో రూ. 200లు విక్రయిస్తున్నారు. వరలక్ష్మీవ్రతం కారణంగా వ్యాపారులు ఇష్టారాజ్యంగా ధరలు పెంచేశారు.

తొండం దేవర..

తొలిపూజల దేవుడా...

- ఎర్రగుంట్లలో చవితి వినాయక విగ్రహాలు సిద్ధం
- ధరలు పెరిగాయి.. నష్టాలు వస్తున్నాయి విగ్రహాల వ్యాపారులు
- గణపయ్యకు తప్పని జీఎస్టీ దెబ్బ

ఎర్రగుంట్ల

రాబోయే వినాయకచవితికి ఊరూవాడా విగ్రహాలు ఏర్పాటుకు సిద్ధమవుతున్నాయి. తయారీదారులు ఇప్పటికే విగ్రహాలను సిద్ధం చేశారు. ఇతర చోట్లనుంచి విగ్రహాలను ఇక్కడికి తెప్పించి రంగులు వేసి సర్వం సిద్ధం చేశారు. దీంతో ఎర్రగుంట్లతో పాటు చుట్టపక్కల గ్రామాల నుంచి వినియోగదారులు వచ్చి బేరాలాడుతున్నారు. కొందరు ఇప్పటికే అడ్వాన్సులు ఇచ్చి నచ్చిన విగ్రహాలను బుక్‌చేసుకున్నారు. కొందరు రేట్లు కుదరక వెనక్కి వెళుతున్నారు.

● గుంతకల్ నుంచి అధికంగా విగ్రహాలను ఎర్రగుంట్లకు తీసుకువచ్చారు. విగ్రహాలు బారీగా ఉండటంతో ఒక్కో విగ్రహానికి ఒక వాహనం అవసరమని, దీనివల్ల రవాణా చార్జీలు పెరిగి విగ్రహాల ధరలు భారీగా పెరిగాయి.

● జీఎస్టీ ఎఫెక్ట్ తప్పనిసరి..

వినాయక విగ్రహాలకు కేంద్ర ప్రభుత్వం విధించిన జీఎస్టీ ఎఫెక్ట్ పడుతోంది. అసలే గిట్టుబాటు ధరల్లేక ఇబ్బందిపడుతుంటే జీఎస్టీ మూలిగేనక్కపై తాటికాయ పడినట్లయిందని వ్యాపారులు వాపోతున్నారు. ఈసారికూడా కొత్త విగ్రహాలు తయారు చేశారు. ముఖ్యంగా రాజస్థాన్ నుంచి వచ్చిన పెయింటర్స్ రంగులు వేసిన విగ్రహాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి.

● సుమారు వేయి విగ్రహాలు అమ్మకానికి సిద్ధం

ఎర్రగుంట్లలో సుమారు వేయి భారీ, మీడియం, చిన్న విగ్రహాలు అమ్మకానికి సిద్ధంగా ఉన్నట్టు చెబుతున్నారు. వీటిని గుంతకల్, కర్నాటక నుంచి కొనుగోలు చేసి రాజస్థాన్‌నుంచి వచ్చిన పేయింటర్స్ ఇక్కడే రంగులు వేశారు.



అమ్మకానికి సిద్ధంగా వినాయక విగ్రహాలు

● వ్యాపారాలు తక్కువే - సుబ్బరాయుడు

వ్యాపారాలు రానురాను తగ్గుతున్నాయి. వర్షాల్లేవు. కరువు ప్రభావం వ్యాపారంపై చూపుతోంది. గత సంవత్సరం 220 విగ్రహాలు తీసుకురాగా ఈసారి కేవలం 150 విగ్రహాలు మాత్రమే అమ్మకానికి తెచ్చాము. పోటీ పెరిగి దరలు పెరిగాయి. అయితే వినియోగదారులు తక్కువకు అడుగుతున్నారు. దీంతో గత సంవత్సరం లాభాలు రాలేదు. పోనుపోను విగ్రహాల వ్యాపారం కష్టంగా మారుతోంది. బాడుగలు, రవాణా చార్జీలు, రంగులు, కూలీలు, ఇతర ఖర్చులు భారంగా మారాయి.





ఎర్రగుంట్ల మార్కెట్‌లో చవితి ఉత్సవాలలో పూజలందుకునేందుకు సిద్ధంగా రంగు రంగుల వినాయక విగ్రహాలు

What is Composite Cash Credit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **Legislative and regulatory changes made over the last 18 months had created an enabling and supportive operational environment for ARCs and for takeover of stressed assets by PE firms/special situation funds. In the abbreviation ARC, the letter A stands for what?**
a) Asset (ARC: Asset Reconstruction Company)
b) Art c) Aspect d) Atlas e) Actpr

2. **As per Foreign Exchange Regulations, NRIs may invest in which of the following, in of an Indian company under Foreign Direct Investment (FDI) Scheme, subject to the terms and conditions specified in Schedule 1?**
a) Company Shares
b) Compulsorily Convertible Preference Shares (CCPS)
c) Compulsorily Convertible Debentures (CCDs)
d) Warrants/ partly paid up shares
e) All the above

3. **The Social Security Scheme namely, AamAadmiBimaYojana (AABY) caters to unorganised sector persons under 48 various vocational groups. Who are such persons / workers?**
a) Beedi Workers b) Brick Kiln Workers,
c) Rickshaw Pullers d) Auto Drivers etc.
e) All the above

4. **What are the benefits available to all the RuPay ATM-cum-debit cardholders?**
a) All RuPay ATM-cum-debit cardholders are presently eligible for accidental death and permanent disability insurance cover.
b) RuPay Classic cardholders are eligible for cover of Rs.1 lakh, whereas RuPay Premium cardholders are eligible for cover of Rs.2 lakh.
c) Insurance premium is paid by the National Payments Corporation of India
d) All the above e) None of these

5. **Supervisory Colleges have been setup for which of the following Scheduled Commercial Banks which have sizeable international presence?**
a) State Bank of India, ICICI Bank Ltd.,
b) Bank of India, Bank of Baroda,
c) Axis Bank Ltd.
d) Punjab National Bank
e) All the above six banks

6. **With which bank Long Term Rural Credit Fund (LTRCF), was created with effect from 2014-15, in order to provide long term refinance to Cooperative banks and RRBs to meet the long term inve stment credit lending in agriculture, con tributed out of shortfall in achievement of Priority Sector Lending (PSL) targets by Scheduled Commercial Banks?**
a) NABARD b) NHB c) LIC
d) HDFC e) ICICI

7. **If any bank branch observes Monday as weekly off, that bank branch shall stay open on Monday, July 31, 2017, as it is the last date for payment of crop insurance premium. In order to facilitate collection of insurance premiums on crops. From whom crop insurance premiums are collected?**
a) Farmers b) Tailors c) Traitors
d) Tutors e) Cheaters

8. **The Monetary Policy Committee (MPC) scheduled to meet on August 1 and 2, 2017 for ________ the Monetary Policy Statement for 2017-18.**
a) Third Bi-monthly b) Fourth bi-monthly
c) Fifth bi-monthly d) Sixth bi-monthly
e) None of these

9. **'Bank charges' printed in the bank pass book, would give details about which of the following?**
a) Nature of the charges - fee/commission/fine/ penalty etc.
b) Reasons for the charges, in brief - e.g. return of cheque (number), commission/ fee on draft issued /remittance (draft number), cheque collection charge (number),
c) Charges for issuance of cheque book, SMS alerts, ATM fees, additional cash withdrawals, etc.
d) All the above e) None of these

10. **'Payment to third parties' printed in the bank pass book, should mention which of the following?**
a) Name of the payee
b) Mode - Transfer, clearing, inter-branch,

BANK PO/ CLERKS EXAM SPECIAL

RTGS/ NEFT, cash, cheque (number)
c) Name of the transferee bank, if the payment is made through clearing/inter-branch transaction/ RTGS/NEFT
d) All the above e) None of these

11. **When Reserve Bank of India (RBI) introduced the system of Primary Dealers (PDs) in the Government Securities (G-Sec) Market?**
a) 1935 b) 1995 c) 1949 d) 1980 e) 1969

12. **What are the objectives of the Primary Dealers (PD) system?**
a) To strengthen the infrastructure in G-Sec market
b) Development of underwriting and market making capabilities for G-Sec
c) Improve secondary market trading system
d) To make PDs an effective conduit for open market operations (OMO)
e) All the above

13. **At all times, at least how much of the paid-up share capital of the private sector banks shall be held by resident Indians?**
a) 49% b) 26 % c) 15% d) 25% e) 30%

14. **From all sources viz., Foreign Direct Investment, Foreign Institutional Investors, Non Resident Indians, foreign investment shall not exceed how much of paid-up capital of the private sector bank?**
a) 51% b) 74 % c) 26% d) 49% e) None

15. **Banks normally issue shares in which method?**
a) Public Issues [(i)Initial Public Offer (ii)Further Public Offer]
b) Private Placement (Preferential Issue / Qualified Institutional Placement)
c) Rights Issue d) Bonus Issues
e) All the above methods

16. **"A loan on which the interest rate is fixed for the entire tenor of the loan" is called as what?**
a) Fixed rate loan b) Bank rate loan
c) Repo rate loan
d) Reverse repo rate loan e) None of these

17. **What is "Floating rate loan"?**
a) A loan on which interest rate does not remain fixed during the tenor of the loan.
b) It is for a boat c) It is for a ship
d) It is for bus e) None of these

18. **What is "Term loan"?**
a) Loan for one day
b) A loan which is repayable after a specified term period
c) Loan for 6 days d) Loan for 10 days
e) None of these

19. **Interest shall be charged on all advances at which period?**
a) Monthly rests b) Half yearly c) Yearly
d) For 5 years e) None of these

20. **From which date all rupee loans sanctioned and credit limits renewed are priced with reference to the Marginal Cost of Funds based Lending Rate (MCLR) which will be the internal benchmark for such purposes?**
a) w.e.f. April 1, 2016 b) 1.1.2015
c) 2014 d) 2013 e) None of these

21. **The MCLR shall comprise, which of the following?**
a) Marginal cost of funds
b) Negative carry on account of CRR
c) Operating costs d) Tenor premium
e) All the above

22. **What is "Bulk Deposit"?**
a) It means Rupees one crore and above for Scheduled Commercial Banks other than Regional Rural banks
b) Rs. 50 lakhs c) Rs.25 lakhs
d) Rs.10 lakhs e) None of these

23. **What is "Composite Cash Credit?**
a) It is withdrawal
b) It means a type of loan product having a cash credit limit with a fully savings module designed to take care of farmer's interest
c) It is a mortgage d) It is a pledge
e) None of these

24. **What is "Current Account"?**
a) It means a form of non-interest bearing demand deposit where from withdrawals are allowed any number of times depending upon the balance in the account or up to a particular agreed amount. and shall also be deemed to include other deposit accounts which are neither Savings Deposit nor Term Deposit
b) Only for housewives
c) Only for agriculturist
d) Only for teachers e) None of these

25. **What is "Daily product"?**
a) Production of cotton
b) It means the interest applied on the end of day balance
c) Production of milk
d) Production of rice e) None of these

26. **What is "Demand deposit"?**
a) Cash withdrawal
b) It means a deposit received by the bank, which is withdrawable on demand
c) Money payment d) Fixed deposit
e) None of these

27. **What is "Notice deposit"?**
a) Notice period
b) It means term deposit for specific period but withdrawable on giving at least one complete banking day's notice
c) Keys deposit d) Gold deposit
e) None of these

28. **What is "Scheduled commercial Bank"?**
a) Banks other than co-operatives banks included in second schedule of Reserve Bank of India Act, 1934.
b) Banks mentioned in Constitution of India
c) World Bank d) ADB e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

1) a	5) e	9) d	14) b	19) a	24) a	
2) e	6) a	10) d	15) e	20) a	25) b	
3) e	7) a	11) b	16) a	21) e	26) b	
4) d	8) a	12) e	17) a	22) a	27) b	
		13) b	18) b	23) b	28) a	

ఉద్యోగాలు

మిథాని

హైదరాబాద్, కంచన్ బాగ్‌లోని మిశ్రధాతు నిగమ్ లిమిటెడ్(మిథాని) - మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్/ డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్/ సీనియర్ మేనేజర్(మెల్ట్ ఆపరేషన్స్) 1, సీనియర్ మేనేజర్/ మేనేజర్/ డిప్యూటీ మేనేజర్(మార్కెటింగ్ - రింగ్ ప్రొడక్ట్స్ 1, డై, టూల్ స్టాక్ 1), డిప్యూటీ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) 2, సీనియర్ మేనేజర్ (మార్కెటింగ్) 3
వయసు: 45 నుంచి 48 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అడిషనల్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) పోస్టులకు 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ + ఎంబిఏ లేదా స్పెషలైజేషన్ (మెటీరియల్స్ మేనేజ్‌మెంట్/ ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్/ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్/ సప్లయ్ చెయిన్ మేనేజ్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి. పదిహేడేళ్ల అనుభవం ఉండాలి. డిప్యూటీ జనరల్ మేనేజర్ పోస్టులకు డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు పదమూడేళ్ల అనుభవం ఉండాలి. మిగిలిన పోస్టులన్నింటికీ సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ + నిర్దేశించిన మేర అనుభవం ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.midhani.com

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎన్ పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 120
కర్ణాటకలోని ఖాళీలు: 80
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్ స్ట్రుమెంట్ మెకానిక్స్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
గుజరాత్‌లోని ఖాళీలు: 40
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 9, టర్నర్ 3, ఎలక్ట్రీషియన్ 9, ఇన్ స్ట్రుమెంట్ మెకానిక్ 2, పాసా 9, వెల్డర్ 2, మెషినిస్ట్ 3
అర్హత: పదోతరగతి/ పన్నెండో తరగతి ఉత్తీర్ణతతోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులు ముందుగా www.apprenticeship.gov.in వెబ్‌సైట్లో రిజిస్టర్ చేసుకోవాలి. ఆ తరవాత ఎన్ పిసిఐఎల్ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్ లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: గుజరాత్ పోస్టులకు ఆగస్టు 16, కర్ణాటక పోస్టులకు ఆగస్టు 24
కర్ణాటక చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kaiga Site, Via Karwar, Po- Kaiga, Uttara Kannada - 581400, Karnataka
గుజరాత్ చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kakrapar Gujarat Site, PO - Anumala, Via -Vyara Dt, Tapi - 394651, Gujarat
వెబ్‌సైట్: www.npcil.nic.in/Opportunities

ఎన్‌హెచ్‌డిసిఎల్

ఎన్‌హెచ్ డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్ ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 8 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

1. ఉప్పులో కరిగి ఉన్న మలినాలను తొలగించడానికి ఉపయోగపడేది?
ఎ) $CaCO_3$ బి) $NaOH$
సి) $Ca(OH)_2$ డి) $2nCO_3$

2. పరిశుద్ధమైన ఉప్పును పొందడానికి ఉప్పు ద్రావణంలోకి ఏ వాయువును పంపుతారు?
ఎ) Cl_2 బి) H_2 సి) HCl డి) N_2

3. బ్రైన్ ద్రావణం అంటే ....
ఎ) HCl ద్రావణం బి) క్లోరిన్ జలం
సి) బ్లీచింగ్ పౌడర్ డి) $Nacl$ జల ద్రావణం

4. దూది, కాగితం, సిల్కు మొదలైన వాటిని విరంజనం చేయడానికి ఉపయోగించేది?
ఎ) SO_2 బి) Cl_2 సి) $CaOCl_2$ డి) $COCl_2$

5. టియర్ గ్యాస్ రసాయన ఫార్ములా?
ఎ) $COCl_2$ బి) $CHCl_3$ సి) $CaOCl_2$ డి) Cl_3CCNO_2

6. పాస్‌జీన్ రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కార్బోనైల్ క్లోరైడ్
సి) కార్బన్ మోనాక్సైడ్ డి) ఏదీకాదు

7. తడిసిన రంగు పూలను క్లోరిన్ జాడీలో వేస్తే పూలు రంగును కోల్పోతాయి. దానికి కారణం? క్లోరిన్ ఏవిధంగా పనిచేస్తుంది?
ఎ) క్షయకరణి బి) విరంజనకారి
సి) ఉత్ప్రేరకం డి) ఏదీకాదు

8. ఆకుపచ్చ రంగు గల వాయువు?
ఎ) ఫ్లోరిన్ బి) క్లోరిన్ సి) బ్రోమిన్ డి) అయోడిన్

9. ఎముకల్లో ఉండేది?
ఎ) కాల్షియం పాస్ఫేట్ బి) కాల్షియం పాస్ఫైట్
సి) కాల్షియం హైడ్రాక్సైడ్
డి) కాల్షియం హైపో క్లోరేట్

10. పాస్ఫారికామ్లాన్ని దేనిలో కలిపి మట్టి పాత్రలో స్వేదనం చెందిస్తే పాస్ఫరస్ లభిస్తుంది?
ఎ) O_2 బి) C సి) H_2 డి) సల్ఫర్

11. పాస్ఫరస్ ఏ వాసనను కలిగి ఉంటుంది?
ఎ) కుళ్లిన కోడిగుడ్డు బి) ఘాటైన
సి) వెల్లుల్లి డి) అమ్మోనియం

12. ఆకాశంలో మెరుపులు ఏర్పడినప్పుడు వాతావరణంలో విడుదలయ్యే వాయువు?
ఎ) O_2 బి) CO_2 సి) N_2O డి) NO

13. గాలిలో నైట్రోజన్ భారశాతం, ఘన పరిమాణాత్మకత శాతాలు?
ఎ) 3/4, 4/5 బి) 1/5, 1/3
సి) 3/2, 4/3 డి) 1/2, 1/3

14. నైట్రోజన్ ఘనీభవన స్థానం?
ఎ) -210.5°C బి) -33°C
సి) 0°C డి) -330°C

15. జింక్, సల్ఫర్‌లను చీకటిలో నెమ్మదిగా వేడి చేసినప్పుడు ఏ రంగు మంట ఇస్తుంది?
ఎ) పసుపు బి) ఆరెంజ్
సి) ఆకుపచ్చ డి) బంగారు రంగు

16. సల్ఫర్ డై ఆక్సైడ్ గాలి కంటే ఎన్ని రెట్లు బరువైనది?
ఎ) 2 1/2 బి) 1 1/2 సి) 1 డి) 2

17. పెట్రోల్ హైడ్రోజనీకరణ ప్రక్రియను కనుగొన్న శాస్త్రవేత్త?
ఎ) హేబర్ బి) బెర్జిలియస్
సి) కావెండిష్ డి) డాల్టన్

18. ప్రయోగశాలలో సులువుగా ఆక్సిజన్ తయారు చేయడానికి వాడే రసాయనం?
ఎ) KCl బి) KNO_3 సి) $Kmno_4$ డి) $K_2Cr_2o_7$

19. సోడియం లోహాన్ని ఆక్సిజన్‌తో మండిస్తే ఏర్పడే జ్వాల వర్ణం?
ఎ) ఎరుపు బి) ఆకుపచ్చ సి) నీలం డి) బంగారం

20. జుట్టును విరంజనం చేయడానికి వాడే ద్రవం?
ఎ) $Kmno_4$ బి) H_2O సి) H_2O_2 డి) D_2O

21. ఉప్పునీటి ద్రావణాన్ని ఏమని అంటారు?
ఎ) బ్రైన్ ద్రావణం బి) కఠిన జలం
సి) భారజలం డి) ఏదీకాదు

22. నీటిని విద్యుత్ విశ్లేషణం చేస్తే వెలువడే ఆక్సిజన్, హైడ్రోజన్ వాయువుల ఘన పరిమాణాల నిష్పత్తి?
ఎ) 1:2 బి) 1:3 సి) 1:1 డి) 2:3

23. కాస్టిక్ సోడా అంటే?
ఎ) సోడియం కార్బోనేట్ బి) సోడియం బైకార్బోనేట్
సి) సోడియం హైడ్రాక్సైడ్ డి) సోడియం క్లోరైడ్

24. లెడ్ పెన్సిల్‌లో ఉండే నల్లని భాగం?
ఎ) లెడ్ బి) గ్రాఫైట్ సి) సీసం డి) జింక్

25. కింది వాటిలో ద్రవరూపంలో ఉండే లోహం?
ఎ) వెండి బి) బంగారం సి) ప్లాటినం డి) పాదరసం

26. కింది వాటిలో వాయువు కానిది?
ఎ) CO_2 బి) SO_2 సి) O_2 డి) Br_2

27. ఉప్పు, కర్పూరంల మిశ్రమాన్ని ఏ పద్ధతి ద్వారా వేరు చేస్తారు?
ఎ) బాష్పీభవనం బి) ద్రవీభవనం
సి) ఉత్పతనం డి) సంఘననం

28. ఘన పరిమాణాత్మకంగా గాలిలో ఎంత ఆక్సిజన్ ఉంటుంది?
ఎ) ఒకటో వంతు బి) రెండో వంతు
సి) ఐదో వంతు డి) నాలుగో వంతు

29. దుక్క ఇనుము లేదా పోత ఇనుములో కార్బన్ శాతం ఎంత?
ఎ) 3.4% బి) 2.0% సి) 8.0% డి) 1.2%

30. పోటాషియం లాటిన్ పేరు?
ఎ) నేట్రియం బి) కాలియం
సి) భాస్వరం డి) గంధకం

31. రుణ ధ్రువ కిరణాలను కనిపెట్టింది?
ఎ) జె.జె.థామ్సన్ బి) న్యూటన్
సి) జె.చాడ్విక్ డి) సోమర్‌ఫీల్డ్

32. అత్యధికంగా చొచ్చుకొని పోయే కిరణాలు?
ఎ) a - కిరణాలు బి) b - కిరణాలు
సి) g- కిరణాలు డి) ఏదీకాదు

33. ఆహార పదార్థాలను నిల్వ చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) ఎసిటికామ్లం బి) సిట్రికామ్లం
సి) బోరికామ్లం డి) బెంజొయికామ్లం

34. కింది వాటిలో అత్యంత చల్లబరిచిన పదార్థం?
ఎ) పాదరసం బి) ఐస్‌క్రీం సి) టెఫ్లాన్ డి) గ్లాస్

35. సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?
ఎ) సున్నపురాయి బి) కాల్షియం
సి) మెగ్నీషియం డి) అల్యూమినియం

36. మరకతం సాధారణ రంగు?
ఎ) పసుపుపచ్చ బి) ముదురు ఆకుపచ్చ
సి) ప్రష్యన్ నీలం డి) ఊదా రంగు

37. రేడియోథెరపీ పద్ధతిలో కోబాల్ట్-60 ఏ కిరణాలను విడుదల చేస్తుంది?
ఎ) a - కిరణాలు బి) b - కిరణాలు
సి) g- కిరణాలు డి) X - కిరణాలు

38. తెల్ల స్పిరిట్ రసాయన నామం?
ఎ) పెట్రోలియం హైడ్రోకార్బన్ల మిశ్రమం
బి) శుభ్రపరచిన ఈథనాల్
సి) సంపూర్ణ ఈథైల్ ఆల్కహాల్
డి) డినేచర్డ్ ఆల్కహాల్

39. భారతదేశంలో ఏ రాష్ట్రం నికోటిన్, పొగాకు కలిగి ఉన్న పదార్థాలను పూర్తిగా నిషేధించింది?
ఎ) హర్యానా బి) ఉత్తరప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్

40. చల్లని నీటితో తీవ్రంగా ప్రతి చర్య జరిపే లోహం ?
ఎ) కాల్షియం బి) సోడియం
సి) మెగ్నీషియం డి) పోటాషియం

41. మానవ మూత్రపిండాల్లోని రాళ్లలో కనిపించే ప్రధానమైన రసాయన సమ్మేళనం?
ఎ) యూరికామ్లం బి) కాల్షియం ఆక్సలేట్
సి) కాల్షియం ఆక్సైడ్ డి) కాల్షియం క్లోరైడ్

42. జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడుంది?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) హైదరాబాద్ డి) ఢిల్లీ

43. అంటుకోని వంటపాత్రలను దేనితో పూత పూస్తారు?
ఎ) సిలికాన్ బి) పి.వి.సి సి) గ్రాఫైట్ డి) టెఫ్లాన్

44. కింది వాటిలో సులభంగా లభించని లోహం?
ఎ) రేడియం బి) వెండి సి) స్ట్రానియం డి) పాదరసం

45. సున్నపు నీరు రసాయనిక పేరు?
ఎ) కాల్షియం సల్ఫేట్ బి) కాల్షియం హైడ్రాక్సైడ్
సి) కాల్షియం కార్బోనేట్ డి) కాల్షియం ఆక్సైడ్

46. వేసవి ద్రవం అని ఏ మూలకానికి పేరు?
ఎ) గాలియం బి) థాలియం
సి) రేడియం డి) పోలోనియం

47. పెట్రోల్‌కు ప్రతి విస్ఫోటనకారిగా కలిపే పదార్థం?
ఎ) కార్బన్ మోనాక్సైడ్ బి) టెట్రా ఈథైల్‌లెడ్
సి) ఆల్కహాల్ డి) ఏదీకాదు

48. ఎల్‌పిజి లీకేజిని గుర్తించడానికి కలిపే పదార్థం?
ఎ) మిథైల్ లెడ్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథైల్ మెర్కప్టాన్ డి) క్లోరాల్ హైడ్రేట్

49. కింది వాటిలో అత్యధిక కఠినమైన లోహం?
ఎ) టంగ్‌స్టన్ బి) వెండి సి) ఇత్తడి డి) ఉక్కు

సమాధానాలు

1) సి	8) బి	15) సి	24) బి	33) డి	42) సి
2) బి	9) ఎ	16) ఎ	25) డి	34) డి	43) డి
3) డి	10) బి	17) బి	26) డి	35) డి	44) ఎ
4) సి	11) సి	18) సి	27) సి	36) బి	45) బి
5) డి	12) డి	19) డి	28) సి	37) సి	46) ఎ
6) బి	13) ఎ	20) సి	29) ఎ	38) ఎ	47) బి
7) బి	14) ఎ	21) ఎ	30) బి	39) ఎ	48) సి
		22) సి	31) ఎ	40) బి	49) ఎ
		23) సి	32) సి	41) బి	

ఉద్యోగాలు

టిఎంఆర్‌బి

తమిళనాడు మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్- తాత్కాలిక ప్రాతిపదికన కింది విభాగాల్లో **అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 106**

విభాగం: హోమియోపతి **ఖాళీలు:** 4
అర్హత: ఆగస్టు 2 నాటికి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (ఎఫ్.ఎఫ్/ ఎంఎఫ్/ డిఎఫ్ - హోమియోపతి) లేదా వెస్ట్ బెంగాల్‌లోని ప్రముఖ సంస్థల నుంచి డిప్లొమా లేదా హైదరాబాద్‌లోని బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ వారి డిప్లొమా ఇన్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్ (హోమియోపతి) లేదా డిగ్రీ + డిప్లొమా లైసెన్స్ సర్టిఫికెట్ (ఆంధ్రా బోర్డ్ ఫర్ ఆయుర్వేద అండ్ హోమియోపతి, హైద్రాబాద్ తదితర సంస్థల నుంచి) లేదా డిప్లొమా(హోమియోపతి మెడిసిన్ అండ్ సర్జరీ) లేదా బిహెచ్ఎంఎస్/ ఎంబిఎస్ తదితర కోర్సులు పూర్తిచేసి ఉండాలి.

విభాగం: ఆయుర్వేద **ఖాళీలు:** 1
అర్హత: హెచ్‌పిఐఎం(ఆయుర్వేద)/జిసిఐఎం (ఆయుర్వేద) / ఎల్ఐఎం/ బిఎఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.

విభాగం: సిద్ధ **ఖాళీలు:** 101
అర్హత: (హెచ్‌పిఐఎం/ జిసిఐఎం/ ఎండి/ బిఐఎం/ ఎల్ఐఎం)(సిద్ధ) లేదా బిఎస్ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.

వయసు: 35 ఏళ్లలోపుండాలి
ఎంపిక: అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్ ద్వారా
అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్: అక్టోబరు 8న
పరీక్ష కేంద్రం: చెన్నై **పరీక్ష ఫీజు:** రూ.750
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
ఆఫ్‌లైన్ ఫీ పేమెంట్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24
వెబ్‌సైట్: www.mrb.tn.gov.in

మద్రాస్ ఫెర్టిలైజర్స్

మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ & డిప్లొమా అప్రెంటిస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 89

గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ అప్రెంటిసెస్‌లు
ఖాళీలు: 6
విభాగాలు - ఖాళీలు: కెమికల్ ఇంజనీరింగ్ 5, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ 1 **స్టయిపెండ్:** నెలకు రూ.10,000
అర్హత: బిఇ/ బిటెక్(కెమికల్/ ఎలక్ట్రికల్& ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.

టెక్నీషియన్(డిప్లొమా) అప్రెంటీసెస్ **ఖాళీలు:** 45
విభాగాలు - ఖాళీలు: కెమికల్ 13, మెకానికల్ 20, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ 5, సివిల్ 2, ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్ / ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఇంజనీరింగ్ 5
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా(కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ సివిల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఇంజనీరింగ్) పూర్తిచేసి ఉండాలి.

డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్ అప్రెంటిసెస్
ఖాళీలు: 18
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్

ట్రేడ్ అప్రెంటీస్‌లు **ఖాళీలు:** 20
ట్రేడ్స్ - ఖాళీలు: ఫిట్టర్ 6, టర్నర్ 1, వెల్డర్ 1, ఎలక్ట్రీషియన్ 4, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 4, రిఫ్రిజిరేటర్ & ఎసి మెకానిక్ 1, మెకానిక్ మోటార్ వెహికిల్ 1, మెకానికల్ డీజిల్ 1, డ్రాఫ్ట్స్‌మన్ మెకానిక్ 1
అర్హత: సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.8630 (డీజిల్ మెకానిక్ ట్రేడ్‌కు మొదటి ఏడాది రూ.7,666) **ట్రైనింగ్:** ఏడాది
అభ్యర్థులు తప్పనిసరిగా www.mhrdnats.gov.in వెబ్‌సైట్లో రిజిస్టరై ఉండాలి. డిగ్రీ/ డిప్లొమా పూర్తిచేసి మూడేళ్లు నిండకూడదు
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 9
దరఖాస్తు హార్డు కాపీ పంపాల్సిన చిరునామా:
The General Manager - P&A, Madras Fertilizers Limited, Post Bag No - 2, Manali, Chennai- 600068
వెబ్‌సైట్: www.madrasfert.nic.in

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: విఎల్ఎస్ఐ& ఎంబెడెడ్ హార్డ్‌వేర్ డిజైన్ , ఎలక్ట్రానిక్ సిస్టం డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్
కోర్సు వ్యవధి: 24 వారాలు
అర్హత: బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ
కోర్సు ప్రారంభం: ఆగస్టు 21
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

ఎన్ఎల్ఎస్ఐయు

బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ దూరవిద్యా విభాగం- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్), ఏడాది పీజీ డిప్లొమా(హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటెలెక్ట్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా / కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా & సైబర్ ఫోరెన్సిక్స్)
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nis.ac.in

నోటు పుస్తకాలు వితరణ

పుల్లంపేట : మండల పరిధిలోని కేతరాజుపల్లె ప్రాథమిక పాఠశాలలో విజయ సూపర్ మార్కెట్ ప్రొప్రైటర్ విజయ్ విద్యార్థులకు నోటుపుస్తకాలను వితరణ చేశారు. గురువారం 60 నోటుపుస్తకాలను ఎస్ఎంసీ వైస్ చైర్మన్ లక్ష్మీదేవి చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, ఉపాధ్యాయుడు యల్లారావు, అంగన్‌వాడీ కార్యకర్త సరోజనమ్మలు పాల్గొన్నారు.



వలసలు నివారించడమే ఉపాధి లక్ష్యం


ఉపాధి హామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పీరయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఉపాధి హామీ కౌన్సిల్‌సభ్యుడు పీరయ్య

సిద్దవటం : పేద ప్రజల వలసలను నివారించడమే ఉపాధి హామీ పథకం లక్ష్యమని ఆ పథక రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పీరయ్య పేర్కొన్నారు. సిద్దవటంలోని ఎంపీడీవో కార్యాలయ సభాభవనంలో గురువారం ఉపాధి హామీ పథకం పనులపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మాట్లాడుతూ వలసలను నివారించేందుకు స్థానికంగా ఉపాధి పనులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. కూలీలకు పనులు కల్పించడంలో మన దేశంలోని అన్ని రాష్ట్రాల కన్నా ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందన్నారు. జిల్లాలో 4వేల అంగన్‌వాడీ కేంద్రాల భవనాలకు 25లక్షల రూపాయలు, ఎన్టీఆర్ భవనాలకు, పాఠశాలల మైదానాలకు 70మినీ స్టేడియంలకు, శ్మశానాలకు ఉపాధి హామీ పథకం నిధులు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. రైతుల పొలాల్లో వానపాముల ఎరువుల తయారీ కేంద్రాలు తదితర పనులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కేటాయించిన లక్ష్యాలను సిబ్బంది సకాలంలో సాధించాలని సూచించారు. ఎవరైనా సిబ్బంది అక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఏపీడీ కృష్ణయ్య సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయసింహ, ఏపీవో భార్గవి, సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.

ఎంఆర్ టీకాతో తట్టు, రూబెల్లా దూరం



ఆదర్శపాఠశాలలో టీకా వేయించుకున్న విద్యార్థులతో డాక్టర్‌దేవేందర్‌రెడ్డి

పుల్లంపేట : విద్యార్థి దశలో ఎంఆర్ టీకా వేయడం వల్ల తట్టు, రూబెల్లా తదితర వ్యాధులు భవిష్యత్తులో రాకుండా దూరం చేయవచ్చని వైద్యాధికారి దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఆదర్శపాఠశాలలో 400మంది విద్యార్థులకుఎంఆర్ టీకాను వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ 9నెలల నుంచి 15సంవత్సరాల్లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా ఎంఆర్ టీకాను వేయించుకోవాలన్నారు. రెండు వ్యాధులకు కలిపి ప్రభుత్వం ఒకేటీకాను తీసుకువచ్చి చిన్నారులకు వేయిస్తోందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షిజోమైకెల్, వైద్యసిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేపు శనేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

రాజంపేట రూరల్ : రాజంపేట మండల పరిధిలోని పోలిచెరువు గట్టు సమీపంలో ఉన్న శ్రీ శనేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయని పూజారులు బల్లా వజ్రం, సుధీర్‌స్వామిలు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం తెల్లవారుజామున 4.35గంటలకు పంచామృతాభిషేకం, ఉదయం 6గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు తైలాభిషేకం, సాయంత్రం 7గంటలకే హోమాలు జరుగుతాయని తెలిపారు. శనిత్రయోదశి సందర్భంగా శనివారం ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రెండు మెట్రిక్ టన్నుల జింక్ సల్ఫేట్‌మంజూరు

పుల్లంపేట : మండలానికి నూరు శాతం సబ్సిడీతో రెండు మెట్రిక్ టన్నుల జింక్ సల్ఫేట్ మంజూరైనట్లు వ్యవసాయాధికారి కృష్ణచైతన్య తెలిపారు. రైతులు ఆధార్‌కార్డు, భూసార పరీక్షల రిపోర్ట్ తీసుకురావాలన్నారు. బయోమెట్రిక్ ద్వారా రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు. పుల్లంపేట వ్యవసాయాధికారి కార్యాలయంలో రశీదులు తీసుకొని రెడ్డిపల్లె గ్రోమోర్ సెంటర్‌లో జింక్ సల్ఫేట్‌ను రైతులు తీసుకోవాలన్నారు.

11న బీసీ, ఎస్సీ, ఎస్టీల సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు

రాజంపేట రూరల్ : మండలం లోని షెడ్యూల్‌కులాలు, కాపు, బీసీ, మైనారిటీ కులాలకు చెందిన లబ్ధిదారులు ఆయా కార్పొరేషన్‌ల ద్వారా రుణాల కోసం ఈ నెల 11వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బాల మునిస్వామి తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న ఆయా కార్పొరేషన్ల లబ్ధిదారులు వారి ఒరిజినల్ ధృవీకరణ పత్రాలతోపాటు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న ఫారం సమగ్ర సమాచారాలతో ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు. 2017-18 సంవత్సరానికి గానూ ఈ రుణాలు మంజూరవుతున్న నేపథ్యంలో 11నఉదయం 10గంటలకు రాజంపేట మండల పరిషత్ సభాభవనంలో హాజరుకావాలని అన్ని బ్యాంకర్ల అధికారులతో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

ఎర్రకూలీల పట్ల అప్రమత్తంగా ఉండాలి



టాస్క్‌ఫోర్సు సిబ్బందికి సూచనలిస్తున్న ఆర్ఐ

రైల్వేకోడూరు: అడవిలో ఎర్రకూలీలపై అప్రమత్తంగా ఉండాలని కోడూరు ఆర్ఐ సత్యనారాయణ సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఎర్రతమిళ కూలీలపై ఎలా ఎదుర్కోవాలి, అడవిలో ముమ్మరంగా కూంబింగ్ ఎలానిర్వహించాలని సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ తెల్లవారుజామున టాస్క్‌ఫోర్సు సిబ్బందితో రైల్వేకోడూరు మండలంలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించామని సిబ్బందిని ఎప్పటికప్పుడు కూంబింగ్‌కు పంపిస్తున్నామన్నారు. బేస్‌క్యాంపులవద్ద పనితీరు గుర్తిస్తామని, తమిళకూలీలు రాకుండా చూడాల్సిబాధ్యత అందరిపై ఉందని, సమాచారాలు తెలిసినవెంటనే తనిఖీలు చేయిస్తున్నామని, ఎంతవారినైనా వదిలేదులేదని తెలిపారు. అడవిలో అన్ని ప్రాంతాలని పరిశీలించాలన్నారు.

ముర్రుపాలలో రోగనిరోధక శక్తి



కేతరాజుపల్లెలో తల్లిపాల వారోత్సవాలపై ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పుల్లంపేట : బిడ్డ పుట్టిన వెంటనే తల్లి ముర్రుపాలు పిల్లలకు తాపించడంవల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా కేతరాజుపల్లె గ్రామంలో తల్లిపాల వారోత్సవాల పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, గర్భవతులతో తల్లిపాలు ముద్దు.. సీసా పాలు వద్దు... తల్లి బిడ్డకు పాలివ్వడం వల్ల తల్లీ బిడ్డ క్షేమంగా ఉంటారని ప్లేకార్డులు తీసుకొని నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యల్లారావు, అంగన్‌వాడీ కార్యకర్త సరోజనమ్మలు పాల్గొన్నారు.

రేపు ఆలయాల భూముల కౌలు వేలం

వీరబల్లి: మండల పరిధిలోని సోమవరం, ఒడివీడు, సానిపాయి గ్రామ పంచాయతీల్లోని ఆలయ భూముల కౌలు వేలం ఈ నెల 5వ తేదీ ఉంటుందని ఆలయాల ఈవో మంజుల తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు పుత్తావాండ్లపల్లె గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం గ్రామంలోని ఆలయాల భూముల కౌలు వేలంపాట ఉంటుందన్నారు. అలాగే అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు ఒడివీడు కస్పాలోని శివరామ ఆంజనేయస్వామి ఆలయంలో సానిపాయి, ఒడివీడు గ్రామ పంచాయతీల్లోని ఆలయాల భూముల కౌలు వేలం జరుగుతుందన్నారు. ఈ వేలంపాటలో పాల్గొనేవారు రూ.1000 డిపాజిట్ చెల్లించి పాల్గొనాలన్నారు. వేలంపాట అనంతరం కౌలు వేలం పొందిన వారు వేలం పాట మొత్తాన్ని చెల్లించి రసీదు పొందాలని తెలియజేశారు.

క్రికెట్ విజేత ఏపీఎండీసీ ఎలక్ట్రికల్ విభాగం



క్రికెట్ టోర్నమెంట్ జట్టు సభ్యులతో ఏపీఎండీసీ జనరల్ మేనేజర్ కేధార్‌నాద్‌రెడ్డి

ఓబులవారిపల్లె : మండలంలోని మంగంపేట ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ ఉద్యోగులకు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో ఏపీఎండీసీలోని ఎలక్ట్రికల్ విభాగం విజేతగా నిలిచింది. ఏపీఎండీసీలోని కార్మికులు, మేనేజర్లు, స్పెషల్ పోలీస్ ప్రొటెక్షన్ (ఎస్‌పిఎఫ్) వారితోపాటు గనుల తవ్వకాల కాంట్రాక్టర్ త్రివేణి సంస్థలో పనిచేసే సిబ్బందితో కలిసి ఏపీఎండీసీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పోకూరి మురళీ క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ఈ టోర్నమెంట్‌లో 18జట్లు ఏర్పడి వారం రోజుల పాటు గోవిందమ్మ కుంటలో అత్యంత ఆసక్తిగా పోటీలు నిర్వహించారు. ఏపీఎండీసీ మంగంపేట శాఖ జనరల్ మేనేజర్ ఆర్‌కేధార్‌నాద్‌రెడ్డి త్రివేణి సంస్థ జనరల్ మేనేజర్ రాంకుమార్‌లు టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఎలక్ట్రికల్ విభాగం టీం మెకానికల్ విభాగం టీంలు ఫైనల్‌కు చేరుకున్నాయి. అత్యంత ఉత్కంఠగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఎలక్ట్రికల్ విభాగం వారు విజేతలుగా నిలిచారు. ఫైనల్ మ్యాచ్ ప్రారంభం ముందుగా ప్రముఖ పారిశ్రామిక వేత్త మాజీ సర్పంచ్ స్వర్గీయ గునిపాటి కేశవులు చిత్రపటానికి ఏపీఎండీసీ జీఎం కేధార్‌నాద్‌రెడ్డితో పాటు సిబ్బంది పూల మాలలు వేసి సంతాపం తెలిపి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మురళీ మాట్లాడుతూ ఉద్యోగుల వయో పరిమితి 60ఏళ్ళ పెంపును ఏపీఎండీసీలో అమలు చేసినందుకు ఏపీఎండీసీ మేనేజింగ్ డైరెక్టర్ వెంకయ్యచౌదరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్మిక సంక్షేమం పట్ల సానుకూలంగా వ్యవహరిస్తూ జీతాలు పెంచినందుకు ధన్యవాదాలు తెలిపారు.

అనంతరం క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన టీంలకు జీఎం కేధార్‌నాద్‌రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తవ్వకాల కాంట్రాక్టర్ త్రివేణి సంస్థ జనరల్ మేనేజర్ రాంకుమార్, ఏపీఎండీసీ మేనేజర్లు, చలపతిరెడ్డి, గోపినాద్ టోర్నమెంట్ ఆర్గనైజర్లు గునిపాటి రాజ, మనోజ్, రాజశేఖర్, అనిల్‌బాస్, నాగరాజు, గోవర్ధన్, బాలు, హిమకర్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కె.శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఎన్టీఆర్ పక్కా గృహాలు

ఒంటిమిట్ట : గ్రామీణ ప్రాంతాల్లోని పేదప్రజలందరికీ ఎన్టీఆర్ పక్కా గృహాలను మంజూరు చేస్తామని ఎంపీడీవో వెంకటప్రసాద్ అన్నారు. మండలంలోని రాచపల్లెలో గురువారం ఎన్టీఆర్ పక్కా గృహాలపై గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తిరిగి పక్కా గృహాలు లేని లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుందన్నారు. పక్కా గృహాలకు నోచుకోని పేదలు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అనంతరం ప్రజలు పక్కా గృహాల కోసం అధికారులకు దరఖాస్తులు అందజేశారు. తహశీల్దార్ శ్రీనివాసులరెడ్డి, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు, సర్పంచ్ వానరాసి పుల్లమ్మ పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం

ఆంధ్రజ్యోతితో రైల్వేకోడూరు ఎస్సై-2 మేకమింటి భక్తవత్సలం

రైల్వేకోడూరు: శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా విధులు నిర్వర్తిస్తున్నానని రైల్వేకోడూరు ఎస్సై-2 మేకమింటిభక్తవత్సలం పేర్కొన్నారు. ఆయన గురువారం ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ దేశానికి రక్షణగా ఉండాలని వాయుసైన్యంలో శిక్షణకువెళ్లి తల్లి అనారోగ్యంతో తిరిగివచ్చేశానన్నారు. తర్వాత పోలీస్‌కానిస్టేబుల్‌గా ఎంపిక య్యానన్నారు. ఒక ఎస్సైతో చిన్నపాటి మనస్పావంచెంది. తాను ఎస్సైకావాలని అనుకుని ఎస్సై పరీక్షలు రాసి ఎంపికయ్యానన్నారు. చిత్తూరుటౌన్‌కుచెందిన తాను మొదటి నుంచి వాయుసైన్యంలో పనిచేసి దేశానికి రక్షణగా ఉండాలనే గోల్‌ఉండేదన్నారు. 2003లో వాయుసైన్యంలో చేరి శిక్షణకూడా వెళ్లి తల్లి విజయలక్ష్మికి అనారోగ్యం చేయడంతో వాయుసైన్యంలోంచి బయటకు వచ్చి కొంతకాలంపాటు ఇంటిదగ్గరేఉండి తల్లిని చూసుకుంటూ వ్యవసాయపనులు చేస్తు, తండ్రి నిర్వహిస్తున్న ప్రింటింగ్‌ప్రెస్ బాగోగులు చూశానన్నారు. 2003లోనే పోలీస్‌కానిస్టేబుల్‌గా ఎంపికై చిత్తూరుజిల్లాలోని కార్వేటినగరం, పెనుమూరు తదితర ప్రాంతాల్లో కానిస్టేబుల్‌గా పనిచేశానన్నారు. పెనుమూరు పోలీస్‌స్టేషన్‌లో ఒక ఎస్సై మాటలకు తీవ్రంగా మస్తాపంచెంది శెలవుపై వెళ్లి బంధువులు, తల్లిదండ్రులు, స్నేహితులు ఇచ్చిన మనోధైర్యం, ఆత్మబలాన్ని తీసుకుని ఎస్సై కావాలని పరీక్షల్లో పాసై మొదటగా కడపజిల్లాలోని సంబేపల్లె పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టానన్నారు. తర్వాత సంబేపల్లె, నందలూరు పోలీస్‌స్టేషన్లల్లో పనిచేసి ప్రస్తుతం రైల్వేకోడూరుకు బదిలీపై వచ్చానన్నారు. ముక్కుసూటిదనం, నిక్కచ్చిగా మాట్లాడడం, కేసుల్లో ఎలాంటి రాజీలులేకుండా చేయడం, కేసులను ఛేదించడంలో తనపై ఉన్న బాధ్యతలను తన్నక నెరవేరుస్తానన్నారు. రాజకీయనాయకులకు నుంచి వత్తిడి గురైనా చట్టంతనపనితాను చేసుకునిపోతుందన్న విధంగా నమ్ముకున్న సిద్ధాంతాలకు కట్టుబడి, చట్టంప్రకారం చర్యలుతీసుకుంటున్నానన్నారు. వీరబల్లి పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్నప్పుడు అంతర్రాష్ట్రీయస్థాయిలో ఉన్న ఎర్రస్మగ్లర్లను పట్టుకుని జైలుకు పంపారు. డీజీపీరాముడు, దినేష్‌రెడ్డిల దగ్గర రివార్డులు అందుకున్నారు. వీరబల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో కీలకమైన రెండు హత్యకేసులు ఛేదించి ప్రసంశలుఅందుకున్నారు. రైల్వేకోడూరులో వడ్డీవ్యాపారి హత్యకేసును చేధించి గత ఎస్పీ రామక్రిష్ణ చేతులమీదుగా రివార్డులు అందుకున్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గతంలో ఉన్నతాధికారుల నుంచి అందుకున్న రివార్డులతోపాటు విధి నిర్వహణలో చేయనున్న చేపట్టనున్న చర్యలను ఆయన వివరించారు.


కంప్యూటర్‌లో కీలక కేసులగురించి పరిశీలిస్తున్న ఎస్ఐ భక్తవత్సలం

రెవెన్యూ సమస్యల పరిష్కారానికే రైతు సేవ

పుల్లంపేట : రైతులు ఆఫీసుల చుట్టూ తిరగకుండా రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించుకునేందుకు ప్రభుత్వం రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామ సభలు నిర్వహిస్తోందని తహశీల్దార్ గౌరీశంకర్ పేర్కొన్నారు. గురువారం పి.వి.జి.పల్లె, రామసముద్రం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహ శీల్దార్ మాట్లాడుతూ తమ భూములు ఆన్ లైన్ చేయించుకోని రైతులు సక్రమైన రికార్డులు తీసుకువస్తే వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా 14మంది రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. అలాగే రైతులకు ఈపాసుపుస్తకాలను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ఎండీ హుస్సేన్ , ఆర్ఐ మురళీ తదితరులు పాల్గొన్నారు.


గ్రామసభలో రికార్డులు పరిశీలిస్తున్న తహశీల్దార్

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం

ఒంటిమిట్ట : ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకే గ్రామసభలు నిర్వహిస్తున్నామని తహశీల్దార్ శ్రీనివాసులరెడ్డి అన్నారు. మండలంలోని రాచపల్లెలో గురువారం రైతు సేవలో రెవె న్యూ శాఖ కార్యక్రమంపై గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల భూములకు సంబంధించిన ఆన్ లైన్ నమోదు, పాసుపుస్తకాలు, అడంగల్ రికార్డుల ను ఈ గ్రామసభల ద్వారా సరిచేస్తామని చెప్పారు. అనంతరం గ్రామసభలో వివిద రకాల భూ సమస్యలపై రైతులు వినతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట ప్రసాద్, ఆర్ఐ అర్చన, సర్వేయర్ రామ్మోహన్ , వీఆర్వో వేణుగోపాల్, రైతులు పాల్గొన్నారు.


ఒంటిమిట్టలో జరిగిన గ్రామసభలో మాట్లాడుతున్న తహశీల్దార్ శ్రీనివాసులరెడ్డి

మహిళ ఆత్మహత్యాయత్నం

సిద్దవటం : మండల పరిధిలోని మాధవరం గ్రామ పంచాయతీలో రఫీమున్ని గురువారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కడపలోని ప్రైవేటు ఆసుపత్రిలో ఈమె నర్సుగా పనిచేస్తు బుధవారం ఉదయం ఒకసారి సూపర్‌వాస్మోల్ తాగి కడప ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం స్వగ్రామానికి వచ్చారు. తిరిగి రెండోసారి గురువారం సాయంత్రం మళ్లీ నిద్రమాత్రలు, వాస్మోల్ తాగి ఆత్మహత్యాయత్నం చేసుకుంది. ఈ మేరకు 108 వాహన సిబ్బంది కడపకు తరలించి వైద్యం కోసం ఆసుపత్రిలో చేర్పించారన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

నందలూరు : ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్న అమృత హస్తం పథకం ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు సమ్మెట శివప్రసాద్ పేర్కొన్నారు. గురువారం నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఇసుకపల్లె అంగన్ వాడీ కేంద్రంలో బాలింతలు, గర్భిణులకు గుడ్డుతో కూడిన పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరిగి వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యవంతులుగా ఎదగాలంటూ గర్భిణీలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు కృష్ణారెడ్డి, ఎంపీటీసీ శ్రీరాములు, వార్డు మెంబర్లు తోట శివశంకర్, అంగన్ వాడీ కార్యకర్త లక్ష్మీ, కొండమ్మలు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి వైద్య చికిత్సలు


జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

చిట్వేలి : చిట్వేలి జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం 9, 10వతరగతుల విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత కంటి వైద్యపరీక్షలు నిర్వహించారు. 35మంది విద్యార్థులకు దృష్టిలోపం ఉన్నట్లు వైద్యపరీక్షల్లో గుర్తించారు. రైల్వేకోడూరు సీహెచ్ సీ నందు పనిచేయుచున్న నేత్రవైద్యులు పోలిచెర్ల ఓబులేసు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు అవసరమైన కంటి అద్దాలను జిల్లా అంధత్వ నివారణ సంఘం ద్వారా ఉచితంగా అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ సీనియర్ ఉపాధ్యాయులు నరసరామయ్య, కృష్ణమూర్తి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సర్దార్‌బాషా మృతదేహం ఇండియాకు తరలింపు

రాజంపేట టౌన్ : కర్నూలు జిల్లా రుద్రవరం మండలానికి చెందిన సర్దార్‌బాషా కోటి ఆశలతో కన్నవారిని కన్నుల్లో పెట్టుకొని చూసుకుందామన్న ఆశతో అప్పులు చేసి మరీ ఎడారి దేశమైన కువైట్‌కు వచ్చిమృత్యువాత పడ్డారని గల్ఫ్‌రాయలసీమ అసోసియేషన్ ప్రసిడెంట్ దుగ్గి గంగాధర్‌రావు తెలిపారు. అతని మృతదేహాన్ని గురువారం ఇండియాకు తరలించినట్లు ఆయన తెలిపారు. అనారోగ్య కారణంగా మృతి చెందిన అతనికి పాస్‌పోర్ట్, అకామా లేనందున ఇండియన్ యంబసీ సహకారంతో చట్టబద్దమైన పేపర్ వర్క్ అంతా పూర్తి చేసి ఇండియాకు పంపడం జరిగిందని గంగాధర్ తెలిపారు.

రెవెన్యూ సభలను వినియోగించుకోవాలి

నందలూరు : రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెవెన్యూ గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మేడా పద్మజ పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఎర్రచెర్లోపల్లె గ్రామంలో రైతు సేవలో-రెవెన్యూ శాఖ గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమస్యల పరిష్కారంలో ముందంజలో ఉన్నారన్నారు. తహశీల్దార్ దార్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామసభలో రైతుల నుండి ఆన్ లైన్ కోసం 11అర్జీలు వచ్చాయని, ఆ అర్జీలలోని సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు మేడా విజయభాస్కర్‌రెడ్డి, ఆర్ఐ సతీష్, సర్వేయర్ వెంకటసుబ్బయ్య, వీఆర్వో వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు. మండలంలోని లేబాకలో శుక్రవారం ఉదయం రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభను నిర్వహించనున్నారు.


నందలూరులో రైతుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న దృశ్యం

రాజంపేటలో రైతు సేవలో రెవెన్యూ శాఖ

రాజంపేట రూరల్ : రాజంపేట మండలం పెద్దకారంపల్లె గ్రామపంచాయతీలోని అన్ని గ్రామాలకు సంబంధించిన భూముల సమస్యలపై రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. పెద్ద కారంపల్లె గ్రామ పంచాయతీలోని పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో తహశీల్దార్ శిరీష ఆధ్వర్యంలో రైతుల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. అర్జీలు ప్రత్యేక ప్రాతిపదికన పరిష్కరించడం జరుగుతుందని ఆమె తెలిపారు. గ్రామాల్లో ఈ రెవెన్యూ శాఖ సమస్యలపైన ఈ రెవెన్యూ సదస్సులో అర్జీ రూపంలో సమస్యలు తెలిపి భూ సమస్యలు పరిష్కరించుకోవాలని తహశీల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐసునీల్, వీఆర్వో రాఘవ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


రాజంపేటలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న తహశీల్దార్ శిరీష

దినఫలాలు

అదృష్ట సంఖ్యలు : 4, 6


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.


మిథునరాశి:(మే21-జూన్21): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.


కర్కాటకరాశి:(జూన్22-జూలై23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.


మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పై అధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.

- బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

జ్ఞానభూమిపై అవగాహన కల్పించాలి

ప్రతి విద్యార్థికి ఉపకార వేతనం అందాలి ● సాంఘిక సంక్షేమశాఖ డీడీ సరస్వతి

కడప, ఐటిఐసర్కిల్: జిల్లా వ్యాప్తంగా వివిధ కళాశాలలో చదివే ప్రతి విద్యార్థికి ప్రభుత్వం మంజూరు చేసే ఉపకార వేతనం ప్రతినెల సక్రమంగా అందచేయడానికి ప్రభుత్వం నూతనంగా జ్ఞానభూమి వెబ్‌సైట్‌ను ప్రవేశ పెట్టిందని, దీనిపై కళాశాలలో పెద్దఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఉపసంచాలకురాలు సరస్వతి పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్‌లోని సభాభవనంలో గురువారం జిల్లాలోని ఎస్సీ, సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సాంఘిక సంక్షేమశాఖల వసతి గృహాల్లో పనిచేస్తున్న హెచ్‌ డబ్ల్యుఓలకు జ్ఞానభూమి వెబ్‌సైట్ పట్ల అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డీడీ సరస్వతి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్య కళాశాలలో ఎంతో మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన విద్యార్థులు, వివిధ కోర్సుల్లో అడ్మిషన్లు పొంది చదువుకుంటున్నారని, వీరికి ప్రతి ఏడాది సాంఘిక సంక్షేమశాఖల ద్వారా ప్రభుత్వం ప్రతి నెల ఉపకార వేతనాలు అందిస్తుందన్నారు. గతంలో విద్యార్థులు ఉపకార వేతనాల కోసం మీసేవా, ఇంటర్నెట్ కేంద్రాల చుట్టూ తిరిగి ఈ-పాస్ ద్వారా ఆన్‌ లైన్‌ లో దరఖాస్తులు చేసుకునేవారని, దీంతో విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనేవారన్నారు. అలాంటి ఇబ్బందులు ఇక మీదట విద్యార్థులు పడరాదని భావించి ప్రభుత్వం కళాశాల ప్రిన్సిపాల్స్‌కు బాధ్యతలు అప్పచెప్పుతూ నూతనంగా జ్ఞానభూమి వెబ్ సైట్‌ను ప్రవేశపెట్టిందన్నారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయడానికి వసతిగృహాల సంక్షేమ అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. అనంతరం జ్ఞానభూమి ఫోర్టర్ పట్ల టెక్నికల్ అధికారి శివి పవర్ పాయింట్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సాంఘిక సంక్షేమ అధికారిణి లక్ష్మీకాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డీడీ సరస్వతి, హాజరైన వసతి గృహాల సంరక్షణ అధికారులు

ఈ నెల15 లోపు

పక్కాగృహాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

● కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి

ఆంధ్రజ్యోతి, కడపసిటీ: ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకం ద్వారా పక్కా గృహాలను పొందేందుకు అర్హులైన వారు ఆగస్టు 15లోపు దరఖాస్తు చేసుకోవాలి. అపార్టుమెంట్ తరహాలో గృహం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు వారి వాటా సొమ్మును చెల్లించాల్సిందిగా కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి సూచించారు. గురువారం మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకంపై అవగాహన కల్పించారు. నిరుపేదలకు, కార్మికులకు, ప్రైవేటు సెక్టార్‌లో పనిచేసే వారికి ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. స్థలం లేని వారికి ప్రభుత్వమే స్థలం చూపించి అపార్టుమెంట్ తరహాలో గృహాలను నిర్మించి ఇస్తుందన్నారు. ఆగస్టు 15లోపు దరఖాస్తు చేసుకుంటే లబ్ధిదారుల జాబితాను తయారుచేసి ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారుని వాటా చెల్లించిన వెంటనే అపార్టుమెంట్ నిర్మాణాలకు శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని మహిళా సంఘాలు ఆయా ప్రాంతాల్లోని ఇల్లు లేని పేదలను గుర్తించి వివరించాలని సూచించారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు 300 చదరపు అడుగుల్లో నిర్మించబోయే సింగిల్ బెడ్‌రూమ్ లబ్ధిదారుని వాటా రూ.500 కార్పొరేషన్‌ లోని టౌన్‌ ప్లానింగ్ విభాగంలో చెల్లించాలన్నారు. 365 చదరపు అడుగుల్లో నిర్మించబోయే సింగిల్ బెడ్‌రూమ్‌కు లబ్ధిదారుని వాటా రూ.50వేలు చెల్లించాల్సివుందన్నారు. తొలివిడతగా సగం సొమ్మును చెల్లించవచ్చన్నారు. డబుల్ బెడ్‌రూమ్‌కు లబ్ధిదారుని వాటా రూ.లక్ష వుంటుందన్నారు. తొలివిడతలో పాతికవేలు చెల్లించాలన్నారు. ఇంకా దరఖాస్తు చేసుకోని లబ్ధిదారులు నేరుగా వచ్చి లబ్ధిదారుని వాటా చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.


మాట్లాడుతున్న కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి

6న జూనియర్ సివిల్ జడ్జి మోడల్ పరీక్ష

కడప లీగల్ : కడప కోర్టు ఆవరణలోని న్యాయవాదుల సంఘం భవనంలో ఆగస్టు నెల 6వ తేదీన (ఆదివారం) ఉదయం 10-00 గంటలకు జూనియర్ సివిల్ జడ్జి మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆలిండియా లాయర్స్ యూనియన్(ఐలు) జల్లా అధ్యక్షుడు పులికుంట ప్రమోద్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కడప జిల్లాలో అర్హులైన 86 మంది జూనియర్ న్యాయవాదులు జూనియర్ సివిల్ జడ్జి ప్రిలిమ్స్ పరీక్ష రాసేందుకు దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తు చేసుకున్న వారంతా ఆగస్టు 20వ తేదీన ప్రిలిమ్స్ పరీక్షకు హాజరువుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో పరీక్ష విధి, విధానం తెలియపరిచేందుకు ఆలిండియా లాయర్స్ యూనియన్ మోడల్ పరీక్షను ఈ నెల 6న ఐలు, కడప న్యాయవాదుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ పరీక్ష కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ ప్రారంభిస్తారన్నారు. సీనియర్ న్యాయవాదుల పర్యవేక్షణలో పరీక్షను నిర్వహించడం జరుగుతుందన్నారు. జె.సి.జె.కి దరఖాస్తు చేసుకున్న వారే కాకుండా అర్హులైన, ఆసక్తి ఉన్న జూనియర్ న్యాయవాదులు, న్యాయవాద విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. పరీక్ష రాయడానికి వచ్చే విద్యార్థులు ప్యాడ్, రబ్బరు, పెన్సిలు తప్పకుండా వెంట తెచ్చుకోవాలన్నారు. ఆదివారం ఉదయం 9-30 గంటలకు అభ్యర్థులు కోర్టులోని బార్ అసోసియేషన్ భవనంలో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. నమోదు చేసుకోదలచిన వారు 8008621551, 9494248849, 9885896229 మొబైల్ నెంబర్లను సంప్రదించాలన్నారు.


ఆలిండియా లాయర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ప్రమోద్‌కుమార్‌రెడ్డి

వరద సాయమేదీ ?

● పరిహారం కోసం ఎదురుచూస్తున్న 54 వేల మంది రైతులు

కడప, ఆంధ్రజ్యోతి : అతివృష్టి, అనావృష్టి ఏదో ఒక రూపంలో నష్టపోతున్న జిల్లా రైతుకు సకాలంలో ఉపశమనం కలగడం లేదు. వరద సాయమైనా, కరువు సాయమైనా సకాలంలో అందితే తదుపరి ఏడాదైనా పంట సాగుచేసుకోవడానికి నష్టాల నుంచి బయటపడడానికి అవకాశం వుంటుంది. అయితే జిల్లా రైతుకు ఇలా సాయం అందడం లేదు. 2015 అక్టోబర్‌లో జిల్లాలో భారీ వర్షాలు వచ్చాయి. వరదలకు పంటలు తీవ్రంగా నష్టపోయాయి. అయితే ఇప్పటి వరకు ఇందుకు సంబంధించిన సాయం రైతులకు అందలేదు. అప్పటి నుంచి రైతులు ఎదురు చూస్తూనే వున్నారు. రాయచోటి, మైదుకూరు ప్రాంతాల్లో తీవ్రంగా పంట నష్టాలు జరిగాయి. వీటితో పాటు రాజంపేట, రైల్వేకోడూరు ప్రాంతాల్లో పండ్ల తోటల నష్టాలు రైతులను నట్టేట ముంచేశాయి. నష్టాలకు సంబంధించిన నివేదికలు ప్రభుత్వానికి అందినా ఇంతవరకు వారికి పరిహారం దక్కలేదు. కేవలం వ్యవసాయ పంటలకు సంబంధించే రూ.43 కోట్ల సాయం రైతులకు అందాల్సి వుంది. ఒక్కో ఎకరాకు వేరుశనగ పంటకైతే రూ.6వేలు, కందులు, మినుములు వంటి పంటలకైతే రూ.4వేలు వరద నష్టపరిహారం అందించాల్సి వుంది. ఈ ప్రకారం జిల్లాలో 54 వేల మంది రైతులకు రూ.43 కోట్ల సాయం అందాల్సి వుంది. ప్రభుత్వం నుంచి ఈ నిధులు విడుదల కాకపోవడంతో వరదలకు నష్టపోయిన రైతులు ఎదురు చూస్తూనే వున్నారు. పండ్ల తోటల రైతుల నష్టాలను కలిపితే మరికొన్ని కోట్ల రూపాయలు కూడా జిల్లాకు రావాల్సి వుంది. వరుస కరువులతో అల్లాడుతున్న రైతులకు ఈ సాయమైనా అందితే కొంత ఉపశమనం కలిగినట్లు వుంటుంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వరద నష్ట పరిహారాన్ని విడుదల చేస్తుందని ఆశిద్దాం.

నేడు కడపలో

ఐజీ పర్యటన

కడప, క్రైం: రాయలసీమ ఐజీ మహమ్మద్ ఇక్బాల్ శుక్రవారం కడపకు రానున్నారు. జిల్లా పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు తెలుస్తుంది. సమీక్ష అనంతరం ఆయన నగరంలోని ఉర్దూ పాఠశాలలను పరిశీలించనున్నారు.

తిరుమల సమాచారం

తిరుమలకు వెళ్లి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు ముందస్తుగా కడప టీటీడీ దేవస్థాన ఈ-దర్శన్ ద్వారా దర్శనం టిక్కెట్లు, వసతి (రూములు) పొందవచ్చు. గురువారం సాయంత్రం 5.30 గంటలకు అందిన సమాచారం మేరకు తిరుమలలో వసతి, దర్శనం టిక్కెట్ల ఖాళీలు ఇలా వున్నాయి.

● **రూ.300 దర్శనం టిక్కెట్లు**

ఆగస్టు 16న 112, 20న 430, 21న 1200, 22న 1780, 23న 1480టిక్కెట్లు ఖాళీగా వున్నాయి.

● **రూ.50 రూములు**

ఆగస్టు 24న 60 రూములు ఖాళీగా వున్నాయి.

● **రూ.100 రూములు**

సెప్టెంబర్ 12న 12, 13న 44, 14న 83, 18న 26, 19న 124 రూములు ఖాళీగా వున్నాయి.

● **రూ.500 రూములు**

సెప్టెంబరు 12న 13, 13న 34, 14న 36, 18న 51, 19న 49 రూములు ఖాళీగా వున్నాయి.

● **రూ.200 రూములు**

(శ్రీనివాసం) తిరుపతిలో

ఆగస్టు 23న 13, 24న 11, 29న 7, 31న 23, సెప్టెంబర్ 11న 13 గదులు ఖాళీగా ఉన్నాయి.

● టీటీడీ కల్యాణమండపాలు బుకింగ్ చేసుకునేందుకు సంప్రదించాల్సిన నెంబరు 9059948220.

టీటీడీ కార్యాలయం పనిచేయు వేళలు

● ప్రతి మంగళవారం సెలవు

● సోమ, బుధ, గురు, శుక్ర, శనివారాల్లో ఉదయం 9 గంటల నుంచి 1 గంట వర కు మధ్యాహ్నం 3 నుంచి 6 గంటల వరకు, ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 7 గంటల వరకు తెరిచి ఉంటాయి. ఆ సమయంలో దర్శనం టిక్కెట్లతో పాటు వసతి కోసం రూములను బుక్ చేసుకోవచ్చు.

గమనిక : ఈదర్శన టిక్కెట్లకు వచ్చే వారు గుర్తింపు కార్డులు తెచ్చుకోవాలి ఆధార్, రేషన్ కార్డు, ఓటర్‌కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స తదితర ఏదో ఒక గుర్తింపు కార్డు తెచ్చుకోవాలి.

ముంపువాసులకు న్యాయం చేస్తాం

ముంపుగ్రామాల్లో పర్యటించిన కలెక్టర్ బాబూరావునాయుడు



మలినేనిపట్నం గ్రామాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ బాబూరావునాయుడు



ముంపు గ్రామాల వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్

అట్లూరు : సోమశిల ప్రాజెక్టు వెనుకజలాలు ముంపునకు గురవుతున్న గ్రామాల్లో ప్రతి కుటుంబానికి న్యాయం చేసి ఆదుకుంటామని కలెక్టర్ బాబూరావునాయుడు తెలిపారు. మండల పరిధిలో ముంపునకు గురవుతున్న మల్లినేనిపట్నం, చింతువాండ్లపల్లె, వరికుంట్ల గ్రామాలను సోమశిల స్పెషల్ కలెక్టర్ నాగేశ్వరరావు, ఆర్డీవో వీరబ్రహ్మం కలసి ముంపు గ్రామాల్లో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ముంపు గ్రామాలకు చెందిన బాధితులు సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ సోమశిల ప్రాజెక్టు ముంపునకు గురైన గృహాలకు నష్టపరిహారం చెల్లింపులను క్షుణ్ణంగా పరిశీలించి పంపిస్తామన్నారు. గృహాలు లేకుండా మొండిగోడలు, ఖాళీస్థలం ఉంటే అలాంటి వాటికి పరిహారం చెల్లింపు సాధ్యం కాదన్నారు. గతంలో పలుమార్లు 70 టీఎంసీల నీరు నింపడం జరిగిందని, దీంతో ఆ నీటిలో గృహాలన్నీ కొట్టుకుపోయాయని కలెక్టర్‌కు వారు మొరపెట్టుకున్నారు. ఇందుకు కలెక్టర్ స్పందిస్తూ ఎటువంటి గృహనిర్మాణాలు లేకుంటే నష్టపరిహారం ఇచ్చేందుకు సాధ్యపడదన్నారు. దీంతో పాటు మలినేనిపట్నంలోని 145 గృహాలకు, చింతువాండ్లపల్లెకు 156, వరికుంట్లకు 29 గృహాలకు నష్టపరిహారం ఇవ్వాలని కలెక్టర్‌ను వేడుకున్నారు.

గృహాలు లేకుంటే పరిహారం సాధ్యం కాదు : ముంపునకు గురైన గ్రామాల్లో గృహాలు లేకుండా ఉంటే అటువంటి వాటికి నష్టపరిహారం ఇచ్చేందుకు వీలు ఉండదన్నారు. గృహాలు ఉన్నా నష్టపరిహారం రాకుండా ఉండే వాటిని క్షుణ్ణంగా పరిశీలించి నష్టపరిహారం ఇచ్చేందుకు కృషి చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

పరిహారం ఇచ్చి ఆదుకోవాలి : మండల పరిధిలో ముంపునకు గురవుతున్న మలినేనిపట్నం, చింతువాండ్లపల్లె, వరికుంట్ల గ్రామ ప్రజలు ఏళ్లా తరబడి తమ గ్రామాలు ముంపునకు గురవుతున్నాయని, పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. అసలే వర్షాకాలం ఏ క్షణంలో సోమశిల ప్రాజెక్టు నీరు నిలుపుదల చేస్తారో తెలియక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. సోమశిల నీరు వచ్చిందంటే గ్రామాల నుంచి ఎటువైపు వెళ్లేందుకు దారి లేకుండా నీరు నిలుస్తాయన్నారు. ఇప్పటికైనా అధికారులు మా బాధను అర్థం చేసుకుని నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని కలెక్టర్‌కు వేడుకున్నారు.

నేడు ఐజీ రాక

ప్రొద్దుటూరు క్రైం : రాయలసీమ రేంజ్ ఐజీ ఇక్బాల్ శుక్రవారం ప్రొద్దుటూరుకు రానున్నారని వన్‌టౌన్ సీఐ వెంకటశివారెడ్డి తెలిపారు. ఒకటవ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఉర్దూ పాఠశాలలో ఐజీ ఇక్బాల్‌తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామని సీఐ చెప్పారు. అక్కడ విద్యార్థులతో, ఉపాధ్యాయులతో ఐజీ మాట్లాడతారని తెలిపారు. కార్యక్రమానికి ఎస్పీ అట్టాడ బాబూజీ, డీఎస్పీ భక్తవత్సలం, స్థానిక పోలీసు అధికారులు హాజరవుతారన్నారు. అనంతరం పోలీసు అధికారులతో ఐజీ సమావేశం అవుతారని సీఐ వెంకటశివారెడ్డి తెలిపారు.

సౌమ్యనాథుని సన్నిధిలో మాజీ మంత్రి



రామచంద్రయ్యకు పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న దృశ్యం

నందలూరు : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన చారిత్రాత్మక నందలూరు శ్రీసౌమ్యనాథ స్వామి ఆలయానికి మాజీ మంత్రి సి.రామచంద్రయ్య దంపతులు విచ్చేశారు. ఈ నేపథ్యంలో ఆలయ పాలక మండలి అధ్యక్షుడు పల్లె సుబ్రమణ్యం, ఈవో మామిడి సుబ్బారెడ్డి అధ్వర్యంలో ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామిని దర్శించుకున్న ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్టీసీ మాజీ రీజనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు బృందం ఆయనను పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు చక్రాల రామసుబ్బన్న, లంకాయగారి సుబ్బరామయ్య, టీడీపీ నాయకులు గంటావాసుదేవయ్య, జంగంశెట్టి సుబ్బయ్య, జంగంశెట్టి సుబ్రమణ్యం, సుబ్బనరసయ్యలు పాల్గొన్నారు.

7న ఆలయం మూసివేత : ఈనెల 7వ తేదీ సోమవారం చంద్రగ్రహణాన్ని పురస్కరించుకొని మధ్యాహ్నం ఒంటిగంటకు ఆలయాన్ని మూసివేసి మంగళవారం ఉదయం ఆలయాన్ని శుద్ధి చేసి తెరవనున్నట్లు ఆలయ పాలక మండలి అధ్యక్షుడు పల్లె సుబ్రమణ్యం, ఈవో మామిడి సుబ్బారెడ్డిలు తెలిపారు.

పేదలకు సత్వర సేవలు అందించాలి... ఎస్పీ

చాపాడు: పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు వెంటనే సేవలు అందించాలని ఎస్పీ అట్టాడా బాబూజీ పేర్కొన్నారు. సీబీఐటీ కాలేజీలో గురువారం పోలీసు అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసులు, రికార్డులు సక్రమంగా నిర్వహించాలన్నారు. నిరంతరం వృత్తిపరమైన నైపుణ్యత పెంచుకోవాలన్నారు. అనంతరం కాలేజీ ఆవరణలో ఆయన మొక్కలు నాటారు. కార్యక్రమంలో మైదుకూరు, పొద్దుటూరు, బద్వేలు, కడప డీఎస్పీలు శ్రీనివాసులరెడ్డి, శ్రీనివాసులు, సీఐలు వెంకటేశ్వరరావు హనుమంతనాయక్, ఓబులేసు, ఎస్‌ఐ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

2019లో పుట్టాను ఎమ్మెల్యేగా గెలిపించుకోవడమే లక్ష్యం



పాత్రికేయులతో మాట్లాడుతున్న సోమిరెడ్డిపల్లె పంచాయతీ సమితి సభ్యులు

బ్రహ్మంగారిమఠం : మైదుకూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పుట్టా సుధాకర్‌యాదవ్‌ను 2019 ఎన్నికల్లో అఖండ మోజార్టీతో గెలిపించుకొని ఎమ్మెల్యేగా చూడటమే తమ లక్ష్యమని బి.మఠం సోమిరెడ్డిపల్లె పంచాయతీ కమిటీ సభ్యులు ఆవుల దస్తగిరి, లెక్కల రమణారెడ్డి, పసుపులేటి రామయ్య, పోచంరెడ్డి సుబ్బిరెడ్డి,నారాయణ, పోచంరెడ్డి సుదర్శన్ రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక టీడీపీ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ మైదుకూరు నియోజకవర్గంలోని తెలుగుదేశంపార్టీకి కంచుకోటగా ఉన్న బి.మఠం మండలంలో టీడీపీకి ఎదురులేకుండా కమిటీ సభ్యులం నిత్యం ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 2019 ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించుకోవడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

అలాగే ఇటీవల సుధాకర్‌యాదవ్ నేతృత్వంలో బి.మఠం మండలానికి రూ. 20కోట్లతో గురుకుల పాఠశాల, 132కేవీ సబ్‌స్టేషన్ , బస్టాండు నిర్మాణానికి ప్రతిపాదనలు, బి.మఠం ఐదురోడ్ల కూడలిలో ఉన్న డ్రైనేజీ నిర్మాణపనులు చేపట్టబోతున్నారన్నారు. ఇంతటి అభివృద్ధి కార్యక్రమాలు ఏపార్టీ ఎమ్మెల్యే కూడా దాఖలాలు లేవన్నారు. ఆయన చేసే అభివృద్ధి పనులను చూసి ప్రజలే ఓట్లు వేయడానికి సిద్దంగా ఉన్నారని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

యూనివర్సిటీ అధికారులను అడ్డుకున్న ఏబీవీపీ



యూనివర్సిటీ అధికారులను అడ్డుకుంటున్న ఏబీవీపీ కార్యకర్తలు

మైదుకూరు : పట్టణంలోని మేధా కళాశాలను పరిశీలించేందుకు విచ్చేసిన యూనివర్శిటీ అధికారులను గురువారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సభ్యులు అడ్డుకున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కళాశాలలో మౌలిక వసతులు లేవని, నియమ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్నాయంటూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళన నిర్వహించారు. ఈ క్రమంలో మేధా కళాశాలకు వచ్చిన యూనివర్శిటీ అధికారులను ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జి సుబ్బరాజు ఆధ్వర్యంలో అడ్డుకున్నారు. కళాశాలలో తాపలు ఎక్కుతున్న అధికారులను వెళ్లకుండా అడ్డగించారు. జిల్లాలో అనేక కళాశాలలో నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్నాయంటూ ఆందోళన చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఏబీవీపీ సభ్యులు పీరయ్య, సుబ్బరాయుడు, హరి, కేశవ, మనోహర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు



గ్రామ రెవెన్యూ సదస్సులో పాల్గొన్న తహశీల్దార్ శివరామయ్య

ఖాజీపేట: రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా భూ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం గ్రామ రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసిందని మండల తహశీల్దార్ కె.వి.శివరామయ్య పేర్కొన్నారు. ఖాజీపేట, కె.బుడ్డాయపల్లెలో గురువారం గ్రామ రెవెన్యూ సదస్సులు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ రైతుల నుంచి వచ్చిన చిన్నచిన్న సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించే ందుకు వీలవుతుందన్నారు. గ్రామ రెవెన్యూ సదస్సులను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తేదేపా రాష్ట్ర ముస్లిం మైనార్టీనేత సిద్దారం ఖదీరుల్లా, ప్రజా నేత గజ్జల మల్లారెడ్డి, ఆర్ఐ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

అజొల్లా రైతులకు లాభదాయకం



నీళ్లలో పెరుగుతున్న అజొల్లా

చాపాడు : రైతులు తక్కువ పెట్టుబడితో ఇంటి వద్దను అజొల్లాను సాగు చేస్తే మంచి లాభాలు పొందవచ్చు. శ్రమ, ఖర్చు తక్కువ. అజొల్లా పెంచేవారికి ప్రభుత్వం 90 శాతం సబ్సిడీ ఇస్తుంది. కేవలం రూ.325 ఖర్చుతోనే అజొల్లాను రైతులు పెంచుకోవచ్చు. ఇది చూసేందుకు గుండ్రని ఆకుల్లాగా పీచు పదార్థంలా ఉంటుంది. అజొల్లాను వరి, పసుపు, వేరుశనగ వంటి పంటలకు ఉపయోగిస్తే నత్రజనని అందిస్తుంది. నేల తడి త్వరగా ఆరిపోకుండా కాపాడుతుంది. భూమ్మీద కలుపు మొక్కలు మొలకెత్తకుండా సహాయపడుతుంది. అజొల్లా నీళ్లమీదనే పెరిగే పీచు లాంటి మొక్క. పిడికెడు అజొల్లాను నీళ్లపై చల్లితే రెండు వారాల్లో అది ఎకరా పొలానికి సరిపడేంత పెరుగుతుంది. అజొల్లాను పశువుల దాణాగా కూడా ఉపయోగించవచ్చు. పాల దిగుబడి పెరుగుతాయి. వెన్న శాతం పెరుగుతుంది. ఈ విధంగా పలు రకాల ఉపయోగాలు అజొల్లాతో రైతులు పొందవచ్చు. ప్రస్తుతం సీతారామపురం గ్రామంలో కొత్తగా ఓబుళరెడ్డి అనే యువ రైతు అజొల్లాను పెంచుతున్నా రు

అజొల్లా రైతులకు చాలా ఉపయోగకరం



అజొల్లా రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పశువుల దాణాగా కూడా ఉపయోగించవచ్చు. మండలంలో మొట్టమొదటిసారిగా సీతారామపురం గ్రామంలో పెంచుతున్నారు. దీనికి ప్రభుత్వం 90 శాతం సబ్సిడీ ఇస్తుంది. తక్కువ పెట్టుబడి, శ్రమతో రైతులు లాభాలు పొందవచ్చు. మండలంలోని అన్ని గ్రామాల రైతులు అజొల్లాను సాగు చేసేందుకు ముందుకు రావాలి.

- ఏఈవో వాసవీ

టీడీపీ నేత సుబ్బనాయుడు మృతి



శ్రద్ధాంజలి ఘటిస్తున్న రెడ్యం

ఖాజీపేట: మండల పరిధిలోని నాగపట్నంకు చెందిన పెద్దపోతుల సుబ్బనాయుడు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. తిరుపతిలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందారు. ఆయన స్వగృహంలోని నాగపట్నంలో గురువారం అంత్యక్రియలు జరిగాయి. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి పాల్గొని ఆయన మృతదేహంపై పుష్పగుచ్ఛం వుంచి నివాళులు అర్పించారు.

మీ ఊరిలోనే సమస్యలను పరిష్కరించుకోండి

మైదుకూరు రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం రైతులు పొలం పనులు మానుకొని ఆఫీసుల చుట్టు తిరగకుండా తమ ఊరిలోనే రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోనేందుకే రైతుల సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని మైదుకూరు తహసీల్దార్ నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. మండలంలోని శివపురం, భీమలింగాయపల్లెలలో రెవెన్యూ అధికారులు రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండు గ్రామాల్లోని రైతులు కొందరు తమ పాస్‌బుక్‌లలో పేర్లను సరి చేసుకోవడానికి గ్రామసభలకు వచ్చారు.

పాఠశాల అభివృద్ధికి అహర్నిశలు కృషి



బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

దువ్వూరు: విద్యార్థులు లేక దీనస్థితిలో ఉన్న పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు శారదమ్మ, నాగరాజు ఎనలేని కృషి చేశారని ఎంఈవో సుబ్బరాయడు, గ్రామ సర్పంచ్ దండు విజయమ్మ పేర్కొన్నారు. గురువారం దువ్వూరు క్రిస్టియన్ క్వార్టర్స్ ఎంపీపీ పాఠశాలలో బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు ఇరువురు తమ సొంత ఖర్చులు వెచ్చించి కార్పోరేట్ పాఠశాలస్థాయికి తీసుకొచ్చారన్నారు. అనంతరం శారదమ్మ, నాగరాజులను సర్పంచ్ దండు విజయమ్మ, మాజీ మండల విద్యాశాఖ అధికారి చంద్రాయుడు దుశ్శాలువాలతో సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు వీరారెడ్డి, పుల్లారెడ్డి, ఉపాధ్యాయులు రమేష్‌బాబు, రమేష్‌రెడ్డి, సీఆర్‌పీ ఖరీద్, అంజాద్ హుస్సేన్, పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ శామలమ్మ, పీహెచ్‌సీ అభివృద్ధికి కమిటీ సభ్యులు ఆశీర్వాదం పాల్గొన్నారు.

● ఉపాధ్యాయులకు సన్మానం

మండల పరిధిలోని మూడిండ్లపల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరెడ్డి, గురివిరెడ్డి, చిన్నబాకరాపురం పాఠశాల శంకర్‌రెడ్డి బదిలీపై వెళ్లడంతో గ్రామ సర్పంచ్ ఆవుల చిన్నవెంకటసుబ్బారెడ్డి, ఎంఎస్‌ఆర్ చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ మంచాల సుధాకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు మంచాల పద్మజ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి వీరు ఎనలేని కృషి చేశారన్నారు. ఎంఈవో సుబ్బరాయుడు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారానికి మంత్రి ఆదికి ఆహ్వానం



మంత్రి ఆదిని ఆహ్వానిస్తున్న బీపీ సుధాకర్

మైదుకూరు : మైదుకూరులో త్వరలో జరుగబోయే మార్కెట్‌యార్డు నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి హాజరు కావాలంటూ మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డిని మార్కెట్ కమిటీ ఛైర్మన్ బీపీ సుధాకర్‌రెడ్డి ఆహ్వానించారు. గురువారం సాయంత్రం నంద్యాలలో ఉన్న మంత్రిని వీరు కలుసుకొని ప్రత్యేకంగా మాట్లాడారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుట్టా సుధాకర్‌యాదవ్, ఇతర మంత్రులు ప్రమాణ స్వీకారంలో పాల్గొంటున్నారని, మీరు కూడా రావాలంటూ ఆహ్వానించారు. కాగా మంత్రిని కలసిన వారిలో ఎస్‌ఎం షరీఫ్, సలీమ్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్యాయత్నం

బద్వేలు : మండల పరిధిలోని లక్ష్మీపాలెం గ్రామానికి చెందిన ఎర్రగొండు నరసింహులు అనే యువకుడు గురువారం ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. వెంటనే గమనించిన బంధువులు ఆ యువకున్ని బద్వేలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నరసింహులును అతని తల్లి కళాశాలకు వెళ్లాలని నిద్రలేపగా మనస్తాపానికి గురై తల్లి బయటకు వెళ్లగానే తలుపులు వేసుకొని ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. ఆ యువకుడు ఒక్కసారిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల ఉన్న బంధువులు తులుపులు తీసి మంటలను ఆర్పివేసి అతన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఆంధ్రజ్యోతి
4
ప్రొద్దుటూరు
కడప। శుక్రవారం 4 ఆగస్టు 2017
ప్రొద్దుటూరు । రాజుపాళెం

కల్లూరు వైద్యుడిగా వెంకట శ్రీనివాసులు

ప్రొద్దుటూరు కల్చరల్: మండలంలోని కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడిగా వెంకట శ్రీనివాసులు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ వైద్యుడిగా పని చేస్తున్న సుబ్బనాయుడు రుయా ఆసుపత్రిలో వైద్య కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా బదిలీ అయ్యారు. ఈయన స్థానంలో పీపీ యూనిట్‌లో పని చేస్తున్న వైద్యుడు వెంకట శ్రీనివాసులును డిప్యుటేషన్ విధానంలో ఇక్కడ నియమించారు.

చుక్కల భూమి గుర్తింపు

● ధ్రువీకరణ పత్రాలతోనే రిజిస్ట్రేషన్‌కు అనుమతి

ప్రొద్దుటూరు కల్చరల్: ప్రొద్దుటూరు రెవెన్యూ పరిధిలో చుక్కల భూములను రెవెన్యూ అధికారులు గుర్తించారు. మండలంలోని 18 రెవెన్యూ గ్రామాల్లో 1684.18 ఎకరాల భూమి చుక్కలు భూమిగా ఉన్నట్లు రెవెన్యూ అధికారుల రికార్డుల్లో నమోదైంది. ఈభూముల్లో రైతులు ఏళ్ల తరబడి సాగు చేస్తున్నా రిజిస్ట్రేషన్‌కు నోచుకోలేదు. రైతు ఆర్థికంగా ఆపదలో ఉన్నప్పుడు చుక్కల భూములు బ్యాంకుల్లో తనఖా ఉంచాలన్నా, రుణాన్ని పొందాలన్నా పొందలేకపోతున్నట్లు పలువురు గ్రామసభల్లో వెల్లడించారు. ఇలాంటి భూములకు రిజిస్ట్రేషన్ కల్పిస్తామరని, ప్రభుత్వం ఇటీవల ఆదేశాలను జారీ చేసింది. 12ఏళ్ళపాటు ఈభూములను అనుభవించడంతో పాటు ఇసి పలు దృవీకరణ పత్రాలను తీసుకొని వస్తే వాటిని పరిశీలించి కలెక్టర్‌కు దృవీకరణపత్రాలను పంపాల్సి ఉంటుందని తహసిల్దారు వెంకటరెడ్డి ఆంధ్రజ్యోతికి తెలిపారు. మండలంలో తాళ్ళమాపురం గ్రామంలో 87 సర్వే నెంబరులలో 328 ఎకరాలచుక్కల భూమి మండలంలోనే అధికంగా ఉన్నట్లు గుర్తించామని తహసిల్దారు చెప్పారు. కామనూరు గ్రామంలో 97 సర్వే నెంబర్లలో 270 ఎకరాలు, కొత్తపల్లెలో 88 సర్వే నెంబరులలో 208.97ఎకరాలు ఉన్నట్లు గుర్తించారు. కల్లూరులో 79 సర్వే నెంబర్లలో 142.57ఎకరాలు, రామేశ్వరంపొలంలో 40 సర్వేనెంబరులలో 162.09ఎకరాలు, పెద్దశెట్టిపల్లెలో 52 సర్వే నెంబర్లలో 317ఎకరాలు, దొరసానిపల్లెలో 11 సర్వే నెంబర్లలో 116.34 ఎకరాలు, బొల్లవరంలో 32 సర్వేనెంబర్లలో 48.92ఎకరాలు, ప్రొద్దుటూరు పొలంలో 49 సర్వే నెంబర్లలలో 110.45ఎకరాలు, గోవపరంలో 120.95ఎకరాలు, మోడంపల్లెలో 49.64ఎకరాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. నంగనూరుపల్లె, రేగుళ్ళపల్లె, ఎర్రగుంట్లపల్లె సర్విరెడ్డిపల్లెలో ఒక్క ఎకరం కూడా చుక్కల భూమి లేనట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. ఈభూములపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి కలెక్టర్‌కు నివేదిస్తామని తహసిల్దారు చెప్పారు.

ముందుకు సాగని వరద కాల్వ పనులు



ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్: ప్రొద్దుటూరు పట్టణానికి తాగునీరు అందించడానికి మంజూరైన కుందూ-పెన్నా నదుల అనుసంధాన వరద కాల్వ నిర్మాణం పనులు ముందుకు సాగడంలేదు. వరద కాల్వ మంజూరయ్యాక రాష్ట్రంలో నలుగురు ముఖ్యమంత్రులొచ్చినా ఇప్పటికి పనులు మాత్రం పూర్తికావడం లేదు. వరద కాల్వ పనులను మొదటి నుంచి భూసేకరణ సమస్యలు నెలకొన్నాయి. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి వరద కాల్వను మంజూరు చేశారు. పనులకు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత ముఖ్యమంత్రులుగా రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి, చంద్రబాబునాయుడులు వచ్చారు. వరద కాల్వ పనులు మ్త్రారం ముందుకు సాగలేదు పూర్తవ్వలేదు. జమ్మలమడుగు నియోజకవర్గంలో వరద కాల్వకు భూసేకరణ సాఫీగా జరిగింది. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో మాత్రం రాజకీయాలతో భూసేకరణు అడ్డం కి ఏర్పడింది. ప్రొద్దుటూరు, రాజుపాళెం మండలాల రైతులు భూసేకరణను వ్యతిరేకిస్తూ భూములివ్వబోమంటూ కోర్టుకు వెళ్లారు. స్టే తెచ్చారు. దీంతో వరద కాల్వ పనులు ఆగిపోయాయి. ఇప్పుడు టీడీపీ ప్రభుత్వంలో వరద కాల్వ పనులకు కదలిక తీసుకురావాలని ప్రయత్నిరస్తున్నా ముందుకు సాగడం లేదు. ప్రొద్దుటూరు పట్టణానికి దూరంగా, రైల్వేస్టేషన్‌కు ఆవలివైపున, పాత డైవర్షన్ చానల్‌ను కలుపుతూ భూసేకరణను తగ్గిస్తూ వరద కాల్వ అలైన్‌మెంట్‌ను మార్చినా కొంతమంది రైతులు అడ్డుకుంటుండడంతో పనులు సాగడంలేదు. వరద కాల్వలో భూములు కోల్పోయే రైతులు రెండు వర్గాలుగా చీలిపోయారు. ఒకవర్గం రైతులు మెరుగైన ప్యాకేజీతో ఎకరాకు రూ.12 లక్షలతో భూములివ్వడానికి అంగీకరించారు మరోవర్గం రైతులు తాము భూములిచ్చేది లేదంటూ గట్టిగా వ్యతిరేకిస్తున్నారు. భూసేకరణపై ఈనెలలో రెండుసార్లు రెవెన్యూ, భూసేకరణ, నీటిపారుదల శాఖ అధికారులు రైతులతో సమావేశమయ్యారు. రైతుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. సబ్‌రిజిస్ట్రార్, మార్కెట్ విలువకన్నా అధికంగా పరిహారం ఇస్తామన్నారను. ఇందుకు కొంతమంది రైతులు సమ్మతి, మరికొందరు అసమ్మతి తెలుపడంతో సమస్య ఏర్పడింది.

తెలుగు మీడియాన్ని కొనసాగించాలి



ఆర్‌ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న విద్యార్థులు

ప్రొద్దుటూరు టౌన్: మున్సిపల్ పాఠశాలలో తెలుగు మీడియాన్ని తొలగిస్తూ తెచ్చిన జీవోను ఉపసంహరించుకోవాలని ఆర్‌ఎస్‌ఎఫ్ పట్టణ కన్వీనర్ ఓబులేసు తెలిపారు. తెలుగుమీడియాన్ని కొనసాగించాలని నడింపల్లె, మోడంపల్లె డీబీసీఎస్ మున్సిపల్ హైస్కూళ్లలో విద్యార్థులు తరగతులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా ఇంతవరకు తెలుగు మీడియం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయకపోవడం దారుణమన్నారు. 9, 10 తరగతి విద్యార్థులు ఇంగ్లీషు మీడియంలో పరీక్షలు రాయాలంటే ఎలా రాస్తారని ప్రశ్నించారు. 1వ తరగతి నుంచి విద్యార్థులపై ఇంగ్లీషుమీడియం రుద్దడం హాస్యాస్పదమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తెలుగుమీడియం పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని కోరారు. ఆర్‌ఎస్‌ఎఫ్ నాయకులు ముని, రాజు పాల్గొన్నారు.

ఇనాంభూములకు పట్టాలు చెల్లవు

ప్రొద్దుటూరు కల్చరల్: ఇనాం భూములకు పట్టాలకు చెల్లవని తహసీల్దారు వెంకటరెడ్డి అన్నారు. రైతుసేవలో రెవెన్యూ సదస్సును గురువారం స్థానిక పాతమార్కెట్‌లో ఉన్న గ్రామచావిడి ఆవరణంలో రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేశారు. రామక్రిష్ణారెడ్డి అనే వ్యక్తికి చెందిన 4-1సర్వే నెంబరులో గల భూమిని వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయాలని తహసీల్దారుకు వినతిపత్రాన్ని అందజేశారు. మరో రైతు పాసుబుక్కులో సర్వే నెంబరు తప్పుగా ఉందని మార్పు చేయాలని తహసీల్దారుకు విన్నవించారు. ప్రదీప్‌కుమార్ అనే రైతుకు 86లో 33సర్వే నెంబరులో 3ఎకరాల 3సెంట్లు, 2ఎకరాల 10 సెంట్లు భూమికి పట్టాదారు పాసు బక్కు ఇవ్వాలన్నారు. అన్నదమ్ముల భాగపరిష్కారమైందని పట్టాదారు పాసుబక్కు ఇవ్వలేదని తహసీల్దారుకు విన్నవించారు. ఈసమస్యను తహసీల్దారు వెంకటరెడ్డి, వీఆర్వో రాజశేఖర్‌రెడ్డితో చర్చించి పాసుబుక్కు మంజూరు చేస్తామన్నారు. మరో రైతు ఇనాంభూమిపై వినతిపత్రం ఇవ్వగా వాటికి రిజిస్ట్రేషన్ చేయరన్నారు. సంస్థాగత భూములైన ఇనాం భూములు ప్రైవేటు ఆస్తాకాదా అనేది తహసీల్దారు సదస్సులో స్పష్టం చేశారు. ఇనాంభూములపై 2013లో చట్టసవరణ చేశారని పట్టాలు ఇచ్చినా చెల్లవని ఆచట్టంలో నమోదు చేసినట్లు తహసిల్దారు వెల్లడించారు. సర్వేయర్ గురివిరెడ్డి, ఆర్ఐ నాగమోహన్‌రెడ్డి, విఆర్వోలు మస్తాన్, శివారెడ్డి, బాదుల్లా పాల్గొన్నారు.

నేడు సామూహిక వరలక్ష్మీ వ్రతం

ప్రొద్దుటూరు టౌన్: వరలక్ష్మి వ్రతం సందర్భంగా శుక్రవారం వైఎంఆర్ కాలనీలోని శ్రీసరస్వతి విద్యామందిరంలో సామూహిక వరలక్ష్మివ్రతం నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విమల ఒక ప్రకటనలో తెలిపారు. వరలక్ష్మివ్రతం నిర్వహించడం వలన సౌభాగ్యం కలుగుతుందని, దారిద్ర్యం, ఈతిబాధలు తొలగి సుఖశాంతులు కలుగుతాయని పేర్కొన్నారు. మహిళలు వరలక్ష్మివ్రతంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని పేర్కొన్నారు.

సినిమా గైడ్

ప్రొద్దుటూరు

సుధ :	గౌతమ్‌నంద
వెంకటేశ్వర :	గౌతమ్‌నంద
బీవీఎస్:	బాహుబలి-2
ఆరవేటి:	మాయామహల్
అర్చన	: తల్లా పెళ్లామా
చాంద్	: అంధగాడు
సినీ హబ్: స్క్రీన్-1:	ఫిదా
స్క్రీన్ -2	: దువ్వాడ జగన్నాథం
స్క్రీన్ -3	: వాసుకి

హలో.. ఆంధ్రజ్యోతి


Hello Andhra Jyothi

● మీకు సమస్యలుంటే ఈ కింది నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు.

- ● ప్రొద్దుటూరు - 9985411190
- ● పుట్టపర్తి సర్కిల్, - 9000885325
- ● క్రైం - 9490633105
- ● కల్చరల్ - 9966349431
- ● టౌన్ - 9866885470
- ● ప్రొద్దుటూరు అర్బనx -8341751401
- ● రాజుపాళెం - 9642093626

రాచమల్లూ.. తాగునీటికి అడ్డుపడవద్దు

● మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పుల్లయ్య



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పుల్లయ్య

ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్: ప్రొద్దుటూరు వైసీపీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ప్రొద్దుటూరు ప్రజల తాగునీటికి అడ్డుకుంటున్నాడని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య ఆరోపించారు. వారు స్థానిక టీడీపీ నాయకులతో కలిసి గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రొద్దుటూరు ప్రజల దాహార్తిని తీర్చేందుకు కుందూ-పెన్నా నదుల అనుసంధాన వరద కాల్వ మంజూరైందన్నారు. వరద కాల్వ నిర్మాణాన్ని రాచమల్లు అడ్డుకుంటున్నారన్నారు. రాజుపాళెం, ప్రొద్దుటూరు మండలాలకు చెందిన తన అనుయాయులైన కొంతమంది రైతులతో వరద కాల్వకు భూములు ఇవ్వకుండా రెచ్చగొడుతున్నారన్నారు. వారితో కోర్టులో కేసులు వేయించాడన్నారు. మార్కెట్ ధరకన్నా భూములకు రెట్టింపు పరిహారాన్ని ప్రకటించినా ఎకరాకు రూ.11 లక్షలు ఇస్తామంటున్నా రైతులను భూములివ్వనీయకుండా అడ్డుపడుతున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయం చైర్మన్ పల్లా శంకర్, పార్టీ ప్రొద్దుటూరు రూరల్ మండల అధ్యక్షుడు నాగమునిరెడ్డి, పార్టీ నాయకులు ఎర్రన్న, సిద్దయ్య, సత్యం, రాజుపాళెం మండలం పార్టీ అధ్యక్షుడు కొర్రపాడు రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

6న వాసవీ మాత సంకీర్తనలు

ప్రొద్దుటూరు టౌన్: శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో 6వ తేదీ వాసవీమాత సంకీర్తనలు ఏర్పాటు చేసినట్లు ఆర్యవైశ్య సభ అధ్యక్షులు బుశెట్టి రామ్మోహన్‌రావు, కార్యదర్శి మురికి నాగేశ్వరరావులు తెలిపారు. చతుర్మాస వ్రత దీక్షలను పురస్కరించుకుని వాసవీ సిస్టర్స్‌గా ప్రసిద్ధిపొందిన బెంగుళూరుకు చెందిన పామిడి నాగమనోహర్, గరికపాటి జయలక్ష్మి, వెంకట్‌ల వాసవీమాత సంకీర్తనలను శ్రీవామనాశ్రమ మహాస్వామిజీ ఆశీస్సులతో 6వ తేదీ ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేశామన్నారు. భక్తులు కుటుంబ సమేతంగా వచ్చి గీతాలాపన విని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

అందానికే... హౌసింగ్‌బోర్డు కాలనీ

అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ ● వర్షం వస్తే ఇళ్లలోకి నీరు


డ్రైనేజీలో పడిపోయిన గోడ


అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ

కడప, ప్రకాష్‌నగర్: నగరంలోని హౌసింగ్‌బోర్డు కాలనీ చూడడానికి అందంగా కనిపిస్తుంది. ఈ కాలనీలో ఉద్యోగులు, వ్యాపారులు, ఉన్నతస్థాయి వర్గానికి చెందిన వారు నివాసం వుంటున్నారు. రోడ్లు, భవనాలు, రాజీవ్‌పార్కు చూపరులకు అందంగానే కనిపిస్తుంది. డ్రైనేజీ వ్యవస్థ వరకు వస్తే దుర్గంధం దుర్వాసనతో దర్శనమిస్తున్నాయి. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వున్నా ఏమాత్రం ఉపయోగపడడం లేదు. ఎప్పుడో కొన్నేళ్ల మునుపు నిర్మించిన చిన్న డ్రైనేజీలు పూడిక తీయకపోవడంతో కొన్ని చోట్ల ఎక్కడ డ్రైనేజీ నీరు అక్కడే నిలిచిపోతుంది. స్థానికులు అనేకమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. రాజీవ్‌పార్కు వెళ్లే రోడ్డు పక్కనే వున్న డ్రైనేజీ పాడుపడింది. అయినప్పటికీ ఆ డ్రైనేజీ గోడల మరమ్మతులు ఇంతవరకూ చేపట్టలేదు. గత వారం రోజుల క్రితం కురిసిన వర్షానికే ఇళ్లలోకి వర్షపునీరు చేరింది. దీంతో కాలనీవాసులు రెండు రోజుల పాటు అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వచ్చింది. డ్రైనేజీలు నిండిపోవడంతో వర్షపునీరు రోడ్లపైకి ప్రవహిస్తుంది. రాజీవ్‌పార్కు రోడ్డు ఎత్తుగా వుండడంతో డ్రైనేజీ నీరు వెళ్లాలంటే పై భాగానికి వెళ్లలేక ఎక్కడికక్కడ నిలిచిపోతుంది. దీంతో స్థానిక ప్రజలు అనేక సమస్యలు పడుతున్నారు. డ్రైనేజీ నీరు నిల్వలు వుండడంతో దోమలు వృద్ధి చెంది జ్వరాల బారిన పడుతున్న వారు అనేకం. దోమల నివారణకు ఫాగింగ్ కానీ, డ్రైనేజీల శుభ్రపరచడం కానీ చేయడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఇప్పటికైనా నగరపాలక అధికారులు స్పందించి డ్రైనేజీల సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

వర్షం వస్తే ఇళ్లలోకి వర్షపునీరు

కొద్దిపాటి వర్షం వచ్చినా ఆ నీరు ఇళ్లలోకి చేరుతుంది. గత వారంలో కురిసిన వర్షానికి ఇళ్లలోకి వర్షపునీరు వచ్చాయి. మూడురోజులుగా నీళ్లతో అనేక ఇబ్బందులు పడ్డాం. డ్రైనేజీలలో నీరు బయటకు పోవడం లేదు. నగరపాలక అధికారులు పరిశీలించి కొత్త డ్రైనేజీలను నిర్మించాలి.

- చంద్రమోహన్‌దాస్, స్థానికుడు



దోమల బెడద ఎక్కువగా వుంది

మా కాలనీలో దోమల బెడద అధికంగా వుంది. పగలు, రాత్రి తేడా లేకుండా దోమలు కుడుతుంటాయి. దీంతో జ్వరాలు తదితర వ్యాధులు వ్యాపిస్తున్నాయి. సాయంత్రం వేళల్లో ఫాగింగ్ చేస్తే కొంతమేరకు దోమలను నివారించవచ్చు. ఫాగింగ్ చేయడానికి డ్రైనేజీల్లో ఆయిల్‌బాల్స్ గానీ చేయడం లేదు.

- దండు ఉషారాణి, స్థానికురాలు



రుణాలకు బ్యాంకర్లు సహకరించడం లేదు

● టెలీకాన్ఫరెన్స్‌లో సీఎంకు వివరించిన హరిప్రసాద్

కడప, సెవెన్‌రోడ్స్: ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపులకు రుణాలు మంజూరు చేస్తున్నా బ్యాంకర్ల నుంచి సహకారం అందక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీఎం చంద్రబాబునాయుడుకు టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.హరిప్రసాద్ వివరించారు. గురువారం సీఎం టెలీకాన్ఫరెన్స్ ద్వారా పార్టీ జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జిలతో మాట్లాడారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ ఎన్నో యూనిట్లు మంజూరు చేసినా బ్యాంకర్లు ముందుకు రాకపోవడంతో లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరడం లేదని దీంతో ప్రజలు అసంతృప్తి, అసహనం వ్యక్తం చేస్తున్నారని సీఎం దృష్టికి తెచ్చారు. సీఎం స్పందిస్తూ ఈ విషయమై త్వరలో బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తామని చెప్పారు. శ్రీకృష్ణదేవరాయల జయంతిని అధికారికంగా నిర్వహించాలని సీఎంను కోరారు. ఇప్పటికే అధికారికంగా నిర్వహిస్తున్నామని సీఎం చెప్పగా అనంతపురం జిల్లాలో మాత్రమే నిర్వహిస్తున్నారని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తే బాగుంటుందని పేర్కొన్నారు. ఈ విషయమై త్వరలో నిర్ణయం తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు.

దురాచారాలు రూపు మాపేందుకే దారుల్‌ఖాజా


సమావేశంలో మాట్లాడుతున్న దారుల్ ఖాజా నాయకులు

కడప, అర్బన్ : ముస్లిం సమాజంలో నెలకొని వున్న దురాచారాలను రూపు మాపేందుకే దారుల్‌ఖాజా ఏర్పడిందని దారుల్‌ఖాజా జిల్లా ఉపాధ్యక్షుడు అక్బర్‌ఆలీ రషాది, ఇస్‌హక్ అలీలు అన్నారు. స్థానిక అల్మాస్‌పేటలోని జామియాతుస్సాలిహాత్ మదరసాలో గురువారం దారుల్ ఖాజా జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇస్లాంలో వివాహాన్ని అతి సులువుగా అతి తక్కువ ఖర్చుతో చేసుకునేందుకే అనుమతి ఉందని, అయితే ఆడంబరాలు, వరకట్నం, వృధా ఖర్చులకు తావు లేదన్నారు. నేడు ఈ దురాచారాలను ముస్లింలు కొందరు ఫ్యాషన్‌గా చేసుకున్నారన్నారు. వీటికి వ్యతిరేకరంగా ప్రచారాలను దారుల్ ఖాజా నిర్వహించాలని తీర్మానించామన్నారు. భారతదేశం లౌకిక దేశమని శాంతి సహనానికి మారుపేరన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని 10 నియోజకవర్గాల సభ్యులు, షబ్బీర్ ఎన్జీవో, జబ్బార్, మస్తాన్ సాహెబ్ జిలానీ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకోవాలి

కడప, స్పోర్ట్స్: మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బనరసయ్య విద్యార్థులకు సూచించారు. గురువారం కళాశాల ఆవరణలో ఎన్‌సీసీ, ఎన్‌ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ గ్రామంలో ప్రజలకు అవగాహన తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ, ఎన్‌ఎస్ఎస్ అధికారులు డాక్టర్ నీలయ్య, డాక్టర్ మహేష్, డాక్టర్ చెన్నకేశవరెడ్డి, డాక్టర్ నాగభూషణంరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.


స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్‌సీసీ, ఎన్‌ఎస్ఎస్ విద్యార్థులు

ఉద్దానం కిడ్నీ బాధితుల పెన్షనర్లకు భవన నిర్మాణ సంక్షేమ మండలి నిధులా ?

● నల్ల రిబ్బన్లతో భవన నిర్మాణ కార్మికుల నిరసన

కడప, అర్బన్ : శ్రీకాకుళం జిల్లా ఉద్దానం కిడ్నీ బాధితుల పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి నిధులు ఇవ్వాలని జారీ చేసిన మెమోను తక్షణం ఉపసంహరించుకోవాలని గురువారం భవన నిర్మాణ కార్మికులు మూతికి నల్లరిబ్బన్లు ధరించి రవీంద్రనగర్‌లోని కార్మికుల అడ్డా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నగర కార్యదర్శి కేసీ బాదుల్లా మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్దానం కిడ్నీ బాధితులను ప్రభుత్వం ఆదుకోవడం హర్షించదగ్గ విషయమే అయినప్పటికీ, ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి లింగన్న మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులనుద్దేశించి సంక్షేమ నిధులను ఇష్టానుసారంగా దారి మళ్లించడం సరికాదన్నారు. 1996 కార్మిక చట్టం ప్రకారం భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారానే లబ్ధి కార్మికులకు ఇవ్వాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కార్మికులు మస్తాన్, చంద్ర, బాషా, నరసింహులు, బ్రహ్మయ్య, సుబ్బరాయుడు, శ్రీనివాసులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న కార్మికులు

జిల్లా అభివృద్ధి కోసమే ఉక్కు ఫ్యాక్టరీ

● ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి

కడప, అర్బన్ : ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు ఏ ఒక్కరి కోసం కాదని, జిల్లా ప్రజల అభివృద్ధి కోసమే అని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి అన్నారు. గురువారం ఉక్కు దీక్షలు 28వ రోజుకు చేరాయి. దీక్షలను ప్రారంభించి ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే చెప్పాయని, నెరవేర్చడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నాయో చెప్పాలన్నారు. ఈ ఉద్యమానికి టీడీపీ ప్రజా ప్రతినిధులు, జిల్లాలోని ప్రధాన ప్రతిపక్ష రాజకీయ నాయకులు, అన్ని విద్యార్థి, మహిళా ప్రజా సంఘాలు కలిసి రావాలన్నారు. అప్పుడే ఈ ఉద్యమం ఉధృతరూపం దాల్చి పరిశ్రమ స్థాపనకు నాంది పలుకుతుందన్నారు. ఈ నిరాహార దీక్షలు ప్రారంభమై 28 రోజులు అవుతున్నా అధికార ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కడపలో ఉక్కు పరిశ్రమ స్థాపిస్తే 30 వేల మందికి ఉద్యోగావకాశాలు, లక్ష మందికి పరోక్ష ఉపాధి దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అందరు కలిసిరావాలని పిలుపునిచ్చారు. దీక్షల్లో రాజు ఆధ్వర్యంలో శంకరయ్య, వెంకటయ్య, రవికుమార్, నవీన్ , కిరణ్, ప్రతాప్‌రెడ్డి, వెంకటేశ్ లు కూర్చున్నారు.


దీక్షలను ప్రారంభించిన ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి

గుడిబండగా మారుతున్న వంట గ్యాస్

రామాపురం: కేంద్ర ప్రభుత్వం ఇష్టం వచ్చినట్లు పెంచుతున్న వంట గ్యాస్ ధరలు సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు గుడిబండగా మారుతుందని సీపీయం మండలశాఖ కార్యదర్శి శివరాంప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు రోజు రోజుకు వంట గ్యాస్ వాడకం పెనుభారం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.

సేవా గుణాన్ని పెంపొందించుకోవాలి

● ఆర్‌జేడీ బండపల్లి ప్రతాప్‌రెడ్డి

రాయచోటిటౌన్: విద్యార్థులతో పాటు ప్రతి ఒక్కరూ చిన్ననాటి నుంచే సేవా గుణాన్ని అలవర్చుకోవాలని పాఠశాల విద్య ప్రాంతీయ విద్యా సంచాలకులు (ఆర్‌జేడీ) ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వార్థం విడనాడి సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రతిభా జూనియర్ కళాశాల కరస్పాండెంట్ శివగంగిరెడ్డి రూ.10 వేలు విలువ గల మైక్‌సెట్‌ను ఆర్‌జేడీ చేతుల మీదుగా పాఠశాలకు అందజేశారు. ప్రతి ఒక్కరూ దాత శివగంగిరెడ్డిని స్ఫూర్తిగా తీసుకుని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని కోరారు. అలాగే మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించుకుని పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాల ఆవరణంలో పూలమొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవరాజులరెడ్డి, పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు శ్రీనివాసరాజు, ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, రెడ్డిగోపాల్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ శ్రీనివాసకుమార్‌రాజు, ప్రిన్సిపాల్ సహదేవరెడ్డి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ యూసుఫ్‌అలీఖాన్, మానవత స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షుడు బ్రహ్మానందరెడ్డి, టీడీపీ నాయకుడు కారంశెట్టి గిరి, వ్యాయామ ఉపాధ్యాయులు నరసరాజు, వైఎస్ఆర్ టీఎఫ్ రాష్ట్ర నాయకుడు రెడ్డెప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీఈటీల వినతి

గురువారం ఆర్‌జేడీ ప్రతాప్‌రెడ్డి రాయచోటికి వచ్చిన సందర్భంగా పీఈటీలు మనోహర్‌రెడ్డి, లక్ష్మినారాయణ, సోమశేఖర్‌రెడ్డి, వరదరాజు వినతిపత్రం అందజేశారు. జిల్లా వ్యాప్తంగా మూడు విద్యాశాఖ డివిజన్లలోని పలు ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న వ్యాయామ పోస్టుల్లో డీఈవో పూల్‌లో మిగిలి ఉన్న 24 మంది వ్యాయామ ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలన్నారు. కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్నా పీఈటీలు లేక వ్యాయామ విద్యకు నోచుకోవడం లేదని, మరికొన్ని పాఠశాలలకు అసలే వ్యాయామ ఉపాధ్యాయులు లేరన్నారు. కావున మిగిలి ఉన్న పీఈటీలను వెంటనే సర్దుబాటు చేసి ఉన్నత పాఠశాలల్లో వ్యాయామ విద్యను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.



ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఆర్‌జేడీ చేతుల మీదుగా మైక్‌సెట్టు వితరణ చేస్తున్న దృశ్యం.. పూలమొక్కలు నాటుతున్న ఆర్‌జేడీ, తదితరులు.. వినతిపత్రం అందజేస్తున్న పీఈటీలు

బిడ్డకు మొదటి టీకా ముర్రుపాలే


మాట్లాడుతున్న సూపర్‌వైజర్ సుబ్బలక్షుమమ్మ

రామాపురం: పుట్టిన బిడ్డకు మొదటి టీకా ముర్రుపాలేనని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సుబ్బరత్నమ్మ, గుర్రమ్మ అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గురువారం మండలంలోని ఉడుంవారిపల్లె, సూర్యనారాయణపురం అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ముర్రుపాలతో పాటుగా ఆరు నెలల వరకు తల్లిపాలు పట్టించారు. దీంతో శిశువు ఆరోగ్యవంతంగా ఉంటాడని, శిశుమరణాలు తగ్గిపోతాయన్నారు. తల్లికి రొమ్ముక్యాన్సర్, గర్భాశయ వ్యాధులను నివారించుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రహబిన్, పవనకుమారి, విజయ, సుజాత, గర్భిణులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

తల్లిపాలే పిల్లలకు శ్రేయస్కరం

గాలివీడు: చిన్నపిల్లలకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని అంగన్వాడీ సూపర్‌వైజర్ శారదమ్మ పేర్కొన్నారు. గురువారం గరుగుపల్లె గ్రామం పెద్దపల్లె, పూజలవాండ్లపల్లెలో తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. ముర్రుపాలు చిన్నపిల్లలకు రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయన్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అమలవుతున్న అమృత హస్తం వంటి పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త ఇరగమ్మ, ఆయాలు, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పక్కా గృహాలు

గాలివీడు: మండలంలో దారిద్ర్యరేఖకు దిగువనున్న పేదవర్గాల్లో అర్హులందరికీ పక్కా గృహాలు మంజూరు చేయడం జరుగుతుందని తహసీల్దార్ భవానీ, ఎంపీడీవో వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. గురువారం గోపనపల్లె, ప్యారంపల్లె గ్రామాల్లో తహసీల్దార్ ఆధ్వర్యంలో, పూలకుంట, బోరెడ్డిగారిపల్లెల్లో ఎంపీడీవో ఆధ్వర్యంలో పక్కా గృహ లబ్ధిదారులతో గ్రామసదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2016లో నిర్వహించిన పల్స్‌సర్వేలో ఇళ్లు లేని వారి పేర్లు నమోదు చేయడం జరిగిందన్నారు. గోపనపల్లెలో 26 మందికి గానూ 23 మందికి, ప్యారంపల్లెలో 12 మందికి గానూ 11 మందిని అర్హులుగా గుర్తించినట్లు తహసీల్దార్ తెలిపారు. బోరెడ్డిగారిపల్లెలో 63 మందికి, పూలకుంటలో 33 మంది పేర్లను గ్రామసభలో తెలిపినట్లు ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో వీఆర్‌వోలు శ్రీనివాసులు, ఈశ్వరయ్య, వెంకటనారాయణ, పంచాయతీ కార్యదర్శి గంగయ్య, సర్పంచ్‌లు బయమ్మ, విమలావతి, మాజీ ఎంపీటీసీ పార్థసారధిరెడ్డి, వర్క్‌ఇన్స్‌పెక్టర్ బ్రహ్మేంద్రరెడ్డి, సిబ్బంది గంగులయ్య తదితరులు పాల్గొన్నారు.

రాయచోటి ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని వినతి

రాయచోటిటౌన్: ప్రతినిత్యం కరువు కాటకాలతో అల్లాడుతున్న రాయచోటి ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని రాయచోటి, చిన్నమండెం మండలాల టీడీపీ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, బెల్లం నరసింహారెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కోరారు. బుధవారం వారు అమరావతిలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో చంద్రబాబును కలిసి వినతిపత్రం అందజేశారు. వర్షాభావం వలన తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడి పంటలు నష్టపోయి వలసలు పోతున్నారని, ప్రభుత్వం శాశ్వత కరువు నివారణ చర్యల్లో భాగంగా హంద్రీ-నీవా ప్రాజెక్టు ద్వారా వెలిగల్లు, శ్రీనివాసపురం రిజర్వాయర్, ఝరికోన ప్రాజెక్టులకు సాగునీరు అందించి రాయచోటి ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు హంద్రీ-నీవాను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు సాగునీటితో పాటు తాగునీటిని కూడా అందిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.


ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేస్తున్న టీడీపీ నేతలు

ఎంఆర్ వ్యాక్సిన్‌తో పిల్లల ఆరోగ్యం పదిలం

రాయచోటిరూరల్: మీజిల్స్, రుబెల్లా వ్యాధుల నుంచి ఎంఆర్ వ్యాక్సిన్‌తో పిల్లల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ప్రధానోపాధ్యాయుడు సురేష్‌బాబు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని శిబ్యాల గ్రామం తురకపల్లె ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య కార్యకర్తలు సరస్వతి, సంధ్యారాణి, ఆశావర్కర్లు రెడ్డెమ్మ, జ్యోతి వ్యాధినిరోధక టీకాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా ఎంఆర్ వ్యాక్సిన్‌ను అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రెడ్డెయ్య, స్వచ్ఛంధ కార్యకర్త భూపతియాదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.


ఎంఆర్ వ్యాక్సిన్లు అందజేస్తున్న దృశ్యం

జియోట్యాగ్‌పై నేడు కౌన్సిలర్లకు సమావేశం

రాయచోటిటౌన్: మున్సిపాలిటీ పరిధిలోని 31 వార్డుల్లో ఉన్న ఇళ్లకు చేపట్టనున్న జియోట్యాగ్ సర్వేపై శుక్రవారం ఉదయం 11 గంటలకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లకు సమావేశం ఉంటుందని కమిషనర్ శివప్రసాద్‌రాజు తెలిపారు. పురపాలకశాఖ ఆదేశాల మేరకు జీఐఎస్ సర్వే చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఇంటి నెంబర్లు మార్పు చేసి శాస్త్రీయ పద్ధతిలో కేటాయించేందుకు ఆర్వీ అసోషియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ సర్వే జరుగుతుందన్నారు. ఈ అవగాహన సదస్సుకు కౌన్సిలర్లతో పాటు చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ తప్పక హాజరుకావాలని కోరారు.

తాగునీటి సమస్యను తీర్చాలి

లక్కిరెడ్డిపల్లె: లక్కిరెడ్డిపల్లె కమ్యూనిటీ ఆసుపత్రిలో తాగునీరు లేక రోగులు నానా ఇబ్బందులు పడుతున్నారని, తాగునీటి సమస్యను పరిష్కరించాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు సిద్దిగాళ్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిలో ఆసుపత్రిలో మందు బిల్లలు మింగడానికి గుక్కెడు నీళ్ల లేకపోవడం చాలా దారుణమన్నారు. రాత్రివేళల్లో బయట లైట్లు లేక రోడ్డు సరిగ్గా లేక రోగులు ఆసుపత్రికి రావాలంటే నరకం అనుభవిస్తున్నారన్నారు. ఎన్నోసార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదని, సమస్యలు పరిష్కారం కాకపోతే ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు కొనసాని రాజారెడ్డి, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

వర్షం కోసం కప్పలమ్మ గ్రామోత్సవం


కప్పలమ్మకు గ్రామోత్సవం చేస్తున్న దృశ్యం

గాలివీడు: మండలంలోని నూలివీడు గ్రామంలో వర్షం కురవాలని కప్పలమ్మకు పూజలు చేసి గ్రామోత్సవం నిర్వహించారు. గురువారం ఉదయాన్నే ముత్తైదు మహిళలు బావుల్లోని కప్పలమ్మకు పూజలు చేసి వేపాకుతో వాహనం తయారు చేసి అందులో కప్పలమ్మను ఉంచి పూజలు చేశారు. అనంతరం కొండ్రెడ్డిగారిపల్లె, శ్రీనివాసపురం, బోడిసానివాండ్లపల్లెల్లో ఇంటింటికి తిరిగి గ్రామోత్సవం నిర్వహించారు. సాయంత్రం కప్పలమ్మ తల్లిని బావుల్లో వదిలేశారు.

పాఠశాలకు డుమ్మా కొడితే కఠిన చర్యలు


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో చక్రేనాయక్

లక్కిరెడ్డిపల్లె: ఉపాధ్యాయులు పాఠశాలలకు డుమ్మా కొడితే కఠిన చర్యలు తప్పవని ఎంఈవో చక్రనాయక్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని దేవళంపల్లె ఎంపీపీ పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించాలని, ఒకరోజు మధ్యాహ్న భోజనం ఆపేశారన్న విషయంపై తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారని, ఈ విషయంపై హెచ్‌యం మల్లయ్యను అడగగా వంట ఏజెన్సీకి ఆరోగ్యం సరిగ్గా లేకపోవడంతో ఒకపూట భోజనం చేయలేకపోయామని వివరణ ఇచ్చారు. ప్రతిరోజు ఖచ్చితంగా పిల్లలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని, ఒకవేళ వంట ఏజెన్సీకి ఆరోగ్యం బాగలేకపోతే వేరే వారితో వంట చేయించి పెట్టాలన్నారు. చాలా మంది ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని, ఎలాంటి అనుమతులు లేకుండా లక్కిరెడ్డిపల్లెలో ఉంటున్నారని, అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయనీలు పాల్గొన్నారు.

ఆటో బోల్తా - మహిళకు తీవ్రగాయాలు

గాలివీడు: మండలంలోని ప్యారంపల్లె వద్ద గాలివీడు-కోనంపేట ప్రధాన రహదారిపై గురువారం ఆటో బోల్తాపడి సరోజమ్మ అనే మహిళకు తీవ్రగాయాలయ్యాయి. గురువారం జీవాల సంతలో సరోజమ్మ, ఆమె భర్త ఓబయ్య పొట్లిని కొనుగోలు చేసి వెళుతుండగా ఆటో బోల్తాపడింది. సరోజమ్మది చక్రాయపేట మండలం సురభి గ్రామం వరికుంటపల్లె. క్షతగాత్రురాలిని వైద్య చికిత్సల నిమిత్తం రాయచోటికి తరలించారు. ఈ సంఘటనపై పరిశీలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మంజునాథ్ తెలిపారు.

రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి

బద్వేలు టౌన్ : అమరావతిలో మౌలిక వసతుల కోసం రూ.30వేల కోట్లు ఖర్చుపెట్టే రాష్ట్ర ప్రభుత్వం, రాయలసీమ కోసం ప్రత్యేక ప్యాకేజి కల్పించాలని ఆర్ఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు జగదీష్ అన్నారు. గురువారం పట్టణంలోని చైతన్య డిగ్రీకళాశాలలో విద్యార్థినీ విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధాని అమరావతిలో జరిగే అభివృద్ధి కోసం రాయలసీమలో ఉన్న ఎర్రచందనాన్ని అమ్ముతున్నారన్నారు. రాయలసీమ కోసం ఇంత వరకు ఒక్క రూపాయి కూడా ఖర్చుచేసిన పాపాన పోలేదన్నారు. రాయలసీమలో ఉక్కుపరిశ్రమను ఏర్పాటు చేస్తే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని, ఉక్కుఫ్యాక్టరీని త్వరగా ప్రారంభించి నిరుద్యోగులను ఆదుకోవాలన్నారు.

బేతాయిపల్లెను భయపెడుతున్న సమస్యలు

గోపవరం : మండలంలోని బేతాయిపల్లెలో సమస్యలు చుట్టుముట్టాయి. ప్రధానంగా తాగునీరు, పారిశుధ్యసమస్య ఎక్కువగా ఉందని, ఈరెండు విషయాల్లో అధికారులు పెద్దగా స్పందించిన దాఖలాలు లేవని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. వేసవి నుంచి తాగునీటి సమస్య కొనసాగుతుంది. మధ్యలో కొన్ని మరమ్మతులు చేసి సమస్య తీర్చినప్పటికీ గత కొన్ని రోజులుగా తాగునీటి సమస్య మళ్లీ పునరావృతమైందని, పొలాల్లోని బోరుబావుల వద్దకు వెళ్లి తాగునీటిని తెచ్చుకోవాల్సి వస్తోందని గ్రామస్థులు వాపోతున్నారు. ఇక పారిశుధ్య విషయానికి వస్తే, డ్రైనేజీలు సక్రమంగా లేకపోవడంతో మురుగునీరు, చెత్తా, చెదారం, ఇళ్లచుట్టూ చేరి దోమలు ఉత్పత్తి అయ్యేందుకు ఆవాసాలుగా మారాయి. దీంతో దోమలుకుట్టి ఎక్కడ వ్యాధుల బారిన పడాల్సి వస్తోందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు విషయాలపైన అధికారులు దృష్టిసారించి, తాగునీరు, పారిశుధ్య సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



డ్రైనేజీలు లేకపోవడంతో ఇళ్ల చుట్టూ ఉన్న మురుగు

దోమలతో వేగలేకున్నాం



పారిశుధ్య సమస్య వలన దోమలు విపరీతంగా పెరిగిపోయాయి, ఇబ్బందులు పడుతున్నాం. వీటి వలన వ్యాధులు వచ్చే అవకాశం ఉంది, దోమల నివారణకు ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. గ్రామంలో బ్లీచింగ్‌చల్లి, ఫాగింగ్‌చేసి దోమల భారి నుంచి తప్పించాలి.

-రామ్మోహన్‌రెడ్డి, బేతాయిపల్లె

ఎంఆర్ టీకా పిల్లలకు వరం

బద్వేలు టౌన్ : ప్రాణాంతకమైన తట్టు, రూబెల్లా వ్యాధుల నివారణకు సంబంధించిన ఎంఆర్‌టీకా పిల్లలకు వరంలాంటిదని ప్రాథమిక వైద్యాధికారి చంద్రహాస్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని చైతన్యస్కూల్లో విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకేటీకా ద్వారా తట్టు, రూబెల్లా వ్యాధుల నుంచి పిల్లలను రక్షించుకోవచ్చున్నా రు. సెప్టెంబర్ 8వ తేదీ వరకు 9నె లల పిల్లల నుంచి 15 సంవత్సరాలలోపు చిన్నారులకు ఎంఆర్‌టీకా వేస్తామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు అపోహలు వీడి, తమ పిల్లలకు ఎంఆర్‌టీకా వేయించాలన్నారు.



విద్యార్థులకు ఎంఆర్‌టీకాలు వేస్తున్న డాక్టర్ చంద్రహాస్‌రెడ్డి

ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు అందించాలి

బద్వేలు : పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు అందించాలని ఇనX చార్జి డీఎంహెచX ఓ మోక్షేశ్వరుడు అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో కాన్పులు సంఖ్య పెంచాలని వైద్యులకు సూచించారు. అలాగే ప్రభుత్వం చేపట్టిన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆసుపత్రిలో 27రకాల వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం అక్కడున్న వైద్యాధికారులకు రోజుకు ఎన్ని ఆపరేషన్లు చేస్తున్నారు, ఎంత మంది రోగులు వస్తున్నారు దానిపై అడిగి తెలుసుకున్నారు. డిప్యూటీ సివిల్‌సర్జనX డాక్టర్ రాంప్రసాద్, వైద్యాధికారి శిరీష, దుర్గాభవాణి, వాసుదేవరెడ్డి పాల్గొన్నారు.



ప్రభుత్వాసుపత్రిని తనిఖీ చేస్తున్న ఇన్‌చార్జి డీఎంహెచ్‌ఓ

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం

గోపవరం : గ్రామీణ ప్రాంతాల్లో భూ సమస్యల పరిష్కారానికి రైతుసేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తహసీల్దార్ నరసింహులు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని బేతాయిపల్లెలో రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. ఈ పంచాయతీలో వివిధ సమస్యలపైన 17అర్జీలు వచ్చాయని, వీటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామన్నారు. గ్రామసభలకు సంబంధించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళుతున్నామని, ఇచ్చిన ప్రతి అర్జీకి రసీదును అందజేస్తున్నామన్నారు. సమస్యలన్నింటినీ తీర్చి గ్రామాల్లో భూ సమస్యలు లేకుండా చూస్తామన్నారు. అలాగే గ్రామంలో హౌసింగ్ సాధికారక సదస్సు కూడా తహసీల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈపంచాయతీలో ఇళ్లులేని వారిని 124మందిని గుర్తించగా, అందులో 40మంది సదస్సుకు హాజరై, వివరాలను అందజేశారు. మిగిలిన వారు మూడు రోజుల్లో తమ వివరాలను అందజేస్తే పక్కా గృహాలు మంజూరయ్యేలా కృషి చేస్తామని హౌసింగ్ ఏఈ రఫికుద్దీనX పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ దస్తగిరి, ఆర్ఐ హరి, సర్వేయర్ ఓబయ్య, వీఆర్వో నరసింహులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతి ప్రతం అందజేస్తున్న రామ్మోహన్‌రెడ్డి

ముర్రుపాలు అమృతంతో సమానం

బద్వేలు : పుట్టిన బిడ్డకు ముర్రుపాలు అమృతంతో సమానమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుశీలమ్మ పేర్కొన్నారు. మండలంలోని కోనసముద్రంలో గురువారం అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిడ్డపుట్టిన గంటలోపు తల్లి ముర్రుపాలు పట్టించడం వలన వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందన్నారు. అలాగే పట్టణంలోని కుమ్మరికొట్టాలలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక అంగన్వాడీ కేంద్రం నుంచి పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వెంకటసుబ్బమ్మ, అంగన్వాడీ కార్యకర్త మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

బద్వేలు టౌన్ : రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు చిన్ని అన్నారు. గురువారం సీఐటీయూ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజాసమస్యలను గాలికి వదిలేసి నంద్యాల ఎన్నికల ప్రచారంలో మంత్రులు పాల్గొనడం సిగ్గుచేటన్నారు.

రెవెన్యూ సమస్యలు పరిష్కరించేందుకే సదస్సులు

పోరుమామిళ్ల : రైతుల భూములకు సంబంధించి రెవెన్యూ పరమైన సమస్యలను పరిష్కరించేందుకే సదస్సులు నిర్వహిస్తున్నట్లు పోరుమామిళ్ల తహసీల్దార్ శేషారాంసింగ్ అన్నారు. గురువారం మండలంలోని చెర్లోపల్లె పంచాయతీలో రెవెన్యూసదస్సులు నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ అధికారులను స్వయంగా రైతుల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకే ప్రభుత్వం సదస్సులను నిర్వహిస్తుందన్నారు. ఈసదస్సులో 29మంది రైతులు తమ సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సర్పంచX భైరవప్రసాద్, ఆర్ఐ దక్షణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



టేకూరుపేటలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్న తహసీల్దార్ శేషారాంసింగ్

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలి



నిరసన వ్యక్తం చేస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు

బద్వేలు : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేసి, వారిని అన్ని విధాలా ఆదుకోవాలని ఏఐటీయూసి జిల్లా సహకార్యదర్శి ఎస్. మహబూబ్‌బాష పేర్కొన్నారు. గురువారం బిల్డింగ్ కనX స్ట్రక్షనX సంక్షేమబోర్డులో ఉండే నిధులను వేరేవాటికి వాడుకోవడంపట్ల కార్మికులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణకార్మికుల సంక్షేమబోర్డులో ఉండే నిధులను ముఖ్యమంత్రి కిడ్నీ వ్యాధుగ్రస్థుల కోసం వాడుకోవడం సరైందికాదని ఆయన పేర్కొన్నారు. కార్మికులు కష్టపడి పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారని, టీడీపీ ప్రభుత్వం కార్మికుల కడుపుకొట్టడం దారుణమన్నారు. కిడ్నీ వ్యాదులకు అవసరమైతే ప్రభుత్వం ఇతర నిధులు మంజూరు చేసి వారిని ఆదుకోవాలన్నారు. కార్మికుల నిధులను పక్కదారి పట్టించడం దారుణమన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసి ఏరియా కార్యదర్శి ప్రసాద్, కార్మికసంఘం నాయకులు వెంకటయ్య, రమణయ్య, క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

గృహనిర్మాణశాఖ ఆధ్వర్యంలో గ్రామసభ

పోరుమామిళ్ల : ప్రభుత్వ గృహాల మంజూరుకు ప్రజలు దరఖాస్తులు చేసుకునేందుకు గృహనిర్మాణశాఖ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గురువారం మండలంలోని ముసల్‌రెడ్డిపల్లె పంచాయతీలో జరిగిన ఈగ్రామసభలో ఎంపీడీఓ రామక్రిష్ణయ్య, హౌసింగ్ ఏఈ రమేషలు పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామంలో గతంలో ఎంత మందికి గృహాలు మంజూరయ్యాయి, మంజూరు కాని వారు ఎంత మంది ఉన్నారు. అర్హులు ఎంత మంది, అనర్హులు ఎంత మంది అనే అంశాలపై గ్రామసభలో చర్చించారు. అనంతరం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

నేడు వరలక్ష్మీదేవీ వ్రతం

పోరుమామిళ్ల : పట్టణంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీమహాలక్ష్మీదేవి ఆలయం సన్నిధిలో వరలక్ష్మీదేవి వ్రతం నిర్వహిస్తున్నట్లు వేణుగోపాలస్వామి దేవస్థాన కమిటీ కార్యవర్గ సభ్యులు పెసల నరసింహులు తెలిపారు.

శుక్రవారం ఉదయం 7గంటలకు అమ్మవారికి అభిషేకం, 10.15 గంటలకు వరలక్ష్మీ దేవి వ్రతం, అనంతరం తీర్థప్రసాదాలు, ఉచితభోజనవసతి కలదని ఆయన పేర్కొన్నారు. భక్తులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

బద్వేలు	9885304960
బద్వేలుటౌనX	9640614371
బద్వేలు రూరల్	9989552974
పోరుమామిళ్ల	9441284007
కలసపాడు	9491946171
కాశినాయన	9985408967
గోపవరం	8374482744
బి.కోడూరు	9441815476
అట్లూరు	8142454286

సినిమా గైడ్

బద్వేలు	
శేఖర్	: గౌతమ్‌నంద
నౌషాద్	: ఫిదా
లక్ష్మీనరసింహ	: నిన్నుకోరి
పోరుమామిళ్ళ	
వెంకటేశ్వర	: ఫిదా
దేశాయి	: గౌతమ్‌నంద

పేదల విద్యాభివృద్ధికి మేము సైతం

● ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి 'పోలీసు' భాగస్వామ్యం




విద్యార్థులతో ముచ్చటిస్తున్న సీఐ వెంకటశివారెడ్డి

ప్రొద్దుటూరు క్రైం : మేము సైతం అంటూ ప్రొద్దుటూరు ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటశివారెడ్డి నేతృత్వంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములయ్యారు. డీజీపీ సాంబశివరావు అదేశానుసారం స్థానిక పవర్‌హౌస్‌రోడ్డులోని ఊటూకూరు వీరయ్య ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సీఐ వెంకటశివారెడ్డి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ తరపున 20 రోజుల క్రితం దత్తత తీసుకుని, ఆ పాఠశాల అభివృద్ధికి శ్రీ కారం చుట్టారు. గురువారం సీఐ వెంకటశివారెడ్డి, ఎస్ఐ చిన్నపెద్దయ్యలు తమ సిబ్బందితో కలిసి ఆ పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. అంతకు వారం రోజుల ముందు పాఠశాలకు రం గులు వేయించారు. ఈ సందర్భంగా సీఐ పాఠశాల అధ్యాపకులను, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాలను ఎంతో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆ బాధ్యతను అందరూ తీసుకోవాలన్నారు. గతంలో పాఠశాలలో అల్లరి మూకలు చేరి, పాఠశాల వాతావరణంకు భంగం కల్గించేవారని, ప్రస్తుతం ఆ పరిస్థితులు లేకుండా చేశామన్నారు. పాఠశాల ముగిసాక ఎవ్వరు కూడా లోపలికి ప్రవేశించకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నాటిన మొక్కలకు ప్రతి రోజు నీళ్లు పోసి పోషించాలని విద్యార్థులకు బాధ్యత అప్పగించారు. అలాగే తరగతి గదుల్లో ఫ్యాన్లు లేవని, వీటి విషయంగా దాతల సహకారంతో ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తామని సీఐ వెంకటశివారెడ్డి తెలిపారు. పాఠశాల పవిత్రతకు భంగం వాటిల్లేందుకు ఎవ్వరు ప్రయత్నించినా తమ దృష్టికి తేవాలని సీఐ చెప్పారు. తాను పోలీసు శాఖలోకి చేరకముందు ఉపాధ్యాయుడినేనని చెబుతూ, ఆ వృత్తిధర్మాన్ని నెరవేర్చే విధంగా ఈ పాఠశాల కోసం పాటుపడతామన్నారు. అంతకు ముందు విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల గురించి, పోలీసుల విధులు, ప్రజల కోసం అందించే సేవల గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ శివప్రసాద్, ఉపాధ్యాయురాలు స్వర్ణ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు మెప్మా ఎండీ రాక



ప్రొద్దుటూరు అర్బన్: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఎండీ చిన్నతాతయ్య ఉదయం 11 గంటలకు ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో 9 మున్సిపాలిటీల పరిధిలోని మెప్మా అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. డ్వాక్రా మహిళ కుటుంబ ఆదాయం రూ.10 వేలు పెంచడానికి, జీవనోపాదులను పెంచడంలో సాధించిన ప్రగతిపై సమీక్షించనున్నారు. బ్యాంకు లింకేజీ, చంద్రన్న బీమా, కొత్తగ్రూపుల ఏర్పాటు, స్వయం ఉపాధి, శిక్షణ, నైపుణ్యాలు, నైట్ షెల్టర్స్ అంశాలపై నివేదికలు కోరనున్నారు. కొత్తగా నియమితులైన సీవోలకు పని బాధ్యతలపై అవగాహన కల్పించనున్నారు. మెప్మా పీడీ రామమోహన్‌రెడ్డి, జీవనోపాధుల అధికారులు, ఆడిట్ అధికారులు రానున్నారు.

ఇంజినీరింగ్ విద్యతో ఉజ్వల భవిష్యత్తు

ప్రొద్దుటూరు టౌన్: ఇంజినీరింగ్ విద్యతో ఉజ్వల భవిష్యత్తు పొందవచ్చని లక్ష్యసాధనకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని బెంగుళూరుకు చెందిన ఆదిత్య బిర్లా గ్రూప్ గ్రాడ్యుయేట్ ఇంజినీరు డి.శేఖర్ తెలిపారు. వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో 'ఉజ్వల భవిష్యత్తుకు ప్రణాళిక' అన్న అంశంపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జగదీశ్వర్‌రెడ్డి, ఈసీఈ హెచ్‌వోడీ సిద్దేశ్వర్‌రెడ్డి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

9న రుణాలకు సంబంధించిన సర్టిఫికెట్ల పరిశీలన

జమ్మలమడుగు: 2017-18 సంవత్సరానికి సంబంధించిన వ్యక్తిగత రుణాలకు దరఖాస్తు చేసుకున్న బీసీ కార్పోరేషన్, కాపు, ఎస్టీ, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ కింద దరఖాస్తు చేసుకున్నవారి సర్టిఫికెట్లు పరిశీలన ఉంటుందని నగర పంచాయతీ అధికారులు తెలిపారు. 9వ తేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు ఎస్సీ కార్పొరేషన్, మైనార్టీ కార్పొరేషన్ అభ్యర్థులకు 10వ తేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం దాకా నగర పంచాయతీ కార్యాలయంలో ఇంటర్వ్యూలు, సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందన్నారు.దరఖాస్తు చేసుకున్నవారు ఇంటర్వ్యూలకు హాజరుకావాలని వారు కోరారు.

నేటి నుంచి రెండవ విడత విచారణ

ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్: ప్రొద్దుటూరు సహకార గృహ నిర్మాణ సంఘంపై వచ్చిన అవినీతి ఆరోపణలపై నేటి నుంచి అధికారులు రెండవ విడత విచారణ జరుపుతున్నారు. ఇప్పటికే మొదటి విడతలో సంఘం పాలకవర్గం సభ్యులను ఏపీసీ ఐడీ అధికారులు సహకార శాఖ అధికారులు విచారించారు వారి నుంచి వాగ్మూలాలను తీసుకున్నారు. సంఘం రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఈనెల 6వ తేదీ నుంచి రెండవ విడత విచారణకు హాజరుకావాలని సంఘం ఉద్యోగులకు, మాజీ, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు నోటీసులు పంపారు. మొదటి విడత విచారణకు గైర్హాజరైన పాలకవర్గ సభ్యులనుమాజీ, పాలక వర్గాల సభ్యులను సైతం ఇప్పుడు విచారించనున్నారు. సహకార శాఖ డివిజనల్ అధికారి వెంకటసుబ్బయ్య, అసిస్టెంట్ రిజిస్టార్ మహమ్మద్ రఫిల ఆద్వర్యంలో విచారణ కొనసాగుతుంది.

నిధుల దుర్వినియోగంపై ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

ఎర్రగుంట్ల: భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులోని రూ.20కోట్ల నిధులను దారిమళ్లించడాన్ని నిరసిస్తూ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఎర్రగుంట్ల నాలుగురోడ్ల కూడలిలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు ఎస్.రాధాక్రిష్ణ, దానం,కాశింపీరా,సురేష్‌బాబు, బావా ఫక్రుద్దీన్, చిరంజీవి, బాలసుబ్బయ్యలు పాల్గొన్నారు.

తెలుగు మీడియం ఉండాల్సిందే - రాచమల్లు



ప్రొద్దుటూరు టౌన్: తెలుగుమీడియాన్ని కొనసాగించాలని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ పాఠశాలలో తెలుగు మీడియంను తొలగించడానికి నిరసనగా పట్టణంలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు, మానవ హక్కుల వేదిక, ఎస్ఎఫ్ఐ, ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తరగతులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. వైవీఎస్ మున్సిపల్ గర్ల్స్ హైస్కూళ్లలో విద్యార్థినుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుమీడియాన్ని తొలగించి ప్రభుత్వం తప్పు చేస్తోందన్నారు. ప్రభుత్వ వ్యవహారాలు, ఉత్తర, ప్రత్యుత్తరాలను తెలుగులో ఎందుకు నిర్వహించరని అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించామన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితే తెలుగును నిర్బంధ విద్యగా ప్రవేశపెడుతారన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొర్రె శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులపై బలవంతంగా ఇంగ్లీషుమీడియంను రుద్దడం తగదన్నారు. మున్సిపల్ పాఠశాలలను నారాయణ విద్యాసంస్థలకు అప్పగించడానికి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని విమర్శించారు. మానవ హక్కుల వేదిక జిల్లా కన్వీనర్ జయశ్రీ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభించి 50 రోజులు దాటినా తెలుగుమీడియం పుస్తకాలను పంపిణీ చేయలేదని విమర్శించారు. తెలుగు రక్షణ వేదిక అధ్యక్షుడు జింకా సుబ్రమణ్యం మాట్లాడుతూ మాతృభాషను మృతభాషగా మార్చడం దారుణమన్నారు. మాతృభాషతోనే మానసిక వికాసం జరుగుతుందని పేర్కొన్నారు. విర సంరాష్ట్ర కార్యదర్శి వరలక్ష్మి మాట్లాడుతూ ఇంగ్లీషుమీడియం వల్ల ఉద్యోగాలు వస్తాయన్న ప్రచారం భ్రమే అని, మాతృభాషతోనే ఇతర భాషలను సులభంగా నేర్చుకోవచ్చన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు పీఎండీ నజీర్, గౌస్‌లాజం, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి డేవిడ్‌రాజు, ఆర్ఎస్ఎఫ్ నాయకులు ఓబులేసు, వైసీపీ మహిళా విభాగం రాష్ట్రకార్యదర్శి జింకా విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

408 మంది విద్యార్థులకు ఎంఆర్ టీకాలు

పెద్దముడియం: పెద్దముడియం మండలంలో గురువారం 408 మంది విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేసినట్లు పెద్దముడియం ఇన్‌చార్జి వైద్యాధికారి డాక్టర్ సురేష్‌రెడ్డి తెలిపారు. పెద్దపసుపులలోని కస్తూరిబా పాఠశాలలోని విద్యార్థులకు వైద్య సిబ్బంది టీకాలు వేశారు.అలాగే బోడితిప్పనపాడు పాఠశాలలోని విద్యార్థులతోపాటు గ్రామ చిన్నారులకు మొత్తం కలిపి 217 మందికి టీకాలు వేసినట్లు వైద్య సిబ్బంది తలిపారు. ఈ సందర్భంగా ఆ రెండు గ్రామాల పరిధిలో జరిగిన టీకాల కార్యక్రమాన్ని డాక్టర్ సురేష్‌రెడ్డి సందర్శించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలకు ఎంఆర్ టీకాలు తప్పకుండా వేయించాలని ఆయన కోరారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు గల చిన్నారులకు తప్పకుండా టీకాలు వే యించాలన్నారు. సూపర్‌వైజర్లు ఓబులేసు, బాష, ఇందిర, ఎఎన్ఎంలు, దేవామణి, ప్రశాంతి, బుజ్జమ్మ, జయలక్షుమ్మ, వరలక్ష్మి, అంగన్వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యనభ్యసించాలి

● జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోకవరపు శ్రీనివాస్




జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జడ్జి శ్రీనివాస్, విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న జడ్జి

కడప స్పోర్ట్స్ : విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యనభ్యసించినప్పుడే సమాజంలో విలువలు గల వ్యక్తిగా రూపాంతరం చెందుతారని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోకవరపు శ్రీనివాస్ సూచించారు. గురువారం కడప శివారులోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో హెడ్ బాయ్, హెడ్‌గర్ల్ పదవీ స్వీకారోత్సవం, వార్షిక బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. మొదట ఆయన, ప్రిన్సిపల్ రిటైర్డు కమాండర్ శ్రీనివాసరావులు జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులతో గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ హైదరాబాద్ పబ్లిక్ స్కూలులో చక్కటి విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యనభ్యసించిన వారు ఎందరో ప్రస్తుతం అత్యున్నత స్థానంలో వున్నారన్నారు. అటువంటి పాఠశాలలో చదువుతున్న మీరు ఇప్పుడు గొప్ప వ్యక్తులుగా కావాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇక్కడ చదివే విద్యార్థులకు సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అది వారి అభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. పాఠశాల సిబ్బంది శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని గతేడాది జాతీయ స్థాయిలో పాఠశాలకు పతకం వచ్చిందన్నారు. 2016-17 సంవత్సరంలో ఐసీఎస్‌ఈ టెన్త్ పరీక్ష ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు మెమెంటో అందజేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ముందుగా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో జిల్లా జడ్జితో పాటు పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.



హాజరైన తల్లిదండ్రులు

జాతీయస్థాయిలో నారాయణ విద్యార్థుల ప్రతిభ

కడప, మారుతీనగర్ : 2016-17 విద్యాసంవత్సరంలో జరిగిన వివిధ జాతీయ, ప్రాంతీయ, రాష్ట్రీయ, విద్యా వైజ్ఞానిక పోటీ విభాగాలలో నగర రాజారెడ్డి వీధిలోని నారాయణ పాఠశాల విద్యార్థులు బంగారు పతకాలు సాధించి జాతీయస్థాయిలో ప్రతిభ చాటారు. ఎన్‌ ఎస్‌టీఎస్‌ఈలో 21 బంగారు పతకాలు, యుసీవో విభాగంలో మరో 21 బంగారు పతకాలు, ఎన్‌ ఎస్‌వో పరీక్షా విభాగంలో 20 బంగారు పతకాలతో పాటుగా మరో 50కి పైగా రజిత, కాంస్య పతకాలు సాధించడం విశేషం. యుఐఈవోలో 6వ తరగతికి చెందిన విద్యార్థి యశ్వంత్‌ జాతీయస్థాయిలో 27వ ర్యాంకును, ఎన్‌ ఎస్‌టీఎస్‌ఈ విభాగంలో లక్ష్మీచైతన్య రెడ్డి 50లోపు ర్యాంకులను సాధించారు. ఆ మేరకు గురువారం స్థానిక పాఠశాలలో జరిగిన అభినందన సభలో విద్యార్థులు మాట్లాడారు. తమ విజయానికి డీన్‌ రవీంద్ర, ప్రిన్సిపాల్ కల్పన, ఏడీ ప్రసాద్, ఉపాధ్యాయ బృందం అందించిన ప్రోత్సాహంతోనే సాధ్యమవుతుందన్నారు. వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రవీంద్ర, కల్పన మాట్లాడుతూ భవిష్యత్‌ లో తమ విద్యార్థులు మరింతగా కృషి చేసి అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఫీజుల నియంత్రణపై చట్టాన్ని తేవాలి

● 10న విద్యాసంస్థల బంద్

కడప, అర్బన్ : ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల ఆగడాలను నిరసిస్తూ ఫీజుల చట్టాన్ని తేవాలని, కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లో ఉన్నత విద్యకు ప్రాధాన్యత కల్పించాలని విద్యార్థులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలపై ఈ నెల 10న విద్యాసంస్థల బంద్‌ను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా బంద్ నిర్వహిస్తున్నట్లు ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ నాయకులు అంకుశం, గంగాసురేష్, నరసింహా, అంకన్న, దస్తగిరి తెలిపారు. స్థానిక హోచిమెన్‌ భవన్‌ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర బడ్జెట్‌కు ప్రతి సంవత్సరం ప్రవేశపెట్టిన సందర్భంగా విద్యకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. విద్యార్థి సంఘాలు చేస్తున్న బంద్‌ను అన్ని కళాశాల యాజమాన్యాలు, ప్రిన్సిపాల్స్ సహకరించాలని కోరారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి వలరాజు, అధ్యక్షుడు జగన్‌ , శివ, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి పుల్లయ్య, పీడీఎస్‌యూ నగర కార్యదర్శి నాగేంద్ర పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విద్యా సంఘాల నాయకులు

అండర్-19 చదరంగం జిల్లా జట్టు ఎంపిక



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

కడప, స్పోర్ట్స్ : విశాఖపట్నంలో ఈ నెల 7 నుంచి 9 వరకు జరుగు రాష్ట్రస్థాయి అండర్-19 బాలబాలికల పోటీలకు జిల్లా జట్టును ఎంపిక చేశారు. గురువారం వైఎస్‌ఆర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి బాలబాలికల ఎంపికలు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మురళీ క్రిష్ణారెడ్డి, అనీస్‌దర్బారీ ఆధ్వర్యంలో జరిగాయి. క్రీడాకారులకు పోటీలు నిర్వహించి మొదటి, రెండోస్థానంలో నిలిచిన వారిని రాష్ట్ర పోటీలకు ఎంపిక చేశారు. అనంతరం విజేతలకు సర్టిఫికెట్లను అందించారు. ఈ ఎంపికల్లో చీఫ్ ఆర్బిటర్‌గా జీసీవీ సుబ్బారెడ్డి (ప్రొద్దుటూరు) వ్యవహరించారు.

5న, 19న శనిత్రయోదశి తైలాభిషేకం ఉత్సవం

కడప, సెవెన్‌రోడ్స్: కడప నగరం రామక్రిష్ణా నగర్‌లో నూతనంగా నిర్మించిన సాయినాథ్ మందిరం ప్రాంగణంలో ఆరు అడుగుల శనైశ్చర విగ్రహం ప్రతిష్ఠించారు. సమస్త శనిదోశాలు తొలగిపోయేందుకు ఈ నెల 5వ తేది, 19వ తేదిన ఉదయం 4 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు శనిత్రయోదశి తైలాభిషేకం నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు వారణాసి శ్రీధర్‌శర్మ పేర్కొన్నారు. భక్తులు ఈ కార్యక్రమానికి వచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

రేపు కార్యవర్గ సమావేశం

కడప, మారుతీనగర్: నగర చిన్నచౌకు అమోఘ హోండా షోరూంపైన ఈ నెల 5వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు భారతీయ జనతా మహిళా మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం జరగనున్నట్లు బీజేపీ మహిళా మోర్చా విభాగం జిల్లా అధ్యక్షులు భవానీరెడ్డి తెలిపారు. కార్యక్రమానికి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు మాలతీరాణి, మాజీ మంత్రి ఎర్నేని సీతాదేవి హాజరు కానున్నారన్నారు.

'ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలి'

కడప, ఎర్రముక్కపల్లె : ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా పేర్కొన్నారు. కడప తిలక్‌నగర్ మున్సిపల్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో గురువారం పలక, పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ విద్యార్థులు ఎక్కువ మంది డ్రాపౌట్స్‌గా ఉంటున్నారని వారు విద్యపై దృష్టి సారించి మంచి ఉన్నత పదవులు పొందాలన్నారు. ఉపాధ్యాయుల పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవాస్తవ ఆరోపణలు తగవు

కడప, మారుతీనగర్: ఒంటిమిట్ట మండలం పెన్నపేరూరు ముంపు బాధితులకు ప్రభుత్వం అందించిన నష్టపరిహారం విషయంగా తనకు సంబంధమే లేదని కడపకు చెందిన పాలెం చంద్రశేఖర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆ మేరకు గురువారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనపై కొంత మంది ముంపు ప్రాంత బాధితులు చేసిన ఆరోపణల్లో ఎటువంటి నిజం లేదన్నారు. అనవసరంగా తనపై నిందలు మోపడం సరైంది కాదన్నారు.

కన్నీరు పెడుతున్న చెట్లు

● కరిగిపోతున్న వన సంపద ● నిద్రావస్థలో అధికారులు ● వాల్టాకు తూట్లు



అక్రమంగా చెట్లు నరికి తరలిస్తున్న దృశ్యం

చిన్నమండెం: పచ్చదనం, పరిశుభ్రత అంటూ ఒకవైపు ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోంది. వన-మనం పేరుతో వందల మొక్కలు నాటుతోంది. ఈ మొక్కలు ఎప్పుడు పెరుగుతాయో, వీటి ఫలితం ఎప్పుడు లభిస్తుందో తెలియదు. కానీ ఉన్న వృక్షాలను కాపాడటంలో అధికార యంత్రాంగం విఫలమవుతోందని చెప్పవచ్చు. ప్రతి రోజు కల్ప వ్యాపారులు యథేచ్ఛగా చెట్లను నరికేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకపోయినా రవాణా చేస్తున్నారు. వందల ఏళ్ళ వృక్షాన్ని అయినా ఒక్క వేటుతో నేలకూలుస్తున్నారు. అడిగేవారు, ఆపేవారు లేకపోవడంతో చెట్టు కన్నీరు పెడుతోంది. మంచి చేయడమే తప్ప హాని చేయని చెట్టును కొందరు మనుషులు తమ స్వార్థం కోసం రంపంతో, గొడ్డళ్ళతో నరికేస్తుంటే ఎవరికి చెప్పుకోవాలో తెలియక నిలువునా కుమిలిపోతోంది. రక్షించాల్సిన రెవిన్యూ, అటవీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా వనసంపద తరిగి(తరలి)పోతోంది... చిన్నమండెం మండలంలో కలప అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. సాధారణంగా ఒక చెట్టును కోయాలంటే ఆ చెట్టు ఉన్న ప్రదేశం ఎవరిదో ధ్రువపరుస్తూ రెవిన్యూ అధికారుల నుంచి ధ్రువీకరణ పత్రం పొందాల్సి ఉంటుంది. ఆపై అటవీ శాఖ అధికారుల నుంచి చెట్టు కత్తిరించడానికి, రవాణాకు అనుమతులు పొందాల్సి ఉంటుంది. ఇవేవీ లేకుండానే ఇష్టారాజ్యంగా చెట్లు నరికేస్తున్నారు. అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.

వాల్టాకు తూట్లు...

పచ్చని చెట్లను పరిరక్షించి భూగర్భజలాలను పెపొందించేందుకు ప్రభుత్వం వాల్టా చట్టాన్ని తీసుకువచ్చింది. అక్రమంగా చెట్టు నరికి వేసినా, అనుమతులు లేకుండా బోరు వేసినా ఈ చట్టం కింద శిక్షార్హులు. ఈ నిబంధనల ప్రకారం అక్రమార్కులపై కేసులు నమోదు చేయవచ్చు. అయితే అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. దీంతో వాల్టాచట్టం అటకెక్కిందనే చెప్పవచ్చు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి కలప అక్రమ రవాణాను అరికట్టాల్సి ఉంది.

మూడు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

చిన్నమండెం: కడప-చిత్తూరు జాతీయ రహదారిలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ సమీపంలో గురువారం నిర్వహించిన వాహనాల తనిఖీలో మూడు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశామని ఎస్ఐ సుధాకర్ తెలిపారు. రికార్డులు సక్రమంగా లేని వాహనాల వారికి అపరాధ రుసుం విధించామన్నారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ముగ్గురిపై కేసు నమోదు చేసి మోటారు సైకిళ్లను సీజ్ చేశామన్నారు. కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

20 మద్యం బాటిళ్లు స్వాధీనం

● ఒకరి అరెస్టు

చిన్నమండెం: మండలంలోని మల్లూరు గ్రామంలో నిర్వహిస్తున్న బెల్టుషాపుపై బుధవారం అర్ధరాత్రి దాడి చేసి 20 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని పురం వెంకట్రమణను అరెస్టు చేసినట్లు ఎస్ఐ సుధాకర్ తెలిపారు. మండలంలోని మల్లూరు గ్రామ కస్పాలో పురం వెంకట్రమణ చిల్లర అంగడి పెట్టుకుని వ్యాపారం చేస్తున్నాడన్నారు. ఈ చిల్లర అంగడిలోనే బెల్టుషాపు నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడి చేశామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి రిమాండుకు పంపామని ఎస్ఐ వివరించారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ మస్తానయ్య, పోలీసులు పాల్గొన్నారు.

అన్ని సౌకర్యాలు కల్పించాలి

చిన్నమండెం: వికలాంగ పిల్లలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అసిస్టెంట్ ఐఈ కోఆర్డినేటర్ రాజారాంమోహన్‌నాయుడు పేర్కొన్నారు. చిన్నమండెం భవిత కేంద్రాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. అలాగే ఐసీఆర్‌టీలో ఉన్న పిల్లలకు రవాణా భత్యాలు, ఎస్కార్ట్ అలవెన్స్, స్కాలర్‌షిప్పులు అందేలా చూడాలన్నారు. పిల్లలకు ఫిజియోథెరఫీ, మాట థెరపీ చేయించాలన్నారు. కార్యక్రమంలో ఐఈఆర్‌టీలు భానుప్రకాష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠం

చిన్నమండెం: తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్ఠమని అంగన్వాడీ సూపర్‌వైజర్ అన్నపూర్ణ పేర్కొన్నారు. చిన్నమండెం ఏకే వీధిలోని అంగన్వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టగానే తల్లిపాలు పట్టించాలన్నారు. తల్లిముర్రుపాలలో ఎన్నో పోషకాలు ఉంటాయని, అలాగే వ్యాధి నిరోధకశక్తి పుష్కలంగా ఉంటుందన్నారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డకు, తల్లికి మధ్య ప్రేమానుబంధాలు బలపడతాయన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు లత, మేరి సులోచన, ఆయాలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

బొప్పాయి సాగులో మెలకువలపై రైతులకు శిక్షణ



రైతులనుద్దేశించి మాట్లాడుతున్న లక్ష్మిరెడ్డి

రామాపురం: మండలంలోని రాచపల్లె పంచాయతీ బాలిరెడ్డిగారిపల్లెలో బొప్పాయి సాగులో మెలకువలపై ఉద్యానశాఖ ఆధ్వర్యంలో గురువారం రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హార్టికల్చర్ ఆఫీసర్ చంద్ర మాట్లాడుతూ మండలంలో ఇప్పుడిప్పుడే సాంప్రదాయ పంటలు కాకుండా కొత్త పంటలు వేసుకోవడం మొదలు పెట్టారన్నారు. బొప్పాయి కూడా మండలంలో ఈ మధ్యలో సాగుచేయడం ఎక్కువగా ఉండడం వల్ల రైతులకు సరైన విధంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ రెడ్ లేడీ రకం నాణ్యత బాగుందని, కాకపోతే అది వైరస్ తెగుళ్లను తట్టుకోలేదన్నారు. తేలికపాటి నీళ్లలో బొప్పాయి సాగు అనుకూలంగా ఉంటుందన్నారు. వైరస్ తెగుళ్ళ, పెనుబంక, తెల్లదోమ నివారణకు ఒక లీటరు రెండు ఎంఎల్ రోగల్, ఒక ఎంఎల్ నువాన్‌ను పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో రైతులు, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

ప్రకృతి సేద్యంతో అధిక దిగుబడులు

చిన్నమండెం: ప్రకృతి సేద్యంతో పంట నాణ్యతగా ఉండడంతో పాటు అధిక దిగుబడులు లభిస్తాయని ఆత్మా అధికారి నైకేల్ పేర్కొన్నారు. మండలంలోని చెరువుముందర కుర్వపల్లెలో ఆయన గురువారం పర్యటించారు. వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మా) ద్వారా జెడ్‌బీఎంఎస్ పద్ధతిలో శ్రీవరి సాగు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సాగును పరిశీలించేందుకు వచ్చామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి సేద్యంతో అధిక దిగుబడులు పొందవచ్చునన్నారు. అనంతరం జీవామృతం లాభాలను రైతులకు వివరించారు. రాయచోటి డివిజన్ పరిధిలో వివిధ గ్రామాల్లో ఆత్మా డెమోలను పర్యవేక్షించారు. ఈయనతో పాటు ఆత్మా సిబ్బంది, బీటీయం వెంకటరెడ్డి, ఏటీయంఎస్ మురళి, అరుణ, ఇంద్రజా పాల్గొన్నారు.



శ్రీవరిసాగును పరిశీలిస్తున్న ఆత్మా అధికారి

బిల్డింగ్ వర్కర్ల శ్రమను దోచుకోవడం తగదు

రాయచోటిటౌన్: ఏపీ బిల్డింగ్ వర్కర్లకు ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను దారి మళ్లించి వారి శ్రమను దోచుకోవడం దారుణమని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి విశ్వనాథ్ ఆరోపించారు. గురువారం స్థానిక ఎన్జీవో హోంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.23 కోట్లను ముఖ్యమంత్రి చంద్రబాబు దారి మళ్లించడం తగదన్నారు. రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులు ఉన్నారనే విషయాన్ని మరిచి వారికి అందాల్సిన నిధులను మరోప్రాంతానికి బదిలీ చేసి కార్మికులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే వారికి రావాల్సిన రూ.23 కోట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వెంకటేష్, ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేదవాడికి ఎన్‌టీఆర్ స్వగృహం

● ఎంపీడీవో రవికుమార్

లక్కిరెడ్డిపల్లె: ప్రతి నిరుపేదకు ఎన్‌టీఆర్ స్వగృహం వస్తుందని ఎంపీడీవో రవికుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పాలెంగొల్లపల్లె, కోనంపేట, బీ.యర్రగుడి గ్రామాల్లో సర్పంచులు రెడ్డెమ్మ, సుబ్బయ్య, ప్యారిమా అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గతంలో వీఆర్‌వోలు, వీఆర్‌ఏ లు పల్స్ కార్యక్రమంలో భాగంగా ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించారని, వీరిలో ఊరు వదిలి వెళ్లిపోయినవారు, పేర్లు నమోదు కానివారు ప్రస్తుతం నమోదు చేసుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ రెడ్డెయ్య, పంచాయతీ సెక్రటరీ పద్మనాభరెడ్డి, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

రాయచోటి	9985411187
రాయచోటి టౌన్	9441794427
రాయచోటిరూరల్	9676860131
సంబేపల్లె	9703163108
గాలివీడు	9441049010
చిన్నమండెం	8886297090
లక్కిరెడ్డిపల్లె	8897095884
రామాపురం	9441079032

7న కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

సంబేపల్లె: మండల వ్యాప్తంగా కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 7వ తేదీన మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రమేష్‌బాబు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రుణాలకు మంజూరైన యూనిట్ల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు సబ్సిడీ రుణాలను అందించడం జరుగుతుందన్నారు. ఇంటర్వ్యూలు స్టేట్ బ్యాంక్, ఆంధ్రాబ్యాంకు, ఆంధ్రప్రగతి బ్యాంకు అధికారుల సమక్షంలో నిర్వహిస్తామన్నారు. 2015-16లో దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు కూడా ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్రగాయాలు

లక్కిరెడ్డిపల్లె: పంది అడ్డు తగలడంతో గురుస్వామి గంగయ్య, అతని భార్యకు తీవ్ర గాయాలైన సంఘటన గురువారం లక్కిరెడ్డిపల్లెలో చోటుచేసుకుంది. లక్కిరెడ్డిపల్లెకు చెందిన గురుస్వామి గంగయ్య, అతని భార్య ద్విచక్ర వాహనంపై రాయచోటి నుంచి లక్కిరెడ్డిపల్లెకు వస్తుండగా ఏకిలపల్లె సమీపంలో పంది ఆకస్మాత్తుగా అడ్డం తగిలి కిందపడ్డారు. దీంతో ఇరువురికీ తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

సినిమా గైడ్

రాయచోటి

ప్రసాద్	: ఫిదా
గౌతమ్	: గౌతమ్‌నంద
సాయి	: డీజే-దువ్వాడ జగన్నాథం
సోనీరాజ్	: ట్యూబ్‌లైట్

గాలివీడు

పావని	: బాహుబలి-2

పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేంత వరకు పోరాటం

గోపవరం : పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చేంత వరకు అలుపెరగని పోరాటం సాగిస్తామని సీపీఐ నాయకులు పేర్కొన్నారు. గత 9నెలలుగా బైపాసులో గుడిసెలు వేసుకొని ఉన్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలంటూ గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ ఏరియా, పట్టణ కార్యదర్శులు వీరశేఖర్, చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ మండలంలోని మడకలవారిపల్లె పంచాయతీలో అన్యాక్రాంతమైన, అనుభవంలోలేని, కబ్జాదారుల చేతుల్లో ఉన్న భూములను రద్దుచేసి రెవెన్యూ స్వాధీనం చేసుకొని అర్హులైన పేదలకు ఇంటిస్థలాలకు కేటాయించాలన్నారు. ప్రభుత్వ భూములకు విలువ పెరిగి, ఆస్థలాలపై భూబకాసురులు, కబ్జాదారుల కన్ను పడిందని, అనేక విలువైన ప్రభుత్వస్థలాలు కబ్జాదారుల చేతుల్లో చిక్కుకున్నాయన్నారు. 40 సంవత్సరాల క్రితం జెడ్‌హెచ్X డీసీ కింద దళితులకు భూములు ఇస్తే, దళిత అమాయకులను ఆసరాగా చేసుకొని భూములను కారుచౌకుగా కొనుగోలు చేసి, ఆ భూముల్లో రియలెస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కబ్జాదారుల చేతుల్లో ఉన్న భూములను స్వాధీనం చేసుకోవాలన్నారు. ఈ విషయమై తహసీల్దార్ నరసింహులు మాట్లాడుతూ పేద ప్రజల సమస్యలు తనకు తెలుసని, కబ్జాకు గురైన భూములను పరిశీలించి అర్హులైన వారికి ఇళ్లపట్టాలు ఇచ్చేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యవర్గ సభ్యులు చంద్రమోహన్X రాజు, జకరయ్య, శ్రీను, రంతుల్లాకాన్X , సంజీవ్, అనిల్, పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

దంత సమస్యలపై అవగాహన సదస్సు


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ కిరణ్

బద్వేలు : బద్వేలులోని తెలుగుగంగ కాలనీలో ఉన్న నారాయణ ఇ-టెక్నో స్కూల్లో గురువారం దంతసమస్యలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ సి.రాజేంద్రరెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ బి.క్రిష్ణ పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. సాధారణంగా విద్యార్థులు బ్రెస్ సరిగా చేసుకోకపోవడం వల్ల వచ్చే వ్యాధులు, తీపి పదార్థాలు, చాకెట్లు బాగా తినడం వలన వచ్చే నష్టాలు విద్యార్థులకు తెలియజేశారు. దంతాలు పుచ్చిపోతే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పుచ్చిపోకుండా తీసుకోవాల్సిన నివారణోపాయాలు విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు శుభ్రత, పరిశుభ్రత, దంతాలకు వచ్చే బ్యాక్టీరియా, వైరస్‌కు వచ్చేవ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది రవీంద్ర, గీత, శ్రీకాంత్X , లలిత, సుమలత, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గంగమ్మ జాతర


జాతరలో పాల్గొన్న వైవీయూపాలక మండలి సభ్యురాలు ఎన్‌డి విజయజ్యోతి

బద్వేలు : మండలంలోని సి.బోయనపల్లెలో గురువారం భక్తిశ్రద్ధలతో గంగమ్మ జాతరను ప్రజలు నిర్వహించుకున్నారు. ఉదయాన్నే అమ్మవారికి బోణాలను సమర్పించారు. బంధువులు, స్నేహితులు, రాజకీయనాయకులు, ప్రజాప్రతినిధులు జాతరకు హాజరుకావడంతో సి.బోయనపల్లె జనాలతో కళకళలాడింది. జాతరను పురష్కరించుకొని రాజకీయనాయకులకు, బంధువులు, స్నేహితులకు విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

సీడీసీ అధికారులను అడ్డుకున్న ఏబీవీపీ నాయకులు


సీడీసీ అధికారులను అడ్డుకుంటున్న ఏబీవీపీ నాయకులు

పోరుమామిళ్ల : జిల్లాలో అనుమతులు లేని కళాశాలలను రద్దు చేయాలని ఏబీవీపీ నాయకులు మనోహర్‌రెడ్డి, సుబ్బరాయుడు డిమాండ్ చేశారు. గురువారం పోరుమామిళ్లలో ప్రైవేటు డిగ్రీకళాశాల తనిఖీలకు వచ్చిన సీడీసీ అధికారులను ఏబీవీపీ నాయకుల బృం దం అడ్డుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా డిగ్రీకళాశాలలు, యూనివర్శిటీ, ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలోకితొక్కి అడ్డగోలుగా కళాశాలలు నిర్వహిస్తున్నాయన్నారు. సరైన వసతులు లేకున్నా సీడీసీ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా యూనివర్శిటీ అధికారులు కళ్లతెరచి సరైన చర్యలు తీసుకోకపోతే యూనివర్శిటీని ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో కేశవ, కిరణ్, పవన్X , నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

పేదల బతుకులపై భారం మోపుతున్న కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు

పోరుమామిళ్ల : పేదలకు అంతో, ఇంతో ఉపశమనం కలిగిస్తున్న గ్యాస్‌బండపై సబ్సిడీ చౌక ధరను ఎత్తివేసే చర్యలను వెంటనే మానుకోవాలని సీపీఐ సీనియర్ నాయకుడు అబ్దుల్‌ఖాదర్, సగిలి ప్రకాశం, మహమ్మద్ రఫి, శౌరిలు పేర్కొన్నారు. ఎన్నికల ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ధరలను తగ్గిస్తామని, సబ్సిడీ ధరకు గ్యాస్‌బండను ఎన్నైనా ఇస్తామని, చౌకడిపోల ద్వారా ఇస్తున్న సరుకులేకాక అదనపు సరుకులను అందజేస్తామని అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారన్నారు. ప్రజా సంక్షేమ పథకాలను పూర్తిగా రద్దు చేసే దిశగా ప్రయత్నించడం అత్యంత దారుణమన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

అట్లూరు : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యసిబ్బంది ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి, వైద్యసేవలు అందించాలని డీఎంహెచX ఓ మోక్షేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేం ద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా డీఎంహెచX ఓ మోక్షేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా విడుదల చేసిన ఎంఆర్‌టీకాపై పిల్లల తల్లిదండ్రులకు ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు. 9 నెలల నుంచి 15సంవత్సరాల లోపు వయసు ఉన్న ప్రతి ఒక్క పిల్లవాడికి ఈ వ్యాక్సిన్X వేసేలా చర్యలు చేపట్టాలని డాక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థితిగతులను డాక్టర్ జబీఉల్లాను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. దీంతోపాటు మండల కేంద్రమైన కస్తూర్బా గాంధీ పాఠశాలలో పరిశీలించి విద్యార్థులకు ఎంఆర్ టీకాను వేశారా, లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీహెచX ఓ దిబ్బన్న, ఏపీఎంఓ రామచంద్రారెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ మోక్షేశ్వరరావు

కలసపాడులో తల్లిపాల వారోత్సవాలు


చింతలపల్లెలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

కలసపాడు : మండలంలో అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో కేంద్రం నిర్వాహకులు తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. పుట్టిన ప్రతి పిల్లవాడికి ముర్రుపాలు అమృతంతో సమానమని తెలిపారు. ముర్రుపాలు తాగించడం వలన ఆరోగ్యకరంగా బిడ్డ ఎదుగుతారన్నారు. అలాగే పోతుపాలకంటే తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యాన్ని చేకూరుస్తాయన్నారు. ముఖ్యంగా చింతలపల్లె, ఎగువరామాపురం, ఎగువతంబళ్లపల్లె గ్రామాల్లో పెద్ద సంఖ్యలో గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

'అంగన్వాడీ'లను కుదించే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

జమ్మలమడుగు రూరల్: మున్సిపల్, నగర పంచాయతీ పరిధిలో అంగన్వాడీ కేంద్రాలను కుదించాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని అంగన్వాడీ కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్న అమృతహస్తం మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ సెంటర్లను లక్ష్యానికి విరుద్ధంగా 3,126 నుంచి 1026 సెంటర్లుగా కుదించాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ సెంటర్లలో వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు


విలేకరులతో మాట్లాడుతున్న సీఐ ప్రవీణ్‌కుమార్

జమ్మలమడుగు రూరల్: అసాంఘిక కార్యకలాపాలు అయిన మట్కా, జూదం, క్రికెట్ బెట్టింగ్, వ్యభిచారం, గంజాయి విక్రయం చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జమ్మలమడుగు అర్బన్ సీఐ ప్రవీణ్‌కుమార్ హెచ్చరించారు. గురువారం మధ్యాహ్నం స్థానిక అర్బన్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బుధవారం ఉదయం కోవెలకుంట్ల క్రాస్ రోడ్డు వద్ద నలుగురు వ్యక్తులను అరెస్టు చేశామన్నారు. వారి నుంచి మట్కా స్లిప్పులు, రూ.670 నగదు, రెండు కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. పట్టుబడిన వారు మాబూషరీఫ్, వెంకటేష్, సత్యనారాయణ, బాబాఫక్రుద్దీన్ ఉన్నారు. జమ్మలమడుగులో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటే ప్రజలు సమాచారం ఇచ్చిన వెంటనే దాడులు చేస్తామని, కఠినంగా చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు. మట్కా వదిలిసినా గంజాయి కేసు పెట్టారు గతంలో మట్కా రాశామని, వదిలేసిన తర్వాత కూడా జమ్మలమడుగు అర్బన్ పోలీసులు పిలుచుకెళ్లి తమపై జమ్మలమడుగు అర్బన్ సీఐ మట్కా, గంజాయి కేసు పెట్టాని బోరున ఏడ్చారు. తాము స్టేషన్ చుట్టూ గత 13 రోజులుగా తిరుగుతున్నామన్నారు. తమతోపాటు మరికొంతమంది ఉన్నారని, వారిని వదిలేశామన్నారు. ముందుగా హనుమంత ఎస్ఐ కొత్తగా వచ్చారని వారు విచారించి రూ.30 నుంచి రూ.40 వేల వరకు డబ్బులు అడిగారన్నారు. ఇవ్వకపోవడంతో వదిలేశారని, తిరిగి మూడు రోజుల తర్వాత జమ్మలమడుగు రూరల్ సీఐ ఉమామహేశ్వరెడ్డి మళ్లీ పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారన్నారు. అంతేగాకుండా తమపై గంజాయి కేసు పెట్టడం దారుణమన్నారు. అర్బన్ స్టేషన్‌కు కొత్తగా ప్రవీన్‌కుమార్ అనే సీఐ వచ్చిన తర్వాత ఈ కేసు నమోదు కావడం చాలా దారుణమన్నారు.

రైతుల సమస్యలను తీర్చేందుకే సదస్సులు


ఫిర్యాదులు స్వీకరిస్తున్న తహసీల్దార్ ప్రభాకర్‌రెడ్డి

కొండాపురం : రైతుల సమస్యలను తీర్చేందుకే ప్రభుత్వం రెవిన్యూ సదస్సులను నిర్వహిస్తోందని కొండాపురం తహసీల్దార్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. రైతు సేవలో రెవిన్యూ శాఖ కార్యక్రమంలో భాగంగా మండలంలోని తాళ్ళప్రొద్దుటూరు, రేగడిపల్లె గ్రామాల్లో గురువారం రెవిన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి పలు అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు. రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా తాళ్లప్రొద్దుటూరులో అంగన్వాడీ సెంటర్, మధ్యాహ్న భోజనాన్ని తహసీల్దార్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు నరసింహారెడ్డి, ఆర్ఐ రాజేశ్వరమ్మ, వీఆర్వో ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ


సీఎం రిలీఫ్ ఫండ్ కింద వచ్చిన చెక్కును అందిస్తున్న సర్పంచు తదితరులు

కొండాపురం : మండలంలోని చౌటిపల్లె గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద వచ్చిన చెక్కును సర్పంచు రామలింగేశ్వర్‌రెడ్డి బాధితురాలికి అందజేశారు. గ్రామానికి చెందిన యల్లాల పుల్లమ్మ అనే మహిళకు అనారోగ్యం కారణంగా సీఎం రిలీఫ్ ఫండ్‌కు ఎంపీ సీఎం రమేష్ ద్వారా దరఖాస్తు చేసుకుంది. దీనితో ఆమెకు రూ. 168610 మంజూరైంది. సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఇంత మొత్తాన్ని అందించిన ముఖ్యమంత్రికి, ఎంపీ రమేష్‌కు, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డికి, సర్పంచు రామలింగేశ్వర్‌రెడ్డికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కృష్ణారెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో వినాయకాన్ని సస్పెండ్ చేయాలి

జమ్మలమడుగు రూరల్ : గత ఆర్డీవో వినాయకాన్ని సస్పెండ్ చేయాలని జమ్మలమడుగు రెవెన్యూ డివిజనల్ కార్యాలయం ఎదుట గురువారం ఉదయం సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సిరువెల్ల లక్ష్మీనారాయణ, అంగన్వాడీ కార్యకర్తలు డిమాండ్ చేశారు. గురువారం ఉదయం వారు కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. వారు విలేకరులతో మాట్లాడుతూ 2015-16 సంవత్సరంలో జరిగిన అంగన్వాడీ కార్యకర్తల నియామకాల్లో ఆయన చేతివాటం ప్రదర్శించి డబ్బులు తీసుకున్నాడన్నారు. సెలక్షన్ కమిటీలో ఆర్డీవో చైర్మన్‌గా వ్యవహరించారని, దీన్ని ఆసరాగా చేసుకుని ఒక్కో కార్యకర్త పోస్టుకు రూ.50 వేలకుపైగా తీసుకున్నాడన్నారు. ఆయా పోస్టులకు రూ.30 వేలు వసూలు చేశారన్నారు. ఈ వసూళ్లలో ఆర్డీవో సీసీ ప్రమేయం ఉందన్నారు. ఆర్డీవో వినాయకం జిల్లాలో, చిత్తూరు జిల్లాలో అనేక చోట్ల పనిచేశారని, ప్రతిచోట ఆయన అక్రమాలు దినపత్రికల్లో వచ్చినా ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. గతంలో పనిచేసేటప్పుడు ఆర్డీవో వినాయకం సస్పెన్షన్ అయినా అనేక వాటిల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయన్నాయన్నారు. ఆర్డీవోను, సీసీని సస్పెండ్ చేయాలని కోరారు.

మాదిగలను మోసం చేస్తే టీడీపీకి బుద్ధి చెబుతాం


దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

జమ్మలమడుగు: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని వర్గీకరణకు సహకారం ఇస్తే మంచిదని, లేకుంటే టీడీపీకి గట్టిగా బుద్ధి చెబుతామని ఎమ్మార్పీఎస్ నాయకులు హెచ్చరించారు. గురువారం జమ్మలమడుగు తహసీల్దారు కార్యాలయం ఎదురుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 15వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికలకు ముందు వర్గీకరణ చేస్తానని, చట్టబద్ధత కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పి అధికారం తర్వాత మాట మారుస్తున్నారన్నారు. నంద్యాలలో మాదిగలంతా ఏకమై టీడీపీకి వ్యతిరేకంగా చేస్తామన్నారు. దీక్షలో పెద్దపసుపుల గ్రామస్తులు వీరయ్య, వెంకటరాముడు, కందుకూరి చిన్నసుబ్బయ్య, రాముడు, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి పెద్ద ఆస్తానముల ఉరుసు మహోత్సవాలు

దర్గా మకాన్



జమ్మలమడుగు రూరల్: ఈనెల 4 నుంచి జమ్మలమడుగులోని పలగాడివీధిలో పెద్ద ఆస్తానములవారి 85వ ఉరుసు మహోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గౌసియా పీఠాధిపతి గౌస్‌పీరా ఖాద్రి తెలిపారు. తూగుట్ల పల్లె జాగీర్దార్ హజరత్ సయ్యద్‌షా గౌస్‌పీరాఖాద్రి గంధపు ఉత్సవాలు 5వ తేదీ శనివారం రాత్రి 9 గంటలకు ఊరేగింపుతో ఉంటుందన్నారు. 6వ తేదీ ఉరుసు అదే రోజు రాత్రి 10 గంటలకు గొప్ప ఖవ్వాలి కార్యక్రమం జరుగును. 7వ తేదీ జియారత్ కార్యక్రమంతో ముగుస్తుంది. జమ్మలమడుగు నియోజకవర్గంలోని స్వామివారి భక్తులు విశేషంగా పాల్గొని ఉరుసు మహోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు.


బడేగౌస్‌పీరా ఖాద్రి (ఫైల్)

మైలవరం ఇన్‌చార్జి ఎంఈవోగా చిన్నయ్య

మైలవరం: మైలవరం మండల ఇన్‌చార్జి ఎంఈవోగా జమ్మలమడుగు రెగ్యులర్ ఎంఈవో చిన్నయ్య గురువారం బాధ్యతలు చేపట్టారు. మైలవరం మండల రెగ్యులర్ ఎంఈవోగా పనిచేస్తున్న మస్తాన్‌రెడ్డి రెండు నెలలపాటు సెలవుపై వెళ్లడంతో ఇన్‌చార్జి ఎంఈవోగా చిన్నయ్య బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ సమష్టి కృషిలో నిరంతరం పనిచేయాలని కోరారు. పాఠశాలల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. పాఠశాలలకు ఆలస్యంగా వెళ్లకుండా ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు.

దేశ గొప్పతనాన్ని ఇతర దేశాలు ఆహ్వానిస్తున్నాయి

● పుష్పగిరి విద్యాసంస్థల డైరెక్టర్ ఎం.వివేకానందరెడ్డి

కడప, స్పోర్ట్స్: భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు, గొప్పతనాన్ని ఇతర దేశాల వారు ఆహ్వానిస్తున్నారని పుష్పగిరి విద్యాసంస్థల డైరెక్టర్ ఎం.వివేకానందరెడ్డి తెలిపారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎక్స్‌ప్లోర్ ఇండియా అనే కార్యక్రమం కింద దేశ సంస్కృతి, బోధన పద్ధతులు, ఆచార, వ్యవహారాలు ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి 5 దేశాల నుంచి ఒక బృందం పాల్గొనడం సంతోషకరమైన విషయమన్నారు. అనంతరం బృంద సభ్యులు మాట్లాడుతూ దేశ మానవ సంబంధాలు, అలవాట్లు ఆచారాలు, సంస్కృతి, గొప్పతనం గురించి వివరించారు. తునిషియా నుంచి వచ్చిన మౌనా మాట్లాడుతూ ఐదేళ్ల మెడిసిన్ కోర్సులో ఎక్స్ఛేంజ్ కార్యక్రమానికి తాను భారత్‌ను ఎంచుకోవడం జరిగిందన్నారు. చైనా నుంచి వచ్చిన బెన్ని మాట్లాడుతూ చైనా ప్రజలు భారత దేశం అంటే చాలా ఇష్టపడతారన్నారు. ఈజిప్టు నుంచి షికారా మాట్లాడుతూ ఇక్కడి ప్రజలు చిన్నతనం నుంచి సంస్కృతిని అలవరచుకుంటారని అది చాలా గొప్పవిషయమన్నారు. మలేషియా నుంచి పీకే, పోర్చుగల్ నుంచి కత్రినాలు మాట్లాడుతూ భారతదేశం సంస్కృతి, సంప్రదాయాలకు ఒక గని లాంటిదన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఎక్స్‌ప్లోర్ ఇండియా బృందం విద్యార్థులతో కలిసి యోగాభ్యాసం చేశారు. విద్యార్థులతో కలిసి కబడ్డీ, ఖోఖో, రంగోలి లాంటి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ఇన్‌చార్జి షెహనాజ్ పీపీటీ ద్వారా ఆడశిశువుకు జరుగుతున్న అన్యాయం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్న్, జాబ్ ఇంటర్నేషనల్ సభ్యులు సతీష్, సాయిప్రసాద్ పాల్గొన్నారు.





ఎక్స్‌ప్లోర్ ఇండియా సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం, మాట్లాడుతున్న ఎక్స్‌ప్లోర్ సభ్యులు

ప్రయాణికుల క్షేమమే తమ కర్తవ్యం

● రైల్వే సీఐ అశోక్‌రెడ్డి



కడప, ప్రకాష్‌నగర్ : రైల్వేలో ప్రయాణించే ప్రజలను క్షేమంగా ఇంటికి వెళ్లేంత వరకు వారికి రక్షణ కల్పించడమే తమ కర్తవ్యమని రైల్వే సీఐ అశోక్‌రెడ్డి స్పష్టం చేశారు. రైలు ప్రయాణం గంట, రెడు గంటలతో ముగిసేది కాదని, దూర ప్రాంతాలకు వెళ్లాలంటే కనీసం రెండు, మూడు రోజుల సమయం పడుతుందన్నారు. ఈ మధ్యలో ప్రయాణికులపై దాడులు, ప్రతిదాడులు జరిగే అవకాశాలు ఉంటాయని, చోరీలకు పాల్పడే అవకాశాలు అధికంగా ఉంటాయన్నారు. ప్రయాణికులు గమ్యస్థానం చేరే వరకు ప్రయాణికులకు అండగా రైల్వే పోలీస్ రక్షణగా ఉంటుందన్నారు. ఆయన ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో మాట్లాడారు.

ప్ర: ప్రయాణికులకు ఏ సందర్భాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తారు?

జ: ఎక్కువశాతం ఎక్స్‌ప్రెస్ రైళ్లల్లో రాత్రివేళల్లో బందోబస్తు ఏర్పాటు చేస్తాము. రాత్రివేళలో ప్రయాణికులు నిద్ర పోతుంటారు కాబట్టి దొంగల నిఘా ప్రయాణికులపై ఉంటుంది.

ప్ర: రాత్రివేళలో దొంగలు ప్రయాణికులపై దాడులు, చోరీలు చేస్తే వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

జ: అలాంటి వారిని తాటతీస్తాం. అవసరమైతే దొంగలపై తమ తుపాకీకి పని పెట్టేందుకు వెనుకాడం. ప్రయాణికులకు రక్షణ కల్పించడం తమ కర్తవ్యం.

ప్ర: ఈ ఏడాదిలో ఎన్ని చోరీలు జరిగాయి ?

జ: గతంలో 13 చోరీలు జరిగాయి. వాటిని ఛేదించడం కూడా జరిగింది. 2011లో 2 కేసులు, 2015లో 1 కేసు, 2016లో 4 కేసులు, 2017లో 6 కేసులు ఛేదించాము.

ప్ర: ఏఏ మాసాల్లో ఎక్కువగా చోరీలు జరుగుతాయి ?

జ: సాధారంగా ఫిబ్రవరి నుంచి జూన్ మాసాల్లో ఎక్కువగా చోరీలు జరుగుతాయి. ప్రయాణికులు రోజుల తరబడి ప్రయాణం చేస్తుంటారు. తీర్థయాత్రలకు వెళ్లేవారు నగదు, బంగారంతో వెళుతుంటారు. అలాంటి వారిపైనే దొంగలు నిఘా ఉంచి చోరీలకు పాల్పడుతుంటారు.

ప్ర: చోరీలు జరగకుండా ఏ విధమైన చర్యలు తీసుకుంటారు ?

జ: రైల్లో ప్రయాణం జరిగేటప్పుడు దొంగల కదలికపై రైల్వే పోలీస్ గట్టి నిఘా ఏర్పాటు చేస్తాం. అనుమానం వస్తే వెంటనే తమ సిబ్బందికి సమాచారం అందిస్తారు. దీంతో దొంగలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. 2017 జనవరి నుంచి ఒక్క చోరీ కూడా జరగలేదు.

పెంచిన సబ్సిడీ గ్యాస్ ధరలను

వెంటనే ఉప సంహరించాలి : సీపీఐ


మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి ఈశ్వరయ్య తదితరులు

కడప, అర్బన్ : వంట గ్యాస్ సబ్సిడీ సిలిండర్‌పై ప్రతి నెలా రూ.4 పెంచడాన్ని సీపీఐ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని, ఈ నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జులై 1న ఏకంగా సిలిండర్‌పై రూ.32 పెంచి తిరిగి ఇప్పుడు సబ్సిడీ తగ్గించే వరకు ధరల పెరుగుదల వుంటుందని నిసిగ్గుగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రకటించడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల దాదాపు రూ.20 కోట్లు దేశవ్యాప్తంగా గ్యాస్ వినియోగదారులపై ప్రభావం పడుతుందన్నారు. పేదలపై ఇబ్బడి ముబ్బడిగా భారాలు వేస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు లక్షల కోట్ల రాయితీలను ఇస్తున్నదని, రుణ ఎగవేతదారులను గాలికి వదిలేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నాగసుబ్బారెడ్డి, వెంకటశివ పాల్గొన్నారు.

సీనియర్ న్యాయవాది మృతి

● సంతాపం వ్యక్తం చేసిన బార్ అసోసియేషన్, ప్రభుత్వ ప్లీడర్

కడప రూరల్ : సీనియర్ న్యాయవాది వి.వి. రమణ గురువారం గుండెపోటుతో మృతి చెందారు. ఈయన న్యాయవాద వృత్తిలో 25 ఏళ్ల నుంచి కొనసాగుతున్నారు. ఈ మేరకు కడప జిల్లా కోర్టులో ప్రాక్టీసు చేస్తూ మంచి గుర్తింపును పొందారు. ఈ నేపథ్యంలో గురువారం కడప కోర్టుకు ప్రాక్టీసుకు వస్తుండగా ఆకస్మికంగా గుండెపోటుకు గురయ్యారు. దీంతో కడప నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు ఆసుపత్రికి చేరుకుని దిగ్భ్రాంతికి లోనయ్యారు. న్యాయవాది వి.వి. రమణ ఆకస్మిక మృతి పట్ల కడప బార్ అసోసియేషన్ సభ్యులు సంతాపం వ్యక్తంచేశారు. అలాగే ప్రభుత్వ ప్లీడర్ గడ్డ గుర్రప్ప, న్యాయవాది బాబాఫక్రుద్దీన్‌లు ఆసుపత్రి వద్దకు చేరుకుని ఆయన మృతిపట్ల సంతాపాన్ని వ్యక్తం చేశారు.

గ్యాస్ సబ్సిడీ ఎత్తివేత దారుణం

● సీపీఎం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

కడప, అర్బన్ : గ్యాస్ సబ్సిడీ ఎత్తివేయాలని మోదీ సర్కార్ నిర్ణయించడం దుర్మార్గమని సీపీఎం నగర కార్యదర్శి రామ్మోహన్ అన్నారు. సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో గ్యాస్ సబ్సిడీ ఎత్తివేత నిర్ణయానికి వ్యతిరేకంగా ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ సీపీఎం కార్యాలయం నుంచి పాతబస్టాండు, ఏడురోడ్ల కూడలి, పాత కలెక్టరేట్, కళాక్షేత్రం మీదుగా గాంధీ బొమ్మ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం ఇప్పటికే పెట్రోల్, గ్యాస్ ధరలు పలుమార్లు పెంచిందని విమర్శించారు. పెద్దలు గ్యాస్‌పై సబ్సిడీ వదులుకున్న నేపథ్యంలో పేదలకు భారం తగ్గాలి కానీ పెంచడం ఏమిటని ప్రశ్నించారు. భవిష్యత్‌లో బీజేపీ, మోదీకి వ్యతిరేకంగా సీపీఎం పోరాడుతుందన్నారు. ఈ నిరసన ర్యాలీలో సీపీఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు సావంత్ సుధాకర్, పాపిరెడ్డి, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఫరూక్, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్, సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, జిల్లా నాయకులు రామక్రిష్ణారెడ్డి, పేద ప్రజలు పాల్గొన్నారు.

మున్సిపల్ పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి


ధర్నాలో నినాదాలు చేస్తున్న నాయకులు

కడప, ఎర్రముక్కపల్లె : మున్సిపల్ పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఫ్యాప్టో నాయకులు డిమాండ్ చేశారు. కడప కార్పొరేషన్ ఎదుట ఫ్యాప్టో రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలల్లో కార్పొరేట్ తరహా విద్యావిధానం పేరుతో ప్రయోగాలు చేస్తున్నారన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాల్సి ఉండగా ఫౌండేషన్ కోర్సుల పేరుతో కొద్ది మందికి ప్రత్యేక బోధన చేయడం సమంజసమా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు జి.వి.నారాయణరెడ్డి, బి.లక్ష్మీరాజా, ఎస్ఎండీ ఇలియాస్‌బాష, ఎం.విజయ్‌కుమార్, ఎస్.వి.సుబ్బరాజు, టి.రవిశంకర్ రెడ్డి, ఏ.నరసింహారెడ్డి పాల్గొన్నారు.

సినిమా గైడ్

కడప సినిమాలు

మురళి	గౌతమ్‌నంద
రవి	ఫిదా
సుధ	నాకునేనే
ప్రతాప్	వాసుకి
అమీర్	దండుపాళ్యం-2
రమేష్	గౌతమ్‌నంద
తాహర్	ముబారకన్
అప్సర	శమంతకమణి
రాజా	డీజే
ఎస్ఆర్	నిన్నుకోరి

గండిక్షేత్ర కాంప్లెక్స్ గదుల వివాదాన్ని పరిష్కరించండి

● కలెక్టర్‌ను కలిసి కోరిన బీజేపీ, వీహెచ్‌పీ నాయకులు

కడప, మారుతీనగర్ : ఇటీవల ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గండి వీరాంజనేయస్వామి దేవస్థానం వద్ద నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ గదుల వివాదాన్ని వెంటనే పరిష్కరించాలని బీజేపీ, వీహెచ్‌పీ నాయకులు గురువారం జిల్లా కలెక్టర్‌ను ఆయన ఛాంబర్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు రోజు రోజుకూ చినికి చినికి గాలవానలాగా గదుల వివాదం మారుతుందన్నారు. కొంత మంది హిందువుల పేర్లతో బినామీలుగా ముస్లింలు నిర్వహించుకునేందుకు వీలుగా వేంపల్లెకు చెందిన టీడీపీ నాయకులు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ఆ మేరకు సంబంధించి ఆలయ ఈవో ఆ గదులను నామమాత్రపు బాడుగకు ఇచ్చేందుకు సముఖత వ్యక్తం చేయడం సరైంది కాదన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి గండిలో హిందువులు తప్ప ఇతర మతాల వారికి కాంప్లెక్స్ గదులు ఇవ్వకుండా చూడాలని కోరారు.

ఇందుకు ప్రతి స్పందించిన కలెక్టర్ సమగ్ర దర్యాప్తు జరిపించి కఠినచర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కలెక్టర్‌ను కలిసి వారిలో వీహెచ్‌పీ నాయకులు బైరెడ్డి రామక్రిష్ణారెడ్డి, కె.వెంకటరామిరెడ్డి, బీజేపీ నాయకులు పి.సాంబశివారెడ్డి, ఎం.శ్రీనివాసులరెడ్డి, హరినారాయణరావు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను దగా చేసిన చంద్రబాబు

పులివెందుల టౌన్: రాష్ట్రంలోని రైతులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మోసం చేశారని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ 2016-17కు పులివెందుల మండలంలో 252 మంది రైతులకు, లింగాల మండలంలో 364 మందికి, వేములలో 278 మందికి, వేంపల్లెలో 595 మందికి ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వలేదన్నారు. వీరు అధికారుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. ఏప్రిల్ 20న మంత్రి సోమిరెడ్డి చీనీచెట్లకు నీరు అందించేందుకు నెలకు నాలుగు తడులకు డబ్బు చెల్లిస్తామన్నారు. మూడు తడులకే లెక్కకట్టారన్నారు. ఆ డబ్బు ఇప్పటికీ చెల్లించలేదన్నారు. ఇలా రైతులను మోసం చేస్తున్న ఈ ప్రభుత్వానికి చరమ గీతం పాడతారన్నారు.

మానవత ద్వారా మరింత విస్తృత సేవలు

నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి

వేంపల్లె: మానవత స్వచ్ఛంద సంస్థ ద్వారా మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు మానవతావాదులంతా సహకరించాలని ఆ సంస్థ వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి కోరారు. వేంపల్లెలోని చైతన్య హైస్కూల్లో మానవత స్వచ్ఛంద సంస్థ నూతన కార్యవర్గ ఎంపిక, ప్రమాణ స్వీకారోత్సవం గురువారం సాయంత్రం జరిగింది. ఇడుపులపాయ ట్రిపుల్ఐటీ డైరెక్టర్ గోడవర్తి భగవన్నారాయణ సంస్థ చైర్మన్ చక్రపాణిరెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు మానవత ద్వారా చేసిన సేవా కార్యక్రమాల గురించి సమీక్షించారు. అనంతరం వ్యవస్థాపక అధ్యక్షుడు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఎక్కువ మంది పేదలకు సహాయం చేయడమే లక్ష్యంగా మానవత సంస్థ ముందుకు వెళ్తోందన్నారు. సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు సమష్టి కృషి అవసరమన్నారు. కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు రిటైర్డ్ లెక్చరర్ రామమునిరెడ్డి, భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా, మండల నూతన కార్యవర్గమిదే

మానవత స్వచ్ఛంద సంస్థ జిల్లా అధ్యక్షులుగా పులివెందుల విశ్రాంత ప్రిన్సిపాల్ సాంబశివారెడ్డి, కార్యదర్శి వేంపల్లె చక్రపాణిరెడ్డి, కోశాధికారిగా ఎర్రగుంట్ల రమేష్‌బాబు, ఉపాధ్యక్షుడిగా కడప వెంకటసుబ్బారెడ్డి, సంయుక్త కార్యదర్శిగా రాయచోటి వెంకటరామరాజు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా కళావతి, ధామస్‌రెడ్డి, రవీంద్ర, శ్రీనివాసులను ఎన్నుకున్నారు. మూడవ రీజియన్ కు చైర్మన్ గా వెంకట చలమారెడ్డి, వైస్‌చైర్మన్ గా సురేంద్రనాథ్, కన్వీనర్‌గా వెంకటరామిరెడ్డిలను ఎంపిక చేశారు.

వేంపల్లె మానవత సంస్థ అధ్యక్షుడిగా ట్రిపుల్ఐటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బ్రహ్మానందయ్య, కార్యదర్శిగా రాజశేఖర్, కోశాధికారిగా రంగారెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా రమణారెడ్డి, సంయుక్త కార్యదర్శిగా శంకర్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా నరసింహులు, కోనప్ప, షెక్షావల్లి, రెడ్డయ్యను ఎన్నుకున్నారు. వీరందరు మానవత సంస్థ ద్వారా ప్రజలకు సేవ చేస్తామని ప్రమాణస్వీకారం చేశారు.

తొండూరులో తల్లిపాల వారోత్సవాలు

తొండూరు: తొండూరులో అంగన్వాడీ -1 కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. గురువారం అంగన్వాడీ సెంటర్ -1లో అంగన్వాడీ టీచర్ మహేశ్వరమ్మ ఆధ్వర్యంలో ఈ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలన్నారు. ముర్రుపాల వలన బిడ్డలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. బిడ్డలో ఎదుగుదల కూడా ఉంటుందన్నారు. గర్భిణులకు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణులకు సీమంతం నిర్వహించారు.

విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయులే కీలకం

వేంపల్లె: విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని జడ్పీ బాలుర హైస్కూల్ హెచ్ ఎం నారాయణ పేర్కొన్నారు. స్థానిక జడ్పీ హైస్కూల్లో బదిలీ అయిన గురువులకు పాఠశాలలో ఘనంగా సత్కరించారు. రవికుమార్, విజయకుమారి, శ్రీనివాసులు,జగన్ , బాలిరెడ్డి, రామాంజనేయులు, రాంగోపాల్, శివరాం, అనిత, శ్రీనివాసరెడ్డి, చంద్రావతి, పీఈటీ రాజశేఖర్‌ను గురువారం సత్కరించారు. కార్యక్రమంలో హెచ్ ఎం మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీ సర్వసాధారణమని ఎక్కడ పనిచేసినా ఆ విద్యార్థుల అభ్యున్నతికి పాఠశాల అభివృద్ధికి కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులు వెంకటేశం శెట్టి, శ్రీహరి, ఓబులేసు, ఉద్యోగులు చంద్రమౌళి, శ్రీనివాసులు,చంద్రసేన్ , కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

జిప్సం, జింక్‌కు ఆసక్తి చూపని రైతులు



జిప్సం, జింక్‌కు రైతులు రాకపోవడంతో గోడౌన్ వద్ద ఖాళీగా కూర్చున్న ఎంపీఈఓలు

సింహాద్రిపురం: ప్రభుత్వం రైతులకు ఉచితంగా అందించే జిప్సం, జింక్‌పై ఆసక్తి చూపడం లేదు. దీంతో సింహాద్రిపురంలో బుధవారం నుంచి చేపట్టినా గురువారం రైతులు అరకొరగా వచ్చి జిప్సంను తీసుకెళ్లారు. కాకపోతే వ్యవసాయాధికారులు రైతులందరికీ జిప్సం ఇవ్వకపోగా 2017లో భూసార పరీక్ష కేంద్రం నుంచి కార్డు అందిన రైతులకే అని షరతుపెట్టారు. ఈ షరతుతో రైతులు అటువైపు చూడడం లేదు. రైతులందరికీ జిప్సం అని చెబితే మండలానికి సరిపరానికి జిప్సం, జింక్ పూర్తిగా అయిపోయేది. వ్యవసాయాధికారులు 2016లో రైతులకు అందిన భూసార పరీక్ష కార్డులకు ఇవ్వకపోవడంతో చాలా మంది రైతులకు ఈ సబ్సిడీ అందేలా లేదు. వ్యవసాయాధికారులు చర్యలు తీసుకుని రైతులందరికీ జిప్సం, జింక్ అందేలా చూడాలని మండల రైతులు కోరుతున్నారు.

తొండూరులో నేడు పంపిణీ

తొండూరు: మండలంలో మట్టి పరీక్షలు చేయించుకున్న రైతులకు జిప్సం, జింక్‌లను శుక్రవారం పంపిణీ చేయనున్నట్లు ఏఓ కిషోర్‌నాయక్ తెలిపారు. 2017లో మట్టి పరీక్షలు చేయించుకున్న రైతులకు 4 ప్యాకెట్లు జిప్సం, 2 ప్యాకెట్లు జింక్ పంపిణీ చేస్తామన్నారు. రైతులు మట్టి పరీక్షల కార్డుతో పాటు ఆధార్ కార్డును వెంటతీసుకొచ్చి ఏఓ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆంగ్ల మాధ్యమాన్ని అమలు చేయాలి



హెచ్ఎం నాగిరెడ్డితో మాట్లాడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

లింగాల: లింగాల జడ్పీ హైస్కూల్లో ఆంగ్ల మాధ్యమాన్ని అమలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు హెచ్ ఎం నాగిరెడ్డిని కోరారు. గురువారం కమిటీ చైర్మన్ హసన్ , విద్యార్థుల తల్లిదండ్రులు హెచ్ ఎంను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాలలో ఇంగ్లీష్ విద్యను అమలు చేయాలన్నారు. లేకపోతే విద్యార్థులు ఇతర స్కూళ్లకు వెళ్లే సూచనలు కనిపిస్తున్నాయన్నారు. దీంతో హెచ్ ఎం మాట్లాడుతూ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు తక్కువగా ఉన్నచోట ఇంగ్లీష్ విద్యను ఎత్తివేస్తారన్నారు. కనీస విద్యార్థుల సంఖ్య 50లోపు ఉంటేనే ఈ విద్య అమలు చేస్తామన్నారు. ప్రస్తుతం లింగాలలో ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల సంఖ్య కేవలం 8,9,10వ తరగతులకు 10 మంది మాత్రమే ఉన్నారన్నారు. వచ్చే ఏడాది ఇంగ్లీష్ విద్యను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ ను విజయవంతం చేయండి





బలపనూరు పాఠశాల విద్యార్థులకు, పార్నపల్లె పాఠశాల విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేస్తున్న వైద్యసిబ్బంది

చక్రాయపేట: మండలంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఎంఆర్ వ్యాక్సిన్ 90శాతం విజయవంతమైంది. చక్రాయపేట, సురభి పీహెచ్ సీ వైద్యశాలల్లో ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమం చేపట్టారు. గురువారం చక్రాయపేట పీహెచ్ సీ సీహెచ్ వేణుగోపాల్ బృందం కస్తూర్బా, గురుకుల పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల్లో పిల్లలకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఎంఈఓ రవీంద్రనాయక్ మాట్లాడుతూ 15ఏళ్లలోపు పిల్లలకు ఈ టీకాలు తప్పకుండా వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. పుష్పలత, ఆశవర్కర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బలపనూరు పాఠశాలలో...

సింహాద్రిపురం: బలపనూరు ప్రాథమిక పాఠశాలలో హెచ్ ఎం బాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ ను వైద్యసిబ్బంది వేశారు.

ఈ సందర్భంగా హెచ్ ఎం మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ఎటువంటి జబ్బు చేయకుండా ఇలాంటి వ్యాక్సిన్ ఇవ్వడం అదృష్టమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుభద్ర, హెచ్ ఈ ఓబులేసు, ఏఎన్ఎంలు జ్యోతి, పుల్లమ్మ, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

లింగాల మండలంలో...

లింగాల: కర్ణపాపాయపల్లె, వెలిదండ్ల, పార్నపల్లె తదితర గ్రామాల్లోని పాఠశాలల విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేశారని సీహెచ్ ఓ మోహన్ రావు తెలిపారు. ఈ మూడు పాఠశాలల్లో మొత్తం 1216 మంది విద్యార్థులకు టీకాలు వేశామన్నారు. ఈ టీకాలు వేయడం వలన మెదడువాపు, కంటిలోపాలు, విరేచనాలు, తట్టు తదితర వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చునన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అగడూరులో రైతు సదస్సు

తొండూరు: మండలంలోని అగడూరులో రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని గురువారం తహసీల్దార్ కనకదుర్గయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామంలో 12 ఏళ్లగా చుక్కల భూములు అధీనంలో ఉన్న రైతులు ఆ భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతుల నుంచి 8 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు. ఆర్ఐ పద్మావతి, సర్వేయర్ ప్రభాంజనేయులు, వీఆర్వో ఆనందరావు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న రెవెన్యూ అధికారులు

దళితుల భూసమస్యలను పరిష్కరించాలి : ఎమ్మార్పీఎస్

బ్రహ్మంగారిమఠం : మండలంలో దళితుల భూసమస్యలను పరిష్కరించాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద చేస్తున్న రిలే దీక్షలు గురువారం నాటికి 4వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు చెంద్రాయుడు, చెన్నయ్యలు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా దళితులకు ప్రభుత్వ పథకాలను అందజేయాలని, అలాగే కార్పొరేషన్ రుణాలను, అర్హులైన దళితులకే మంజూరు చేయాలన్నారు. వెంటనే రెవెన్యూ అధికారులు భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. దీక్షల్లో ఎస్. గుర్రయ్య, ఎస్. వీరయ్య, వై. జోజప్ప, ఎస్. మార్తమ్మ, లక్ష్మిలు ఉన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఫీటర్, ఎస్ఆర్క్రిష్ణ, చెన్నయ్య, వీరయ్య, కిరణ్కుమార్, రమేష్ పాల్గొన్నారు.

పంటలకు ఆరోగ్య రక్ష జీవామృతం

చాపాడు: ప్రకృతి వ్యవసాయంలో భాగమైన జీవామృతంతో పంటలు సాగు చేస్తే ఆరోగ్య కరంగా ఉంటాయని అధికారులు చెబుతున్నారు. ఇంటి వద్దనే జీరో పెట్టుబడితో జీవామృతం సులభంగా తయారు చేసుకోవచ్చంటున్నారు. వరి, పసుపు, వేరుశనగ వంటి పలు రకాల పంటలకు ఉపయోగిస్తే చీడ, తెగుళ్ల నివారించవచ్చు. ఇందుకు వ్యవసాయ అధికారులు రైతులకు సూచనలు ఇస్తున్నారు. ఘన జీవాంమృతం, ద్రవ జీవామృతం కానీ రైతులు తయారు చేసుకోవచ్చన్నారు. ఇది తయారు చేసేందుకు వంద కేజీల ఆవుపేడ, తగినంత వాటిమూత్రం, రెండు కేజీల బెల్లం, రెండు కేజీల పప్పుదినుసుల పిండి, గుప్పెడు పుట్టమట్టితో తయారు చేయవచ్చని ప్రకృతి వ్యవసాయ క్లస్టర్ రామాంజనేయులు తెలిపారు. డ్రమ్ము లో నీటిని పోసి మిశ్రమం కలియబెట్టి మూడు రోజుల తర్వాత దానిని పైర్లకు పిచికారి చేయవచ్చన్నారు. ఘన జీవామృతం ఎండిన పిడకల రూపంలో తయారు చేసి పొలాల్లో పిండిని చల్లుకోవచ్చన్నారు. దీంతో పంట ఏపుగా పెరుగుతుందన్నారు. దాన్యం, పండ్లు రుచికరంగా ఉంటాయని చెబుతున్నారు. దీనికితోడు దిగుబడి కూడా బాగుంటుంది.


పేడను కలుపుతున్న రైతు ఓబుళరెడ్డి, క్లస్టర్ రామాంజనేయులు


ఎండబెట్టిన పిడకలు


తయారు చేసిన ద్రవ జీవామృతం

జీవామృతం రైతులు ఉపయోగించాలి



జీవామృతాన్ని ఆవుపేడ, వాటి మూత్రంతో తయారు చేస్తారు. అందువల్ల పైర్లకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పంట దిగుబడి బాగుంటుంది. పైర్లకు చీడ, తెగుళ్ల నివారణ అవుతాయి. తక్కువ పెట్టుబడితో రైతులు మంచి ప్రయోజనం పొందవచ్చు. మండలంలోని చాలా మంది రైతులు ముందుకు వస్తున్నారు.

-రామాంజనేయులు,
ప్రకృతి వ్యవసాయ క్లస్టర్ కార్యకర్త

ప్రతి బిడ్డకు ఎంఆర్టీకాను వేయించుకోవాలి

బ్రహ్మంగారిమఠం : మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న 9నెలల నుంచి 15సంవత్సరాల వరకు ఎంఆర్టీకాను తప్పకుండా వేయించుకోవాలని బి.మఠం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిని మేరి సుజాత పేర్కొన్నారు. గురువారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎంఆర్టీకాలో భాగంగా 16పాఠశాలల్లో 1235 మంది విద్యార్థులకు వేయాల్సి ఉండగా, 1184 మందికి టీకాలు వేశామన్నారు. శుక్ర వారం అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలకు టీకాలను వేస్తామని, తప్పక తల్లిదండ్రులు వారి పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపాలని ఆమె తెలిపారు. వైద్య సిబ్బంది, సూపర్వైజర్ రమణ, హెల్త్అసిస్టెంట్ రామతీర్థం, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

వీఆర్ఏ సస్పెన్షన్

చాపాడు : మండలంలోని చియ్యపాడు గ్రామానికి చెందిన వీఆర్ఏ ఓబుళరెడ్డిని సస్పెండ్ చేసినట్లు తహసీల్దారు పుల్లారెడ్డి చెప్పారు. ఆగ్రామ పరిధిలోని సర్వే నెంబరు 927లో గల ఎకరా 18సెంట్ల చుక్కల భూమిని ఆ గ్రామానికి చెందిన రామకృష్ణారెడ్డి అనే రైతుకు అనధికారికంగా ఆన్లైన్ చేశారన్నారు. పది రోజుల క్రితం ఓబుళరెడ్డి ఈవిధంగా పనిచేయడంతో అతనిని విధుల నుంచి తొలగించినట్లు ఆయన పేర్కొన్నారు.

లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు


మాట్లాడుతున్న గృహ నిర్మాణ శాఖ అధికారులు

దువ్వూరు: ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకుని మంజూరుకాని లబ్ధిదారులకు ప్రధానమంత్రి ఆవాస్యోజన పథకం ద్వారా ఇళ్లు మంజూరు చేసేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు గృహ నిర్మాణ శాఖ ఏఈ వీరన్న తెలిపారు. గురువారం మండల పరిధిలోని పెద్దజొన్నవరం, చిన్నసింగనపల్లె గ్రామ పంచాయతీల్లో లబ్ధిదారులను గుర్తించేందుకు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులను అనుమతి పత్రాలు అందించేందుకు నివేదికలు తయారు చేశారు. ఎంపీడీవో రమణారెడ్డి, సర్పంచులు అంజనమ్మ, జయ చక్రధర్రెడ్డిలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో సుబ్బరాయుడు

దువ్వూరు : ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని మండల విద్యాశాఖ అధికారి సుబ్బరాయుడు తెలిపారు. గురువారం మండల పరిధిలోని నారాయణపల్లె, ఇడమడక, కానగూడూరు ఉర్దూ పాఠశాల మధ్యాహ్న బోజన పథకం అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా నారాయణపల్లె ప్రభుత్వ పాఠశాలలో వంట నిర్మాహకులతో మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం, నాణ్యమైన కూరలు అందించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఆర్పీ ఖదీర్ పాల్గొన్నారు.

● విద్యార్థులకు తిథి భోజనం

మండల పరిధిలోని కానగూడూరు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు భాగ్యమ్మ విద్యార్థులకు తిథి భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులందరికి పౌష్టికాహారాన్ని ఏర్పాటు చేశారు. మండల విద్యా శాఖ అధికారి సుబ్బరాయుడు తిథి భోజనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు తిథి భోజనం ఏర్పాటు చేయడం సంతోషించ దగ్గ విషయమన్నారు.

విద్యార్థుల, గ్రామస్థుల మన్ననలు పొందడం హర్షనీయం


ఉపాధ్యాయుల సన్మానసభలో పాల్గొన్న రెడ్యం

ఖాజీపేట: విద్యార్థుల అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసిన దుంపలగట్టు దళితవాడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై.కుసుమారయ్, ఉపాధ్యాయురాలు వై.దేవిలు గ్రామస్థుల, విద్యార్థుల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని దుంపలగట్టు దళితవాడలోని ప్రాథమిక పాఠశాలలో బదిలీఅయిన ఉపాధ్యాయులకు గురువారం సర్పంచ్ రెడ్యం అరుణాదేవి, పాఠశాల కమిటీ ఛైర్మన్ ఎ.జయరాజులు సన్మానసభను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, కేసీ కెనాల్ ప్రాజెక్టు ఉపాధ్యక్షుడు రెడ్యం చంద్రశేఖర్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెడ్యం మాట్లాడుతూ ఎనిమిదేళ్లుగా ఇద్దరు ఉపాధ్యాయులు ఒకే పాఠశాలలో పనిచేస్తూ గ్రామస్థులు, విద్యార్థుల మన్ననలను పొందడం హర్షించదగ్గ విషయమన్నారు.

రైతు సమస్యల పరిష్కారానికి సదస్సులు


నేలటూరు రైతు సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దారు రవిశంకర్రెడ్డి


దిరసవంగ గ్రామంలో భూసమస్యల అర్జీలను స్వీకరిస్తున్న తహసీల్దార్ దామోదర్రెడ్డి

దువ్వూరు: గ్రామాల్లో నెలకొని ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం రైతు సేవలో రెవెన్యూ శాఖ సదస్సులు నిర్వహిస్తుందని రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు రవిశంకర్రెడ్డి పర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని నేలటూరు, పెద్దజొన్నవరం గ్రామంలో రైతు సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దజొన్నవరం గ్రామంలో నలుగురు రైతులు ఆన్లైన్, ఇతర సమస్యల పరిష్కారానికై అర్జీలు అందజేశారు. రైతులకు చెందిన ఆన్లైన్ సమస్య, గట్ల తగాదాలు తలెత్తకుండా రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు రైతు సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ బాలనారాయణస్వామి, సర్వేయర్ నాగరాజు, నేలటూరు మాజీ సర్పంచ్ బొంతపల్లె వెంకటసుబ్బారెడ్డి, మాజీ వీఆర్వో జయరామిరెడ్డి పాల్గొన్నారు.

భూ సమస్యలను పరిష్కరించేందుకే...

బ్రహ్మంగారిమఠం : గ్రామాల్లోని భూ సమస్యలను పరిష్కరించడానికే గ్రామసభలను నిర్వహిస్తున్నామని తహసీల్దార్ దామోధర్రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని దిరసవంచ గ్రామంలో రెవెన్యూ గ్రామసభలను నిర్వహించారు. ఈ గ్రామసభల్లో ప్రజలకు అధిక సంఖ్యలో పాల్గొని భూసమస్యలను అర్జీల రూపంలో తహసీల్దార్కు అందజేశారు. అనంతరం వీలైనంత వరకు అక్కడికక్కడే పరిష్కారమయ్యే భూ సమస్యలను కొన్నింటిని పరిష్కరిస్తామని తహసీల్దార్ తెలిపారు. ఈ రెవెన్యూ గ్రామసభల్లో సర్వేయరు వెంకటలక్ష్మి, ఆర్ఐ యానదయ్య, గ్రామకార్యదర్శి, గ్రామప్రజలు పాల్గొన్నారు.

సినిమా గైడ్

మైదుకూరు

విజయ్	: నిన్నుకోరి
భారత్	: శమంతకమణి
వెంకటేశ్వర	: డీజే (దువ్వాడ జగన్నాథం)

ఖాజీపేట

రాజ్	: ఫిదా

దువ్వూరు

రాయల్	: శతమానం భవతి

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

మైదుకూరు	9985402559
మైదుకూరు రూరల్	9966229965
ఖాజీపేట	9440925739
దువ్వూరు	9908951022
చాపాడు	8143585271
బ్రహ్మంగారిమఠం	8008965652

గ్రామసభలను రైతులు సద్వినియోగం చేసుకోండి

జమ్మలమడుగు రూరల్: రైతులు భూ సమస్యలను గ్రామసభలో పరిష్కరించుకోవాలని తహసీల్దారు చంద్రశేఖర్ రెడ్డి, సర్వేయర్ హరి తెలిపారు. గురువారం జమ్మలమడుగు మండలంలోని మేజర్ పంచాయతీ గ్రామమైన మోరగుడిలో రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ గ్రామసభకు గ్రామంలోని రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలు, ఆన్‌లైన్ సమస్యలు తదితర వాటిపై అర్జీలు పెట్టి రెవెన్యూ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలు పరిష్కరించేందుకే గ్రామసభలు



చిన్నవెంతుర్లలో గ్రామ సభ నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు

మైలవరం: గ్రామాల్లోని రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జి తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు గురువారం మండల పరిధిలోని చిన్నవెంతుర్ల గ్రామంలో రైతు సేవలో రెవెన్యూ సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు భూములు ఆన్‌లైన్ కావాలని, భూ సమస్యలకు సంబందించి దరఖాస్తులను రెవెన్యూ అధికారులకు అందించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు భూములకు సంబందించి తమ దగ్గరున్న ఆధారాలతో వస్తే సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఆర్ఐ రామకృష్ణారెడ్డి, వీఆర్వోలు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి ఎంఈవో చిన్నయ్య

మైలవరం : పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయులు ఎంతో కృషి చేశారని ఇన్‌ఛార్జి ఎంఈవో చిన్నయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలోని అయ్యవారిపల్లె ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వెం కటసుబ్బయ్య, నాగరాజు, ఉపేంద్ర, శివరాం, వేపరాల 4వ వార్డులోని పాఠశాలలో మల్లికార్జున, విజయలక్ష్మి, సారమ్మలు బదిలీపై వెళుతుండడంతో గురువారం వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ముందుగా బదిలీ అయిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఎంఈవో చిన్నయ్య మాట్లాడుతూ ఇక్కడ పనిచేస్తూ ఉపాధ్యాయులందరూ పాఠశాలల కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మోహన్‌రావు, ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు ప్రసాద్‌రెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

చుక్కల భూములను పట్టా భూములుగా మార్చుకోండి



గ్రామ సభలో మాట్లాడుతున్న తహసీల్దారు రమ

ముద్దనూరు: అనుభవంలో ఉండి సాగు చేసుకుంటున్న చుక్కల భూములను పట్టా భూములుగా రైతులు మార్చుకునేలా ప్రభుత్వం వీలు కల్పించిందని తహసీల్దారు రమ సూచించారు. ముద్దనూరు మండల పరిధిలోని నల్లబల్లె, రాజులగురువాయపల్లె గ్రామాల్లో గురువారం రైతు సేవలో రెవెన్యూ అధికారులు సదస్సు నిర్వహించారు. అందులో భాగంగా కొందరు రైతులు పట్టాదారు పాస్‌బుక్‌లు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా తహసీల్దారు రమ మాట్లాడుతూ 12 సంవత్సరాలు సాగులో ఉన్న చుక్కల భూములను పట్టా భూములుగా చేసుకోవచ్చన్నారు. దానికి సంబంధించిన ఆధారాలతో ఆన్‌లైన్ ద్వారా కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే పల్స్ సర్వేలో నిర్వహించిన ఎన్‌టీఆర్ గృహాల లబ్ధిదారుల జాబితాను సభలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జ్యోతీర్మయి, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మా గ్రామ భవితను మీచేతుల్లో పెడుతున్నా

● ఉపాధ్యాయలతో సీఎం సురేష్‌నాయుడు



బదిలీ అయిన హెచ్ఎం, ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సురేష్‌నాయుడు



నృత్యప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

ఎర్రగుంట్ల: సత్రంలో ఉన్న పాఠశాలను కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు తీసిపోని విధంగా తీర్చిదిద్దామని, మా గ్రామ భవితను మీచేల్లో పెడుతున్నామని జడ్పీహైస్కూల్ ఉపాధ్యాయులకు మాజీ గ్రామ సర్పంచX సీఎం సురేష్‌నాయుడు తెలిపారు. విద్యార్థులు అల్లరిచేస్తే దండించండి, చెడు ప్రవర్తన ఉంటే టీసీలిచ్చి ఇంటికి పంపండి.. కానీ క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్పించండి అన్నారు. అలాగే ఉపాధ్యాయులు కూడా తప్పుచేస్తే క్షమించేది లేదన్నారు. విద్యార్థులకు పాఠాలు అర్థం కాకపోతే ఒకటికి రెండు సార్లు చెప్పండని కోరారు. గురువారం పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన హెచ్ఎం కొండారెడ్డితో సహా రాఘవేంద్ర, చంద్రశేఖర్, శివారెడ్డి, ఈశ్వరయ్య, ఎలిజబెత్, లలితకుమారి, కృష్ణవేణి, గురవయ్య, సరస్వతి, గంగాదేవి, కే.వీరయ్య తదితరులను హెచ్ఎం అరుణకిరణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శాలువ కప్పి పూలమాలతోసత్కరించారు.నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. పాఠశాల కోసం ఏమికావాలన్నా సమకూర్చుతామన్నారు. అయితే రాష్ట్ర, జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తేవాలన్నారు. సర్పంచX వెంకటరంగయ్యాయాదవ్ మాట్లాడుతూ విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. మాజీ హెచX ఎం కొండారెడ్డి మాట్లాడుతూ 400 మంది విద్యార్థుల నుంచి 800లకు పెంచామని తెలిపారు. ఈ పెరుగుదలను ప్రస్తుత హెచ్ఎం 1600లకు చేర్చేందుకు కృషిచేయాలని సురేష్‌నాయుడు కోరారు. అనంతరం విద్యార్థులు దండాలయ్యా...మాతోనే నీవుండాలయ్యా...అంటూ చేసిన నృత్యగానం అందరి హృదయాలను రంజింపజేసింది.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

కొండాపురం : మండలంలోని మురుగంపల్లె గ్రామంలో గురువారం రాత్రి 7 గంటల ప్రాంతంలో కుళాయప్ప (40) అనే వ్యక్తి విద్యుత X షాక్‌కు గురై మృతిచెందాడు. ఇంటి వద్ద విద్యుత X అర్త్‌కావడంతో షాక్‌కు గురై కిందపడిపోయాడు. దీంతో అక్కడికక్కడికే మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. ఇతనికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

నేడు సామూహిక వరలక్ష్మీ వ్రతం

ప్రొద్దుటూరు అర్బన్: ప్రొద్దుటూరు పట్టణ దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక వినాయకనగర్‌లోని దేవాంగ కల్యాణ మండపంలో సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షులు ఉట్టి నాగశయన ఓ ప్రకటనలో తెలిపారు. వరలక్ష్మివ్రతంలో పాల్గొనే దంపతులు పూజాసామాగ్రిని నూతన వస్త్రాలను ధరించి వ్రతంలో పాల్గొనాలని కోరారు

బాలబాలికల జట్ల ఎంపిక

జమ్మలమడుగు: కడప జిల్లా బేస్‌బాల్ అసోసియేసన్ ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీన ఆదివారం ఉదయం నుంచి పీఆర్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో జిల్లాస్థాయిలో బా లబాలికల సబ్‌జూనియర్ జట్ల ఎంపిక జరుగుతుందని జనరల్ సెక్రటరీ ఎర్రన్న తెలిపారు. ఇక్కడ ప్రతిభ కనబరచిన క్రీడాకారులు ఈనెల 18, 19, 20 తేదీల్లో పీఆర్ ఉన్నత పాఠశాలలో జరిగే రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఎంపికలకు వచ్చే క్రీడాకారులు తమ వెంట మూడు పాస్ పోర్టు సైజు ఫోటోలు, వయస్సు ధ్రువీకరణ పత్రాలతో ఉదయం 10 గంటలకు పీఆర్ పాఠశాల వద్దకు హాజరుకావాలన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

ముద్దనూరు: తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరని, బిడ్డలకు తల్లి పాలు పట్టాలని ఐసీడీఎస్ సీడీపీఓ హైమావతి పేర్కొన్నారు. మైలవరం మండల పరిధిలోని పెనికెలపాడు, యామవరం గ్రామాల్లో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. అందులో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, తల్లిదండ్రులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీడీపీఓ మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ఆర గంటలోపు ముర్రుపాలు పట్టాలన్నారు. ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని, బిడ్డ ఆనారోగ్యానికి గురికాకుండా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. తల్లిపాలు బిడ్డకు 6 నెలలు పట్టించాలన్నారు. బిడ్డకు 7 వ నెల నుంచి తల్లిపాలతో పాటు పోషకాహారం ఇవ్వాలన్నారు. ఐసీడీఎస్ క్లస్టర్ సూపర్‌వైజర్లు లక్ష్మిదేవి, భాగ్యలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

చిన్నారులకు ఎంఆర్ టీకా తప్పనిసరి



చిన్నారులకు వ్యాక్సిన్ వేస్తున్న డాక్టర్ ఉమాదేవి

మైలవరం: 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలందరికీ తట్టు, రూబెల్లా రాకుండా టీకా తప్పనిసరిగా వేయించాలని వద్దిరాల, మైలవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాకర్లు ఉమాదేవి, హజరయ్య అన్నారు. గురువారం బి.జంగాలపల్లె అంగన్వాడీ కేంద్రంలో డాక్టర్ ఉమాదేవి, దొమ్మరనంద్యాల ఓరియంటల్ ప్రాథమిక పాఠశాల లో డాక్టర్ హజరయ్య పాల్గొని విద్యార్థులకు టీకా వేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు టీకాలు తప్పనిసరిగా వేయించాలన్నారు. హెచX ఎం భార్గవ, సూప్‌వైజర్ రాజగోపాల్, అంగన్వాడీ పర్యవేక్షకురాలు మైలాలం తదితరులు పాల్గొన్నారు.

వెయ్యినూతుల కోనలో నేడు సామూహిక వరలక్ష్మీ వ్రతం

పెండ్లిమర్రి: మండల పరిధిలోని వెయ్యినూతుల కోన దేవస్థానంలోని లక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. మహిళలు వ్రతంలో పాల్గొనాలని తెలిపారు.

రేపు సీనియర్ కేటగిరి వృషభాలకు బండలాగుడు పోటీలు

సికెదిన్నె: మండల పరిధిలోని పొలతల దేవస్థానానికి వెళ్లే మలుపు వద్ద వెలసిన వీరాంజనేయస్వామి ఆలయం వద్ద శ్రావణమాసం సందర్భంగా శనివారం సీనియర్ వృషభ రాజములకు బండలాగుడు పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. అలాగే ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు వుంటాయని, అన్నదానం, చెక్కభజన తదితర సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గెలుపొందిన వృషభ రాజములకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతుల అందజేస్తామని తెలిపారు. ఎద్దుల యజమానులు రూ. 300లను కట్టి పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు.

రైతు సమస్యల పరిష్కారమే ధ్యేయం

● గ్రామసభలో ఆర్డీవో చిన్నరాముడు

సికెదిన్నె: రైతులకు సంబంధించిన భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం గ్రామసభలను నిర్వహిస్తోందని కడప ఆర్డీవో చిన్నరాముడు తెలిపారు. గురువారం మండల పరిధిలోని పాపాసాహెబ్‌పేట, చెర్లోపల్లె, బాలుపల్లె రెవెన్యూ గ్రామాల పరిధిలో గ్రామసభలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకం ఆన్‌లైన్ వివరాలు, 123, అడంగల్, ఈ పాస్‌బుక్‌లకు సంబంధించిన సమస్యలుంటే పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం రైతుల నుంచి వినతులను స్వీకరించి త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఆర్ఐ, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

వల్లూరులో...

వల్లూరు: భూ సమస్యలను పరిష్కరించేందుకు కోసమే రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్ అన్నారు. గురువారం కుమారునిపల్లె గ్రామంలో సర్పంచ్ సౌభాగ్యవతి ఆధ్వర్యంలో రెవెన్యూ సభను నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ లక్ష్మీప్రసన్న, వీఆర్‌వో మేరీ సులోచన, రైతులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో...

పెండ్లిమర్రి: రైతులకు సంబంధించిన భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం రైతు సేవలో రెవెన్యూశాఖ గ్రామసభలను నిర్వహిస్తోందని తహసీల్దార్ ఆంజనేయులు తెలిపారు. గురువారం కొత్తగంగిరెడ్డిపల్లె గ్రామంలో గ్రామసభ నిర్వహించి రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో వీఆర్‌వో సుబ్బారెడ్డి, ఈశ్వరయ్య, రైతులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలకు దారేది..?


కస్తూర్బా పాఠశాలకు వెళ్లే దారి ఇదే...

వల్లూరు: మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలకు దారి లేక విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కస్తూర్బా పాఠశాల స్థాపించి ఆరు సంవత్సరాలు పూర్తయినా ఇంతవరకు ప్రధాన రహదారి నుంచి పాఠశాలకు దారికి మాత్రం మోక్షం కలగలేదు. వర్షాకాలం వచ్చిందంటే నడిచే దారంతా బురదమయంగా మారి నీరు నిలిచి నడవడానికి కూడా వీలులేని దుర్భర పరిస్థితి నెలకొంటుంది. 2014 సంవత్సరంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అప్పటి కలెక్టర్ కె.వి.రమణ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయనే స్వయంగా వచ్చి పరిశీలించారు. త్వరలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి వెళ్లారు. ఆయన బదిలీపై వెళ్లి కూడా మూడు సంవత్సరాలవుతున్నా ఇంతవరకు రహదారి విషయం ఎవరూ పట్టించుకోవడం లేదు. పాఠశాలను దాదాపుగా ఈ భవనాల్లోనే నిర్వహిస్తున్నప్పటికీ ఈ సంవత్సరం 2017 ఉర్దూ పాఠశాల కూడా ఇక్కడ పెట్టారు. కానీ తరగతి గదులు తక్కువగా ఉండడంతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు సౌకర్యం కల్పించాలని తల్లిదండ్రులు, గ్రామస్తులు అధికారులకు ఎన్ని పిర్యాదులు చేసినా ఫలితం శూన్యమని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకుని రోడ్డును, ప్రహరీ గోడను నిర్మిస్తే చాలా మంచిదని తల్లిదండ్రులు కోరుతున్నారు.

భక్తిశ్రద్ధలతో మోక్షనారాయణుడి ఉత్తరద్వార దర్శనం


సత్యనారాయణస్వామి వ్రతం చేస్తున్న దృశ్యం.. గరుడ సేవ ఉత్సవాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులు

కమలాపురం రూరల్: కమలాపురం మండలంలోని రామాపురం క్షేత్రంలో వెలసిన శ్రీ మోక్షనారాయణస్వామి, సుబ్రమణ్య స్వామి ల దేవాలయంలో శ్రవణ ఏకాదశి సందర్భంగా భక్తిశ్రద్ధలతో ఉత్తరద్వార దర్శనం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఉత్తరద్వారం నుంచి స్వామివారిని దర్శించుకున్నారు. ప్రతి శుక్ల ఏకాదశికి ఈ ఆలయంలో ఉత్తరద్వార దర్శనం ఏర్పాటు చేస్తున్నారు. అలాగే స్వామివార్లకు నిత్యకల్యాణం నిర్వహిస్తున్నారు. ఈ ఏకాదశి సందర్భంగా ఉదయం సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. అనంతరం సాయంత్రం ఆలయ నిర్వాహకులు సాయినాథ్‌శర్మ ఆధ్వర్యంలో గరుడసేవ నిర్వహించారు. పుణ్యభూమి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలుకలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ పూజారి కిరణ్, వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, గాయత్రి, కొండాయపల్లె సర్పంచ్ ప్రశాంతి పాల్గొన్నారు.

వలసలు నివారించడానికే ఉపాధి పనులు

కమలాపురం రూరల్: మండలంలో వలసలు నివారించడానికే ఉపాధి పనులు నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు పీడీ మొగిలిచెండు సురేష్ అన్నారు. స్థానిక ఎపీడీ కార్యాలయంలో ఏపీవోలకు, టెక్నికల్ అసిస్టెంట్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పర్యవేక్షణపెరగాలని ప్రతి పంచాయతీలో ఏడు రకాల రిజిష్టర్లను ఫీల్డు అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు నిర్వహించాలన్నారు. ఎస్ఎం బుక్కులలో ఎపీడీలు తప్పక సంతకం చేయాలన్నారు. ఎస్ఏలు నిర్వహించే రిజిష్టర్లపై టెక్నికల్ అసిస్టెంట్లు 15రోజులకోసారి తనిఖీలు చేయాలన్నారు. ఆగస్టు 10 నుంచి 13వ తేదీ వరకు ఏపీడీలు అన్ని మండలాల్లోని రిజిష్టర్లను తనిఖీ చేసి సర్టిఫికెట్లు సమర్పించాలన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఫీల్డు అసిస్టెంట్ల సంఘం ఆధ్వర్యంలో మహేష్, చెంద్రాయుడు సన్మానం చేశారు.

సేంద్రియ వ్యవసాయమే లాభసాటి

పెండ్లిమర్రి: ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టుబడి లేని ప్రకృతి వనరులతో చేసే సేంద్రియ వ్యవసాయమే రైతులకు లాభసాటి అని డీఆర్‌డీఏ ఏపీడీ నాగరాజు తెలిపారు. గురువారం చిన్నమరాజుపల్లె గ్రామంలో అభ్యుదయ రైతు గంగిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాళ్లకు సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ డ్వాక్రా సంఘ సభ్యురాళ్లు గ్రామాల్లో రైతులతో మాట్లాడి సేంద్రియ వ్యవసాయం వల్ల కలిగే లాభాలను వివరించాలన్నారు. ప్రభుత్వం రైతులకు అనేక రాయితీలను కల్పిస్తోందన్నారు. కార్యక్రమంలో వెలుగు ఏరియా కో-ఆర్డినేటర్ సత్యనారాయణ, డీవోపీలు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి ఎంఆర్ టీకా తప్పనిసరిగా వేయించాలి

వల్లూరు: ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా టీకా వేయించాలని ఎంపీడీవో సాంబశివారెడ్డి అన్నారు. గురువారం స్థానిక మిట్టపల్లె పాఠశాలలో ఉపాధ్యాయుడు సురేంద్ర ఆధ్వర్యంలో తట్టు, రూబెల్లాకు సంబంధించిన టీకాలను వేయించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 15 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి విద్యార్థికి టీకా వేయించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నారాయణ, ఏఎన్ఎంలు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్స్, ఉప సర్పంచ్ రమణారెడ్డి, సాక్షరభారత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు దరి చేరవు

వల్లూరు: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు దరి చేరవని తూర్పు గోదావరి జిల్లా గురదపోడు సర్పంచు, స్టేట్ రీసోర్స్ పర్సన్ సూర్యచంద్ర అన్నారు. గురువారం మండల కేంద్రమైన వల్లూరులో ఉన్న చెత్త సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. స్థానిక ఎంపీడీవో సాంబశివారెడ్డి, సర్పంచ్ శారద, కార్యదర్శి శారదారెడ్డిలతో గ్రామంలోని ప్రధాన రహదారులన్ని పరిశీలించారు. అనంతరం కస్తూర్బా పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా రీసోర్స్ పర్సన్ సురేష్, హరిత రాయబారులు పాల్గొన్నారు.

సీమ ప్రాజెక్టులపై ఇంత నిర్లక్ష్యమా..?

వీరపునాయునిపల్లె: చినుకు పడనిదే సీమ ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్ర, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, కమలాపురం సీపీఎం ఏరియా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం గాలేరు నగరి ప్యాకేజి-2లో నిర్మాణంలో ఉన్న వామికొండ, సర్వరాయసాగర్ కట్ట పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గండికోటలో 20 టీఎంసీల నీటిని నింపుతామని ప్రకటిస్తున్న అధికారులు, అధికార పార్టీ నేతలు అందుకు తగ్గట్టు నిధుల కేటాయింపు, పనుల వేగవంతం కనబరచలేదని, మూడు పంటలు పండే ప్రాంత ఆయకట్టు స్థిరీకరణకు ఆగమేఘాల మీద పనులు చేపట్టాలని నీటి పారుదల శాఖ మంత్రి దేవినేని తాపత్రయం చూస్తే రాష్ట్ర మంత్రా లేక కోస్తామంత్రా అన్న విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఆయన వైఖరిని మార్చుకొని సీమ ప్రాజెక్టులకు నిధులు కేటాయించకపోతే ఆందోళన చేయక తప్పదని హెచ్చరించారు. జీఎన్ఎస్ఎస్ ప్యాకేజి-1లో గండికోట రిజర్వాయర్, ప్యాకేజి-2 కింద 1.20 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించిన వామికొండ రిజర్వాయర్ పనులు దాదాపు పూర్తయినప్పటికీ గేట్ల నిర్మాణం, కాల్వ నిర్మాణం పూర్తయితే కుడి, ఎడమ కాల్వల ద్వారా ముద్దనూరు, ఎర్రగుంట్ల, వీఎన్ పల్లె, కమలాపురం మండలాల్లో దాదాపు 25వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సుబ్బారెడ్డి, కొమ్మద్ది ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.


పనులను పరిశీలిస్తున్న రైతు సంఘం నేతలు

బస్సు కోసం రోడ్డెక్కిన విద్యార్థులు

వల్లూరు: బస్సు కోసం మరోసారి విద్యార్థులు రోడ్డెక్కారు. వల్లూరు మండలం నుంచి దాదాపుగా కొన్ని వందల మంది విద్యార్థులు చదువుకునేందుకు కళాశాలలకు కడపకు వెళుతుంటారు. ఇదే విషయమై బస్సును గతంలో విద్యార్థుల కోసం ఒక బస్సు వేశారు. కానీ అది ఇప్పుడు రాకపోవడంతో సమయానికి కళాశాలలకు వెళ్లలేకపోతున్నామని గురువారం మండల కేంద్రమైన వల్లూరు బస్టాప్ వద్ద బైఠాయించారు. విద్యార్థులు రోడ్డుపై బైఠాయించారని తెలియగానే ఎస్ఐ భాస్కర్‌రెడ్డి ఆర్టీసీ సిబ్బందితో మాట్లాడి బస్సు వచ్చేలా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.


రోడ్డుపైన బైఠాయించిన విద్యార్థులు

గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

● వ్యాపారి అరెస్టు

కమలాపురం రూరల్: స్థానిక రైల్వేగేటు సమీపాన గుట్కా ప్యాకెట్లు విక్రయిస్తున్న వ్యాపారి సుధాకర్‌బాబును అరెస్టు చేసినట్లు ఎస్ఐ మహ్మద్‌రఫీ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ రైల్వేగేటు సమీపాన గుట్కా ప్యాకెట్లు విక్రయిస్తున్నట్లు సమాచారం అందిందని, సిబ్బందితో వెళ్లి గుట్కా ప్యాకెట్లు విక్రయిస్తున్న వ్యాపారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. అతని వద్ద నుంచి 175 గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. అతన్ని న్యాయమూర్తి వద్ద హాజరుపరచగా రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. మండల పరిధిలో ఎవరైనా ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేదిలేదని, ఎంతటివారినైనా శిక్షించి తీరుతామన్నారు.

సినిమా గైడ్

కమలాపురం	
ప్రదీప్	: ఫిదా
చెన్నూరు	
కృష్ణ	: గౌతమ్‌నంద

మరుగుదొడ్ల నిర్మాణం కోసం ఇంటింటి సర్వే

చక్రాయపేట: గ్రామసభల్లో భాగంగా మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి అధికారులు ఇంటింటి సర్వే చేసి అర్హులా కాదా అని గుర్తించి పక్కాభవనాలు, మరుగుదొడ్లు మంజూరు చేస్తున్నారు. 2వ తేదీ నుంచి ఎంపీడీఓ విజయమ్మ, తహసీల్దార్ నాగేశ్వర్‌రావు గ్రామాల్లో పర్యటిస్తున్నారు. గురువారం ఎంపీడీఓ విజయమ్మ చిలేకాంపల్లెలో ఇంటింటి సర్వే చేశారు. తొలుత గ్రామసభలు నిర్వహించి పరిశీలిస్తున్నారు. తహసీల్దార్ నాగేశ్వర్‌రావు కల్లూరుపల్లె, కె ఎర్రగుడి గ్రామాల్లో సభలు నిర్వహించి, ఇంటింటి సర్వే చేస్తున్నారు. మంజూరైన జాబితాను గ్రామాల్లో చదివి వినిపించి చర్చించారు.

వృద్ధుల పింఛన్ పాట్లు

మొరాయిస్తున్న సర్వర్ ● పట్టించుకోని అధికారులు


పంచాయతీ కార్యాలయం వద్ద సేదతీరుతున్న వృద్ధులు

వేంపల్లె: ఎక్కడో ఆలయం వద్దో, ఆశ్రమం వద్దో వృద్ధులంతా ప్రశాంతంగా సేద తీరుతున్నారనుకునేరు. కానేకాదు. ప్రభుత్వం నెకోమారు ఇచ్చే పింఛన్ కోసం ఎదురుతెన్నులు చూస్తున్నారు. చివరికి ఓపిక నశించి పడుకుని నిరీక్షిస్తున్నారు. ఆన్‌లైన్ ద్వారా వేలిముద్రలు వేయించుకుని పింఛన్ పంపిణీ చేయాల్సి ఉంది. కాగా సర్వర్ పనిచేయకపోవడంతో ఉదయం వచ్చిన వృద్ధులు సాయంత్రం వరకు పడిగాపులు కాచి నిరాశగా వెనుదిరిగి వెళ్లారు. దూరం నుంచి వచ్చిన కొందరు వృద్ధులైతే ఇంటికి వెళ్లి మళ్లీ రాలేక అలాగే పస్తులున్నారు. ఇలాంటి ఘటనలు పింఛన్ ల పంపిణీ వ్యవహారంలో షరామామూలైంది. ఈ పరిస్థితిలో ఎప్పుడు మార్పు వస్తుందా అని వృద్ధులు ఎదురుచూస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి. వేంపల్లె మేజర్ పంచాయితీ పరిధిలో సుమారు 2500 పింఛన్లు ఉన్నాయి. మంగళవారం 1వ తేదీ పంచాయతీ కార్యాలయం వద్ద పింఛన్ కోసం వృద్ధులు వచ్చారు. మూడు ట్యాబ్‌లు ఉండగా ఒక ట్యాబ్‌ను పంచాయితీ కార్యాలయం వద్ద మిగిలిన రెండు ట్యాబ్‌లను ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లారు. అయితే పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న ట్యాబ్ సర్వర్ పనిచేయకపోవడంతో సిబ్బంది ఖాళీగా కూర్చోగా వచ్చిన వృద్ధులు పడిగాపులు కాచారు. గతంలో ఆన్‌లైన్ సక్రమంగా పనిచేసే రోజుల్లో రోజుకు 400 నుంచి 600 వరకు పింఛన్లు పంపిణీ చేసిన సందర్భం ఉంది. కానీ మంగళవారం మాత్రం 200కు మించి పింఛన్లు పంపిణీ కాలేదు. పంచాయితీ కార్యాలయం వద్ద అయితే పూర్తిగా ట్యాబ్ పనిచేయకపోవడంతో వృద్ధులు నిరాశగా వెనుదిరిగి వెళ్లారు. కాగా రెండు, మూడు తేదీల్లో పంపిణీ కొంతమేరకు సజావుగా సాగింది. ఇలా నెలనెలా సర్వర్ సమస్య తలెత్తడంతో ఇలా ప్రహసనంగా మారుతోంది. అధికారులు ఈ సమస్యను అధిగమించగలిగితే వృద్ధుల ఆనందాలకు అవధులుండవు.

టెక్నీషియన్ వచ్చినా....

ట్యాబ్‌లు, సర్వర్ సక్రమంగా పనిచేయకపోవడంతో ఈఓ నాగభూషణంరెడ్డి టెక్నీషియన్‌ను పిలిపించారు. సాయంత్రం వచ్చిన టెక్నీషియన్ ట్యాబ్‌లను సరిచేసేందుకు ప్రయత్నించారు. ఆయన సరిచేసిన తర్వాత 10 నిమిషాలు మాత్రమే పనిచేసిన ట్యాబ్‌లు మళ్లీ మొరాయించడంతో వృద్ధులు పింఛన్ తీసుకోకుండానే నిరాశగా వెనక్కి వెళ్లారు.

నేటి నుంచి ఇ-పాస్ ద్వారా ఎరువుల కొనుగోలు


దుకాణ యజమానులకు ఇ-పాస్ మిషన్లు అందిస్తున్న ఏఓ బాలగంగాధర్‌రెడ్డి

సింహాద్రిపురం: సింహాద్రిపురం ఎరువుల దుకాణాల నుంచి శుక్రవారం నుంచి ఇ-పాస్ ద్వారా రైతులు ఎరువులు కొనుగోలు చేయాల్సి ఉంటుందని ఏఓ బాలగంగాధర్‌రెడ్డి తెలిపారు. ఎరువుల కోసం వెళ్లే రైతులు ఆధార్ కార్డు జిరాక్సును తప్పనిసరిగా తీసుకెళ్లి ఇ-పాస్ మిషన్ లో వేలిగుర్తు వేసి ఎరువులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. గురువారం సింహాద్రిపురంలోని మనగ్రోమోర్, ప్రవీణ్ ట్రేడర్స్, విజయలక్ష్మి ట్రేడర్స్ ఎరువుల దుకాణ యజమానులకు ఇ-పాస్ మిషన్లపై శిక్షణ ఇచ్చి వారికి ఇ-పాస్ మిషన్లు అందించారు. మండలంలోని రైతులు ఇ-పాస్ ద్వారా ఎరువులు కొనుగోలు చేయాలని ఏఓ కోరారు.

సంక్షేమ నిధులను దారి మళ్లించడం సరికాదు

వేంపల్లెలో భవన నిర్మాణ కార్మికుల నిరసన


నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

వేంపల్లె: భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను ఇతర పథకాలకు దారి మళ్లించడం సరికాదని ఆ సంఘం జిల్లా కార్యదర్శి పటాన్ టోపీ వల్లి, మండల కోశాధికారి రామాంజనేయులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భవన నిర్మాణ కార్మిక సంక్షేమం కోసం ఉపయోగించాల్సిన నిధులను ఇతర పథకాలకు మళ్లించడాన్ని నిరసిస్తూ వేంపల్లెలో గురువారం కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో నల్లబ్యాడ్జీలు ధరించి, నోటికి వస్త్రం కట్టుకుని నిరసన తెలిపారు. ఎందరో కార్మికులకు సంక్షేమ బోర్డు నుంచి చేయూతనందించాల్సి ఉండగా ఆ నిధులు ఇతర పథకాలకు ఉపయోగిస్తే కార్మికులకు ఇబ్బంది తలెత్తుతుందన్నారు. వెంటనే నిధులను జమ చేయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మిక సంఘ నేతలు దస్తగిరి, సంజీవ, శ్రీనివాసులు, బండల ఉత్తన్న, బాలయ్య, బాలాజి తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మీ ఆలయంలో అష్టోత్తర శత కలశ స్థాపన


పూజలందుకుంటున్న అష్టోత్తర కలశాలు

పులివెందుల టౌన్: శ్రావణ మాసం పురస్కరించుకుని స్థానిక శ్రీచక్రసహిత శ్రీమహాలక్ష్మీ ఆలయంలో విశేష పూజలు నిర్వహించా రు. ఆలయ ప్రధాన అర్చకులు రాంకుమార్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. శతశ్రీసూక్త పారాయణం, శ్రీమన్నారాయణ మహాసుదర్శన హోమం శ్రీలలితా హోమం నిర్వహించారు. ఇందులో భాగంగా గురువారం పుణ్యనదీ తీర్థ, సముద్రతీర్థ, సుగంధద్రవ్య, పంచామృత, పంచగవ్య, సహిత అష్టోత్తర (108) శతకలశ స్థాపన చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ప్రసాదాలు పంచిపెట్టారు.


డీలర్లకు ఇ-పాస్ యంత్రాలపై అవగాహన కల్పిస్తున్న డీబీటీ రాష్ట్ర కోఆర్డినేటర్ సునీల్‌కుమార్

డీబీటీ ద్వారా ఎరువులు విక్రయించాలి

పులివెందుల టౌన్: ఎరువు దుకాణ డీలర్లు డీబీటీ (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫార్) విధానంలో రైతులకు ఎరువులను విక్రయించాలని డీబీటీ రాష్ట్ర కోఆర్డినేటర్ సునీల్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని వ్యవసాయశాఖ ఏడీ కార్యాలయంలో ఇ-పాస్ యంత్రాలపై డీలర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇ-పాస్ యంత్రాల్లో ఎరువుల స్టాక్ వివరాలు ఏ విధంగా నమోదు చేయాలి, రైతులకు విక్రయించే సమయంలో తీసుకోవాల్సిన వివరాలపై అవగాహన కల్పించారు. ఎరువులు కొనుగోలు సమయంలో ఆధార్‌కార్డు తీసుకురావాలన్నారు. ఇ-పాస్ యంత్రాల్లో పాత స్టాక్ వివరాలు నమోదు అంశాలపై వివరించారు. వ్యవసాయ శాఖ కడప జేడీ కార్యాలయ ఏడీఏ జయరాణి, డీబీటీ జిల్లా కన్సల్టెంట్ సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఎన్నో ప్రయోజనాలు

విద్యార్థులకు ఉచితంగా క్రీడా దుస్తులు పంపిణీ

వేంపల్లె: క్రీడల్లో రాణిస్తే విద్యా, ఉద్యోగ రంగాల్లో ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని వాసవీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాయవరం సురేంద్ర పేర్కొన్నారు. వేంపల్లె పంచాయితీ చింతలమడుగుపల్లె వాసి సింగారెడ్డి భరత్ కుమార్‌రెడ్డి కళాశాల విద్యార్థులకు ఉచితంగా క్రీడా దుస్తులను సమకూర్చారు. ప్రిన్సిపాల్ ద్వారా గురువారం పంపిణీ చేశారు. క్రీడల్లో పాల్గొనడం వలన ఆరోగ్య పరిరక్షణ, శరీర దారుఢ్యం పెంపొందుతుందన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిస్తే అంతర్జాతీయ ఖ్యాతి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు వేణుగోపాల్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు ఉచితంగా క్రీడా దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం